# ఈనాడు విశాఖపట్నం

గురువారం 26 సెప్టెంబరు 2024








**ఇది లోకేశ్ మాట..**

భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 'మౌలిక సదుపాయాల సదస్సు'లో మంత్రి లోకేశ్ మాట్లాడారు. ఆర్థిక నగరంగా విశాఖను మరింత ముందుకు తీసుకువెళ్లేలా ప్రణాళికలు అమలు చేస్తామన్నారు. యంగ్‌ఇండియన్ సంస్థ డిసెంబరులో నిర్వహించే 'వరుణ్' పోస్టరును ఎంపీ శ్రీభరత్, సీఐఐ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. -ఈనాడు డిజిటల్, విశాఖపట్నం

## 27న ఘనంగా పర్యాటక దినోత్సవం: కలెక్టర్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఈనెల 27న పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఆరోజు 'వీర్ టీమ్' పేరుతో ఆర్.కె. బీచ్‌లో ఉదయం 6 గంటలకు టూరిజం వాక్ నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని వి.ఎం.ఆర్.డి.ఎ, జీవీఎంసీ, టూరిజం అధికారులను ఆదేశించారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు వివిధ అంశాలపై విద్యార్థులకు పోటీలు జరుతాయన్నారు. సాయంత్రం 6 గంటలకు 'టూరిజం-పీస్' పేరుతో వేడుకలు జరుగుతాయన్నారు.

### ప్రమాదానికి చింతిస్తున్నా: లోకేశ్

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : విశాఖ పర్యటనకు వచ్చిన మంత్రి లోకేశ్ కాన్వాయ్ ఢీకొని బి.కల్యాణ్ అనే వ్యక్తి కారు దెబ్బతింది. దీంతో ఆయన మంత్రి లోకేశ్‌కు ట్వీట్ చేశారు. 'మీ పరిపాలన అంటే ఎంతో ఇష్టం. అయితే మీ కాన్వాయ్ వెనుక నుంచి ఢీకొనటంతో నా కారు దెబ్బతింది' అని ఆయా చిత్రాలతో సహా లోకేశ్‌కు ట్వీట్ చేశారు. దీనికి మంత్రి కూడా అంతే వేగంగా స్పందించారు. జరిగిన సంఘటనకు చింతిస్తున్నానన్నారు. ప్రమాదానికి క్షమాపణ చెప్పారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రక్షణ సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తానన్నారు. మరమ్మతులకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

**ముఖాముఖి**

# రూ. కోటి జీతం... అయినా వద్దనుకున్నా!!

ఈనాడు, విశాఖపట్నం



జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి సవాళ్లను అధిగమించాలి. ఈ క్రమంలో 'రిస్క్' కూడా తీసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా సివిల్స్ సాధన చేసేవారికి ఒక రకమైన మొండి పట్టుదల ఉండాలి. అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరవచ్చు. ఉన్నంతలో సర్దుకుపోదాం అంటే ఎప్పటికీ మన కలలను నిజం చేసుకోలేం' అని ఈపీడీసీఎల్ సీఎండీ **ఇమ్మడి పృథ్వితేజ్** చెబుతున్నారు.

**రిస్క్ తీసుకొని సివిల్స్ వైపు వచ్చా**

**రోజుకు 14 గంటలు కష్టపడ్డా.. ఫలితంగానే 24వ ర్యాంకు**

**శ్రద్ధ చూపితే మొదటి ప్రయత్నంలోనే విజయం సాధ్యం**



ఈ యువ ఐఏఎస్ అధికారి సమయం చిక్కినప్పుడల్లా 'కెరీర్ గైడెన్స్' కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. ఇటీవల ఆంధ్ర విశ్వవిద్యాలయంతో కలిసి సృజనాత్మక ఆవిష్కరణలను ప్రోత్సహించేలా 'హ్యాక్ ఏపీ హ్యాక్‌థాన్' కార్యక్రమాన్ని చేపట్టారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'అదర్ కెరీర్ ఆప్షన్స్' అనే కార్యక్రమం ద్వారా విద్యార్థులకు విలువైన సూచనలు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో పలు ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వచ్చాయి. మరిన్ని రాబోతున్నాయి. ప్రతి ఒక్కరూ కఠోర దీక్షగా శ్రమిస్తే ఆశించిన ఫలితం అందుకోవచ్చంటున్న పృథ్వీతేజ్... తాను ఐఏఎస్ సాధించిన తీరు, స్వీయ అనుభవాలను 'ఈనాడు'తో పంచుకున్నారు.

**'ఈనాడు'తో ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వితేజ్**

**విద్యార్థి దశ నుంచే బలమైన కోరిక:** 'మాది ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ద్వారకా తిరుమల గ్రామం. మా నాన్న మొదట్లో కిరాణా దుకాణం నిర్వహించేవారు. తర్వాత చిన్న బంగారు ఆభరణాల దుకాణం నడుపుతున్నారు. నేను ఆరో తరగతి వరకు స్థానికంగానే చదువుకున్నా. ఏడో తరగతి నుంచి పదోతరగతి వరకు గుడివాడలో స్కూల్ హాస్టల్‌లో ఉండే చదువుకున్నా. అప్పుడే నాలో ఐఏఎస్ అవ్వాలనే కోరిక కలిగింది. 2011లో ఐఐటీ ప్రవేశ పరీక్ష రాసి జాతీయ స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించినప్పుడు ఆ కోరిక మరింత బలపడింది.

● ముంబై ఐఐటీలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశా. 2014 ప్రాంగణ ఎంపికల్లో సామ్‌సంగ్ కంపెనీలో ఉన్నత కొలువే దక్కింది. దక్షిణ కొరియాలో ఏడాదిపైగా ఉద్యోగం చేశాను. వార్షిక వేతనం రూ.కోటి పైనే. అయినా నాకు అది పెద్ద సంతృప్తినివ్వలేదు. సివిల్స్ పైనే మనసు ఉండిపోవడంతో ఇండియాకు వచ్చి తొలి ప్రయత్నంలోనే 24వ ర్యాంకు సాధించగలిగా. చిత్తూరులో ట్రైనీ కలెక్టర్‌గా శిక్షణ పూర్తిచేసుకున్నాక కడపలో సబ్ కలెక్టర్‌గా తొలి పోస్టింగ్ ఇచ్చారు. తర్వాత ట్రాన్స్‌కోలో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా, ప్రస్తుతం ఈపీడీసీఎల్ సీఎండీగా పనిచేస్తూ సంస్థను అగ్రస్థానంలో నిలపడానికి కృషిచేస్తున్నా.



**పెద్ద బహుమతే దక్కింది..**

ఇంజినీరింగ్ తర్వాత రూ.కోటి వార్షిక వేతనంతో కూడిన ఉద్యోగాన్ని వదులుకుని సివిల్స్ వైపు రావాలనుకోవడం కొంచెం రిస్కే. అయినా నా లక్ష్యం ముందు అది చిన్నదిగానే అనిపించింది. అమ్మ, నాన్న కూడా నన్ను ప్రోత్సహించారు. 2016 చివర్లో దక్షిణ కొరియా నుంచి దిల్లీ వచ్చాను. అప్పటికే శిక్షణ సంస్థల్లో కోర్సులు చివరికి వచ్చేశాయి. దీంతో కేవలం మూడు నెలలు మాత్రమే క్రాష్ కోర్సు శిక్షణ తీసుకున్నాను. నాకు ఇష్టమైన గణితాన్నే ఐచ్ఛికంగా ఎంచుకుని సొంతంగా సాధన చేశా. పాత పేపర్లతో పాటు సీనియర్ల సూచనలు తీసుకుని రోజుకు 14 గంటలు పాటు చదివి తొలి ప్రయత్నంలోనే 24వ ర్యాంకు సాధించడంతో పడ్డ కష్టం, చేసిన రిస్క్‌కు పెద్ద బహుమతే దక్కింది.

**ఏకాగ్రతతో చదవాలి..**

జనరల్ కేటగిరీలో సివిల్స్ రాయడానికి ఆరు సార్లు అవకాశం ఉంటుంది. అన్ని అవకాశాలున్నాయి కదా.. ఏదో ఒక ఏడాది పోస్టు కొట్టొచ్చు అనేలా సాధన చేయకూడదు. ఒకటి, రెండు ప్రయత్నాల్లోనే కొలువు సాధించేలా ఏకాగ్రతతో చదువుతుండాలి. నోటిఫికేషన్ వచ్చినప్పుడు మూడు గంటలు చదువుదాం.. పరీక్ష దగ్గర పడుతున్నప్పుడు పది గంటలు చదివేద్దాం అంటే కుదరదు. మనం ఏ ఉద్యోగమైతే కొట్టాలనుకుంటున్నామో దానికి సంబంధించిన సబ్జెక్టులను తొలి రోజు నుంచే కనీసం 10 నుంచి 12 గంటలు సాధన చేస్తేనే విజయం సాధించడానికి అవకాశం ఉంటుంది. నేను ఎక్కడికి వెళ్లినా విద్యార్థులకు ఇదే చెబుతుంటా. కష్టే.. ఫలి అనే సూత్రాన్ని నమ్ముతుంటా. సివిల్స్ అనే కాదు...గ్రూప్స్, ఇతరత్రా ఏ పోటీ పరీక్షలకైనా ఇదే వర్తిస్తుంది.

## జె.సి.పి. ఫకీరప్పకు బదిలీ

**డీసీపీ-2గా మేరీ ప్రశాంతి**



ఫకీరప్ప తుహిన్‌సిన్హా

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే: నగర పోలీసు కమిషనరేట్‌లో సంయుక్త పోలీసు కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఫకీరప్పను బదిలీ చేశారు. బుధవారం ఈ మేరకు ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయనను ఇంటెలిజెన్స్ ఎస్.పి.గా నియమించారు. ఫకీరప్ప ఎన్నికల ముందు సాధారణ బదిలీల్లో నగరానికి వచ్చారు. ఆయన స్థానంలో ఇంకా ఎవరిని నియమించలేదు. డి.సి.పి.-2 తుహిన్‌సిన్హాను అనకాపల్లి జిల్లా ఎస్.పి.గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న 2013 బ్యాచ్ అధికారిణి డి.మేరీప్రశాంతిని నియమించారు. తుహిన్‌సిన్హా జులైలో జరిగిన బదిలీల్లో నగరానికి వచ్చారు. తక్కువ కాలం మాత్రమే ఆయన విధులు నిర్వహించటం విశేషం.

## మాటల యుద్ధం.. దూషణల పర్వం

● రెండో రోజు దద్దరిల్లిన కౌన్సెల్ ● వైకాపా ఫ్లోర్‌లీడర్ వ్యాఖ్యలపై దుమారం

కార్పొరేషన్, న్యూస్‌టుడే: జీవీఎంసీ కౌన్సెల్ సమావేశం రెండో రోజైన బుధవారం మాటల యుద్ధంతో దద్దరిల్లింది. వైకాపా కార్పొరేటర్లు ఒకరిపై ఒకరు దూషణలకు దిగారు. ఉదయం సమావేశం ప్రారంభమైన వెంటనే యూసీడీ కుంభకోణాలపై కమిషనర్ సమాధానం చెప్పాలంటూ తెదేపా కార్పొరేటర్ రాపర్తి త్రివేణి వరప్రసాదరావు (కన్నా) డిమాండ్ చేశారు. కమిషనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ యూసీడీలో అక్రమాలకు పాల్పడిన డీసీఎం నాగరాజుపై సస్పెన్షన్ వేటు వేశామని, మిగతా ఆరోపణలపై లోతుగా విచారణ జరుపుతామన్నారు



వైకాపా ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావును చుట్టుముట్టిన కూటమి కార్పొరేటర్లు

**హనోక్ వర్సెస్ బాణాల:** వైకాపా హయాంలో మూడున్నరేళ్లపాటు కౌన్సెల్‌లో మాట్లాడటానికి అవకాశం ఇవ్వలేదు. ఓడిపోయిన నాయకులు చెప్పిన పనులకే అధికారులు ప్రాధాన్యమిచ్చారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో కార్పొరేటర్లందరికీ స్వేచ్ఛ లభించింద'ని వైకాపా కార్పొరేటర్ కంపా హనోక్ చెప్పడంతో ఆ పార్టీ కార్పొరేటర్లు అవాక్కయ్యారు. కూటమి కార్పొరేటర్లు హర్షాతిరేకం వ్యక్తం చేస్తూ తమ ముందున్న బల్లలను గట్టిగా చరిచారు. వైకాపా ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ వైకాపాలోనే ఉంటూ అలా మాట్లాడటం సరికాదని వ్యాఖ్యానించారు. దీంతో వారి మధ్య వాగ్వాదం ప్రారంభమై పరస్పర దూషణలకు దారి తీసింది. కంపా హనోక్ ఆగ్రహంతో బాణాల శ్రీనివాసరావు వైపు దూసుకు వచ్చారు. వైకాపా కార్పొరేటర్లు వారిద్దరికి సర్ది చెప్పారు. హనోక్ మాట్లాడుతూ ఓ మాజీ ఎంపీ ఐదుగురు వైకాపా నాయకుల పేరిట ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయించారని, వారి పేర్లు త్వరలో బయట పెడతానన్నారు.

**బిపిన్‌కుమార్ జైన్ సస్పెండ్..:** జీరో అవర్‌లో 31వ వార్డు వైకాపా కార్పొరేటర్ బిపిన్ కుమార్ జైన్ మాట్లాడుతూ ఏడాదిన్నర క్రితం రాత్రి ఆహార వీధి (నైట్ ఫుడ్ స్ట్రీట్) మూయిస్తామని తీర్మానం చేశారని, దాన్ని ఎందుకు అమలు చేయలేదో చెప్పాలంటూ పట్టుబట్టారు. దానిపై ఇప్పటికే రూలింగ్ ఇచ్చామని మేయరు చెప్పినా వినలేదు. తన సీటు వద్దే ఆందోళన చేస్తున్న బిపిన్‌కుమార్‌ను కూర్చోవాలంటూ మిగతా కార్పొరేటర్లు వారించగా అసభ్య పదజాలంతో విరుచుకుపడ్డాడు. దీంతో మేయర్ ఆయన్ను సమావేశం నుంచి సస్పెండ్ చేశారు.

**మూర్తియాదవ్‌పై అనుచిత వ్యాఖ్యలు..:** జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ మాట్లాడుతూ ఏయూలోకి వెళ్లిన ఆవులు, దూడలను జీవీఎంసీ పశువైద్య విభాగ సిబ్బంది తీసుకెళుతున్నారని, అనంతరం లంచాలు తీసుకుని వదిలేస్తున్నారని, దీనిపై సహాయ వైద్యాధికారి, ప్రధాన వైద్యాధికారి, అదనపు కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా స్పందించలేదని తెలిపారు. వైకాపా ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు స్పందిస్తూ మూర్తియాదవ్ ఓ క్రిమినల్ అంటూ వ్యాఖ్యానించారు. మూర్తియాదవ్ మాట్లాడుతూ తనపై ఒక్క క్రిమినల్ కేసైనా ఉన్నట్లు నిరూపించాలని సవాల్ విసిరారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌పై 18 కేసులు ఉన్నాయని వ్యాఖ్యానించారు. వారి మధ్య వాగ్వాదం తీవ్ర స్థాయికి చేరుకోవడంతో తెదేపా ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, లేళ్ల కోటేశ్వరరావు, కాకి గోవిందరెడ్డి, పల్లా శ్రీనివాస్, వీరారావు వారిని వారించారు. శరగడం రాజశేఖర్, సాదిక్, నొల్లి నూకరత్న, గొలగాని మంగవేణి మేయరు పోడియం వద్ద బైఠాయించి బాణాల శ్రీనివాసరావును సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు. మేయర్ వారికి సర్దిచెప్పడంతో శాంతించారు.

## కొంగొత్తగా.. 'యాత్రి నివాస్'!

**పర్యాటకులను ఆకట్టుకునేలా మార్పులు**

ఈనాడు, విశాఖపట్నం



నవీకరించిన హరితా రిసార్టు

నగర సందర్శనకు వచ్చే పర్యాటకులకు బీచ్ రోడ్డులోని ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ)కు చెందిన 'యాత్రి నివాస్(హరితా రిసార్టు) అందుబాటులోకి రానుంది. కూటమి ప్రభుత్వ వంద రోజుల ప్రణాళికలో భాగంగా పర్యాటకశాఖ ఈ ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు నిర్ణయించింది.

| | |
|---|---|
| ప్రాజెక్టు | 'యాత్రి నివాస్' నవీకరణ |
| నిధులు | రూ. 13.50 కోట్లు |

**ఆధునికంగా:** శిథిలావస్థకు చేరిన అప్పూఘర్‌లోని హరితా రిసార్టును ఆధునిక వసతులతో నవీకరించారు. గతంలో ఉన్న పాత ఫర్నీచర్, ఇతర వస్తువులన్నీ తొలగించి కొత్తగా ఏర్పాటు చేస్తున్నారు. విలాసవంతమైన గదులు అందుబాటులోకి రానున్నాయి. ప్రతి గదిలోనూ పడక మంచం, కబోర్డులు, విశ్రాంతి కోసం ప్రత్యేక కుర్చీలు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా సాగరాన్ని తిలకిస్తూ సేదతీరేందుకు వీలుగా బీచ్ వైపున్న గదుల్లో అద్దాలను ప్రత్యేకంగా అమర్చారు. వంటశాలను ఆధునికంగా అభివృద్ధి చేశారు. గత రెస్టారెంటుకు భిన్నంగా సమూల మార్పులు చేశారు.


● గతంలో 80 మందికి సరిపోయేలా ఉండే సమావేశ మందిర సామర్థ్యాన్ని 200కు పెంచారు. భోజనాలు చేసేందుకు మరో ప్రత్యేక లాంజ్ నిర్మించారు. ప్రస్తుతానికి తుదిమెరుగులతో సిద్ధమవుతోంది.

**ప్రత్యేకతలు**

| | |
|---|---|
| గదులు | 44 |
| రెస్టారెంట్ | 1 |
| బార్ | 1 |
| సమావేశ మందిరం | 1 |
| సూట్ రూములు | 4 |
| ఇతర అవసరాలకు | 3 |
| ప్రీమియం | 33 |
| డీలక్స్ | 4 |



**ప్రతి గది విలాసవంతంగా:** హరితా రిసార్టుకు ఇతర రాష్ట్రాలకు చెందిన పర్యాటకులు అధికంగా వస్తుంటారు. వారి అభిరుచులకు వీలుగా ఈ రిసార్టును నవీకరించాం. పాత గదులన్నింటినీ పూర్తిగా తొలగించి కొత్తగా నిర్మించాం. ప్రతి గదీ విలాసవంతంగా కనిపించేలా చేశాం. పాత రిసార్టుకు, కొత్త దానికి పోలిక లేకుండా నవీకరించాం. – రమణ, ఈఈ, ఏపీటీడీసీ



తీరాన్ని వీక్షించేందుకు ఇలా..

## వైకాపాతో అంటకాగిన సబ్‌రిజిస్ట్రార్‌కు అందలం!

**నగరంలో కీలక బాధ్యతలు అప్పగింత**

ఈనాడు, విశాఖపట్నం : వైకాపా ప్రభుత్వ హయాంలో రిజిస్ట్రేషన్‌శాఖలో షాడో ఐజీగా వ్యవహరించిన ఓ సబ్‌రిజిస్ట్రార్‌కు విశాఖలో ముఖ్యమైన కార్యాలయ బాధ్యతలు కట్టబెట్టడంపై విమర్శలు వస్తున్నాయి. గతంలో ఆ శాఖ ఐజీగా ఓ అధికారి పనిచేసినంత కాలం ఈ సబ్‌రిజిస్ట్రార్ ఆగడాలకు అడ్డే లేకుండా పోయింది. ఆయన పెత్తనం సాగిన తీరు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. బదిలీలు, డిప్యుటేషన్ల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడి, తనిఖీల పేరుతో సిబ్బందిని వేధింపులకు గురిచేశారని ఉద్యోగవర్గాలు అంటున్నాయి. వైకాపా ప్రభుత్వం రాజకీయ కక్షతో చేపట్టిన కార్యకలాపాలకు వంతపాడి పక్కాగా అమలు చేయించడంలో క్రియాశీలకంగా వ్యవహరించారన్న ఆరోపణలున్నాయి. తనిఖీల సమయంలో ప్రతి జిల్లాలో ప్రత్యేక సిబ్బంది ద్వారా వివరాలు తెప్పించుకొని తప్పుడు ఫిర్యాదుదారులను సృష్టించడంతో పాటు కొందర్ని అరెస్టు చేయించడంలో చక్రం తిప్పారనే విమర్శలున్నాయి. అలాంటి వ్యక్తికి.. రాష్ట్ర ఖజానాకు రిజిస్ట్రేషన్ల ద్వారా అత్యధిక ఆదాయాన్ని అందించే విశాఖలోని ఓ కార్యాలయానికి సబ్‌రిజిస్ట్రార్‌గా నియమించడాన్ని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రాధాన్యం లేని పోస్టులోకి పంపకుండా.. కౌన్సెలింగ్ పేరుతో అగ్ర ప్రాధాన్యం ఇవ్వడం అనుమానించాల్సి వస్తోందంటున్నారు.

**రోజూ ఫోన్లు చేసి:** గతంలో ఓ ఉన్నతాధికారికి పీఏగా పని చేసిన సమయంలో చాలా సందర్భాల్లో కార్యాలయాలకు ఫోన్లు చేసి సబ్‌రిజిస్ట్రార్ల మీద తీవ్ర స్థాయిలో ఒత్తిడి తెచ్చారన్న విమర్శలున్నాయి. ఉన్నతాధికారి పేరుతో భారీగా అక్రమ వసూళ్లకు తెగబడ్డారని పలువురు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలకు భారీగా నిధులు ఖర్చు పెట్టారు. కంప్యూటర్లు, స్కానర్లు, ఇతర స్టేషనరీ సామగ్రి, పరికరాలు కొనుగోలు చేయగా వీటిల్లో చేతివాటం ప్రదర్శించారన్న ఆరోపణలున్నాయి. గతంలో 'కార్డు' ప్రోగ్రాం ఆరంభంలో భారీగా కమీషన్లు దండుకున్నారన్న ప్రచారం సాగింది.

**కౌన్సెలింగ్‌లో ప్రాధాన్యమా?:** సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచి ఖజానాకు వచ్చే రెవెన్యూ ఆధారంగా ప్రాధాన్యం (ఫోకల్), ప్రాధాన్యం లేని (నాన్ ఫోకల్)వాటిని గుర్తించి సబ్‌రిజిస్ట్రార్లకు గ్రేడు మార్కులు కేటాయిస్తారు. ప్రాధాన్యం లేని జాబితాల్లో విజయవాడ ఐజీ కార్యాలయంలో పనిచేసిన వారికి మొదటి ప్రాధాన్యం ఇస్తారు. దాని ఆధారంగా సదరు అధికారికి బదిలీల అర్హత జాబితాలో మంచి స్థానం కల్పించారు. గతంలో ఆయన్ను సస్పెండ్ చేయడంతో పాటు అవినీతి నిరోధకశాఖ (అనిశా) కేసులు ఉన్నాయి. ఇంతటి వివాదాస్పదమైన వ్యక్తికి కీలక కార్యాలయం ఎలా అప్పగిస్తారని కొందరు ప్రశ్నిస్తున్నారు.

## ఆంధ్రా పెట్రో కెమికల్స్‌కు పురస్కారం

న్యూస్‌టుడే, సింధియా: విశాఖపట్నం పారిశ్రామిక ప్రాంతంలోని ఆంధ్రా పెట్రోకెమికల్స్ లిమిటెడ్(ఏపీసీఎల్)కు 'బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్)' పురస్కారం దక్కిందని సంస్థ జీఎం పి.ఎస్.ఎన్.మూర్తి బుధవారం తెలిపారు. సంస్థలో నిరంతరం నాణ్యతతో కూడిన ఉత్పత్తి (2-ఇథైల్ హెక్సానాల్) కొనసాగిస్తుండటంతో... ప్రపంచ ప్రమాణాల దినోత్సవం సందర్భంగా పురస్కారం దక్కిందని పేర్కొన్నారు. ఈ ఉత్పత్తికి సంబంధించి ఏపీసీఎల్ భారత్‌లోనే తొలి లైసెన్స్ పొందిందని వెల్లడించారు.


**శ్రద్ధాంజలి**



జననం: 04-01-1952 మరణం: 16-09-2024

కీ॥శే॥ సలాది పద్మశేఖరం గారు

దైవసన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో...

కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

పెద్దకర్మ: తేది. 28-09-2024 శనివారం పంతులుగారి మేడ, గాజువాకలో మా స్వగృహమునందు జరుగును.

Cell: 9100544566, 8885612345

**చతుర్థ వర్ధంతి**



మంచికి మారుపేరుగా నిలిచి పేద ప్రజల అభ్యున్నతికై శ్రమించి మా ఉజ్వల భవిష్యత్తుకై నిరంతరము పరితపించిన మా యింటి మహారాజు అకస్మాత్తుగా మమ్మల్ని వీడి నింగికేగి నేటికి 3 సంవత్సరాలు గడిచినా సదా మీ మధుర స్మృతులనే స్మరించుకునే ఈ అభాగ్యుల కొరకు తిరిగి రావాలని వేడుకుంటూ..

శ్రీ B.E. రాజు గారు M.Com., MBA General Manager, Food Corporation of India, Raipur మరణం: 26-09-2020

Daddy Please Come Back for US

మీ భార్య : పద్మ

కుమార్తె : Dr. B.మృదులారాజు MDS

సోదర, సోదరీమణులు మరియు బంధుమిత్రులు

**25వ వర్ధంతి**



మంచికి మమతానురాగాలకు మారుపేరుగా నిలిచి అనురాగం, ఆప్యాయత అనుబంధాలతో ఆదరించిన పుణ్యమూర్తి, కుటుంబ శ్రేయస్సు కోసం ఎంతో శ్రమించిన మీరు మానుండి దూరమై నేటికి 25 సం॥లు గడిచిననూ మీ మధురస్మృతులను మరువలేకున్నాము. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ నరవ సత్యనారాయణ (STAR) గారు

ఎండాడ, ఫోన్ : 91822 20522

జననం : 19-05-1952 మరణం : 26-09-1999

భార్య : చక్రవేణి

| అల్లుళ్ళు | కుమార్తెలు | కుమారులు | కోడళ్ళు |
|---|---|---|---|
| తెల్లాకుల శ్రీనివాస్ | సంధ్యారాణి | వేణుగోపాల్ | భువనేశ్వరి |
| నేలతేటి రవికుమార్ | వింధ్యా | నవీన్ | షాలినీ |

మనుమలు, మనుమరాళ్ళు మరియు కుటుంబ సభ్యులు

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి




వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

80087 09638




వరుణ్ బజాజ్

విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం

✆ 82970 72244, 98851 23034


(c) eenadu


# 'దువ్వాడ'.. దశ తిరిగేలా..!

■ 'అమృత్‌ భారత్‌' పథకంతో అభివృద్ధి పనులు
■ మారనున్న రైల్వేస్టేషన్‌ రూపురేఖలు

న్యూస్‌టుడే, కూర్మన్నపాలెం (దువ్వాడ)

ఇన్నాళ్లు అసౌకర్యాలకు నిలయంగా ఉన్న దువ్వాడ రైల్వేస్టేషన్‌ రూపురేఖలు మారుతున్నాయి. ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాల ఏర్పాటుతో పాటు, ఇతర అభివృద్ధి పనులు చకచకా సాగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం అమృత్‌ భారత్‌ పథకం ద్వారా రూ.26.31 కోట్లు వెచ్చించడంతో స్టేషన్‌ దశ తిరగనుంది.


ప్లాట్‌ఫాం ఎత్తు పెంచుతూ..




దువ్వాడ స్టేషన్‌లో నాలుగు ప్లాట్‌ఫాంలు అందుబాటులో ఉన్నాయి. మొదటి దానిపై విజయవాడ వైపు వెళ్లే రైళ్లు, నాలుగో దానిపై విశాఖ వైపు వచ్చే రైళ్లు ఆగుతుంటాయి. రెండు, మూడు ప్లాట్‌ఫాంలను దువ్వాడలో హాల్ట్‌ లేని రైళ్లు నేరుగా వెళ్లేందుకు, గూడ్స్‌ రైళ్లు నిలిపేందుకు వినియోగిస్తున్నారు.

**మరో ప్లాట్‌ఫాం సిద్ధం...** స్టేషన్‌ ఆవరణలో ఎస్టీపీసీ ట్రాక్‌ వైపు 1997లో నిర్మించిన పాత భవనాన్ని తొలగించి కొత్తగా మరో ప్లాట్‌ఫాం నిర్మించనున్నారు. ప్రస్తుతం ఉన్న మొదటి ప్లాట్‌ఫామ్‌ మెయిన్‌ లైన్‌గా మార్చనున్నారు. ఆ ట్రాక్‌లో విజయవాడ వెళ్లే సూపర్‌ఫాస్ట్‌ రైళ్లు నడుపుతారు. మొదటి ప్లాట్‌ఫాం వైపు ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ప్రమాదాల నియంత్రణకు నాలుగో ప్లాట్‌ఫాం ఎత్తు పెంచారు.

**త్వరలో కొత్త రైళ్లకు హాల్ట్‌**

అమృత్‌ భారత్‌ పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తయితే దువ్వాడ రైల్వేస్టేషన్‌ రూపురేఖలు మారిపోతాయి. విశాఖ ప్రధాన రైల్వేస్టేషన్‌కు సమానంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. త్వరలో కొత్త రైళ్లకు హాల్ట్‌ కల్పించేందుకు ప్రయత్నాలు జరుగుతుండడంతో ప్రాంత ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అనధికార ఏజెంట్లను నమ్మి మోసపోవద్దు

■ ఆపరేషన్‌ మయన్మార్‌ పేరిట 85 మందిని రక్షించాం
■ నగర పోలీసు కమిషనర్‌ శంఖబ్రత బాగ్చీ



వివరాలను వెల్లడిస్తున్న నగర పోలీసు కమిషనర్‌ శంఖబ్రత బాగ్చీ

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే: విదేశాల్లో ఆకర్షణీయమైన జీతాలతో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి మోసగిస్తున్న అనధికార, నకిలీ ఏజెంట్లను నమ్మి మోసపోవద్దని నగర పోలీసు కమిషనర్‌ శంఖబ్రత బాగ్చీ అన్నారు. బుధవారం సాయంత్రం పోలీసు సమావేశమందిరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డేటా ఎంట్రీ ఆపరేటర్‌ ఉద్యోగాల పేరిట విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి, కాంబోడియా, మయన్మార్, బ్యాంకాక్‌లోని సైబర్‌ నేరస్థులకు నిరుద్యోగులను అమ్ముకుంటూ పెడుతున్న విషయం ఇప్పటికే అందరికీ తెలిసిందే కదా.. ఈ తరహా కేసును ఛేదించి ఆపరేషన్‌ మయన్మార్‌ పేరిట ఇప్పటి వరకు 85 మంది బాధితులను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చామన్నారు. 8 కేసులు నమోదు చేసి, 19 మందిని అరెస్టు చేశామన్నారు. ఇదే కేసు విషయమై నగరానికి చెందిన ఓ బాధితుడి తల్లిదండ్రులు తమను కలిసి వారి బిడ్డ స్థితిని తెలియజేయగా ఆ యువకుడిని రక్షించి నగరానికి సురక్షితంగా తీసుకువచ్చామన్నారు. విదేశాలకు ఉపాధి నిమిత్తం వెళ్లాలనుకునే వారు ఇమిగ్రేషన్‌ చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్‌ సర్టిఫికెట్‌ కలిగిన ఏజెంట్లను మాత్రమే సంప్రదించాలన్నారు. www.emigrate.gov.in అనే వెబ్‌సైట్‌లో రిజిస్టర్‌ కలిగిన సంస్థల వివరాలు, బ్లాక్‌లిస్టులో ఉంచిన ఏజెన్సీల, సంస్థల వివరాలు అందుబాటులో ఉంటాయన్నారు. నకిలీ ఏజెన్సీలు, సంస్థల ద్వారా ఎవరైనా మోసపోతే ఆయా వివరాలను 7995095799 ఫోన్‌నెంబరుకు తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా చినముషిడివాడకు చెందిన ఓ బాధితుడు తాను విదేశాల్లో ఉద్యోగం పేరిట ఎలా మోసపోయానో.. ఎలా ఇబ్బందులు పడ్డానో వివరించారు.

## సైబర్‌ నేరాల బారిన పడకుండా అవగాహన

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే: సైబర్‌నేరాల బారిన పడిన నగరవాసులు నష్టపోతున్నందున వీటిపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించామని నగర పోలీసు కమిషనర్‌ శంఖబ్రత బాగ్చీ అన్నారు. మంగళవారం ఆయన పోలీసు సమావేశమందిరంలో మాట్లాడుతూ.. ప్రధానంగా 26 అంశాల్లో ఎక్కువ మంది మోసపోతున్నట్లు గుర్తించామన్నారు. అందువల్ల ఆయా అంశాలకు సంబంధించి వీడియోలను చిత్రీకరించి వాటి ద్వారా వీధి వీధి వెళ్లి అవగాహన కల్పించనున్నామన్నారు. మహిళా పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహించిన పోలీసు సిబ్బంది కనిపించకుండా పోయినట్లు ఫిర్యాదు అందిందని, ప్రత్యేక బృందాన్ని నియమించి గాలిస్తున్నామన్నారు. అతను కాశీ వెళ్లి ఉంటాడని తెలిసిందని.. అందువల్ల అక్కడ కూడా గాలిస్తున్నామన్నారు. బాలల విక్రయాలకు సంబంధించి ప్రత్యేక బృందాన్ని నియమించనున్నామన్నారు.

## కనీస వేతనాలు చెల్లించాలి: సీటూ

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: వడ్లపూడి వ్యాగన్‌ వర్క్‌షాప్‌లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాల జీవో ప్రకారం చెల్లింపులు చేయాలని సీటూ జిల్లా అధ్యక్షులు కేఎం.శ్రీనివాస్‌ డిమాండ్‌ చేశారు. బుధవారం వర్క్‌షాప్‌ ప్రధాన ద్వారం వద్ద సీటూ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. వర్క్‌షాప్‌లో పని చేస్తున్న కార్మికులను క్రమబద్ధీకరించాలన్నారు. కార్మిక సమస్యల పరిష్కారం కోరుతూ 30న జీవీఎంసీ వద్ద చేపట్టే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీటూ నాయకులు ఎం.రాంబాబు, వర్క్‌షాప్‌ కార్మిక సంఘం ప్రతినిధులు ఎ.అవతారం, యూవీ.రాజు, వెంకటేశ్వరరావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



వడ్లపూడి వ్యాగన్‌ వర్క్‌షాప్‌ వద్ద ధర్నా చేస్తున్న సీటూ నాయకులు

## కన్నతండ్రే కీచకుడయ్యాడు..

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్న తండ్రే కీచకుడిగా మారి కుమార్తెపై అఘాయిత్యానికి పాల్పడుతున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనకు సంబంధించి ఆరిలోవ ఇన్‌ఛార్జ్‌ సీఐ మురళీ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒడిశాకు చెందిన ఓ వ్యక్తి ఆరిలోవలో భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడితో నివాసం ఉంటున్నాడు. భార్య హెల్త్‌సిటీలోని ఓ ఆసుపత్రిలో రాత్రిపూట హౌస్‌కీపింగ్‌ విధుల్లో పనిచేస్తున్నారు. దీంతో తన 11 ఏళ్ల కుమార్తెపై తండ్రి కొంతకాలం నుంచి అఘాయిత్యానికి పాల్పడుతున్నాడు. మంగళవారం పాఠశాలలో బాలిక కళ్లుతిరిగి పడిపోవటంతో ఆసుపత్రికి తరలించారు. అక్కడ బాలిక ఏడుస్తూ విషయం చెప్పగా తల్లి ఆరిలోవ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ద్వారకా జోన్‌ ఏసీపీ రాంబాబు ఆదేశాలతో నిందితుడిని అదుపులోకి తీసుకుని ఎండాడలోని మహిళా పోలీసుస్టేషన్‌కు అప్పగించారు. అతనిపై పోక్సో కేసు నమోదు చేసి బాలికను వైద్య పరీక్షల నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. నిందితుడిని విచారిస్తున్నామని సీఐ నిర్మల తెలిపారు.

# సమస్యలపై గళం విప్పిన కార్పొరేటర్లు

★ 9గంటలు కొనసాగిన 'జీరో అవర్‌'
★ కౌన్సిల్‌ చరిత్రలో ఇదో రికార్డు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: జీవీఎంసీ పాలకవర్గం ఏర్పాటైన తరువాత తొలిసారి సుదీర్ఘంగా 9గంటల పాటు జీరో అవర్‌ నిర్వహించారు. వార్డుల్లోని సమస్యలపై కార్పొరేటర్లు గళమెత్తారు. ఆయా సమస్యల పరిష్కారంపై 15 రోజుల్లో నివేదిక తయారు చేయాలని మేయరు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం ఉదయం 11గంటలకు ప్రారంభమైన జీరో అవర్‌ రాత్రి 9.00 గంటల వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్లు తమ వార్డుల్లోని సమస్యలను ఏకరువు పెట్టారు.


వైకాపా ఫ్లోర్‌లీడర్‌ బాణాలను సస్పెండ్‌ చేయాలని మేయర్‌ను కోరుతున్న కూటమి కార్పొరేటర్లు

### వీధి దీపాలను పట్టించుకోరా..!

✦ 'వార్డుల్లో వీధి దీపాలు సరిగా వెలగడం లేదు. ప్రజలు పెద్దఎత్తున ఫిర్యాదులు చేస్తున్నా ఏమీ చేయలేకపోతున్నాం. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాలు కూడా లేవు. రెండేళ్లుగా అడుగుతున్నా పట్టించుకోవడం లేద'ని కార్పొరేటర్లు స్వాతి దాసు, పల్లా శ్రీనివాస్, గంధం శ్రీనివాసరావు, గొలగాని వీరారావు, గల్లా చిన్నా తెలిపారు. వీధి దీపాల నిర్వహణ గుత్తేదారును వెంటనే మార్చాలని డిమాండ్‌ చేశారు.

✦ 'కొండవాలు ప్రాంతాల్లో కనీస వసతులు కల్పించలేకపోతున్నాం. టెండర్లు పిలిచినా ఎవరూ ముందుకు రావడంలేదు. ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు నిధులు పెంచి టెండర్లు పిలవాలి. మరో పక్క రక్షణ గోడలు లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నార'ని గంకల కవిత, అక్కరమాని రోహిణి, పిల్లా మంగమ్మ పేర్కొన్నారు.

### యూజీడీ వ్యవస్థ అధ్వానం

✦ 'నగరంలో యూజీడీ వ్యవస్థ అధ్వానంగా మారింది. మ్యాన్‌హోల్స్‌ ఎత్తుగా ఏర్పాటు చేశారు. కొన్ని ప్రాంతాల్లో పగిలిపోయి ఉండటంతో ఇబ్బందులు తప్పడంలేదు. గాజువాక ప్రాంతంలో మంచి నీరు సక్రమంగా సరఫరా చేయడం లేదు. ఏడు వార్డులకు ట్యాంకుల నిర్మాణం చేపట్టాల్సి ఉన్నా పట్టించుకోలేదు. విద్యుత్తు, టెలిఫోన్‌ కేబుళ్లు, యూజీడీ కోసం రహదారులపై ఎక్కడికక్కడ గోతులు తవ్వేసి వదిలేస్తున్నారు. ఇటీవల గాజువాకలో 18 ఏళ్ల యువకుడు ఓ గొయ్యిలో పడి మృతి చెందాడు. కుక్కల నియంత్రణలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయించి వాటిని తరలించాల'ని కార్పొరేటర్‌ కాకి గోవిందరెడ్డి సూచించారు.


యూసీడీ కుంభకోణంపై సమాధానమిస్తున్న కమిషనర్‌ సంపత్‌కుమార్‌

### శివారు ప్రాంతాల్లో సమస్యలపై..

✦ 'నగర శివారు ప్రాంతాల్లో వరద నీటి పారుదల వ్యవస్థలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నార'ని కార్పొరేటర్లు బల్ల శ్రీనివాసరావు, సేనాపతి వసంత, పిసిని వరాహ నరసింహం, పిల్లా మంగమ్మ, గాడు చిన్నికుమారి లక్ష్మి, నక్కెళ్ల లక్ష్మి తెలిపారు. విద్యుత్తు స్తంభాల కింద చెట్లు పెరుగుతున్నా వాటి కొమ్మలు తొలగించడంలేదని ముక్కా శ్రావణి పేర్కొన్నారు. శివారు ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్లను కోరితే సిబ్బంది కొరత ఉన్నట్లు చెబుతున్నారని కూటమి కార్పొరేటర్లు బొమ్మిడి రమణ, పులి లక్ష్మీబాయి, రౌతు శ్రీనివాసరావు, బొండా జగన్నాథం, మొల్లి ముత్యాలు, వెంకటేష్‌ తదితరులు పేర్కొన్నారు. క్లాప్‌ వాహనాలకు లోడర్ల నియామకం కోసం సంబంధిత ఏజెన్సీ కార్మికుల నుంచి డబ్బులు వసూలు చేసిందని, అక్రమాలపై విచారణ జరపాలని ఉరుకూటి చంద్రశేఖర్, ఇమ్రాన్‌ డిమాండ్‌ చేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా ఫ్లోర్‌ లీడర్‌ పీలా శ్రీనివాసరావు

## నగరంలో 'ఈనాడు'

దివ్యాంగులకు ఉద్యోగ మేళా గురువారం ఉదయం పది గంటలకు ఏయూ మైదానం, ఏయూ ఉన్నత పాఠశాల, ఏయూ కాన్వకేషన్‌ హాల్‌లో జరగనుంది. అభ్యర్థులు తమ బయోడేటా, వైకల్యం పత్రాలతో మేళాలో పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు.

– న్యూస్‌టుడే, కంచరపాలెం

## 27న ఉద్యోగ మేళా

కంచరపాలెం, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ఈనెల 27న ఉదయం పది గంటలకు ప్రభుత్వ పాత ఐటీఐ దరి జాతీయ నైపుణ్య శిక్షణ కేంద్రంలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ ఉప ఉద్యోగ కల్పన అధికారి ఎన్‌.శ్యామ్‌సుందర్‌ తెలిపారు. వివిధ సంస్థల్లో ఖాళీగా ఉన్న 250 పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందన్నారు. పది, ఇంటర్, డిగ్రీ, ఎం, డి, బి-ఫార్మసీ చేసిన అభ్యర్థులు అర్హులన్నారు. ఎంపికైన వారు విశాఖతో పాటు విజయవాడ, హైదరాబాద్, గుంటూరులో పని చేయాల్సి ఉంటుందన్నారు.

## రెండు హెచ్‌ఐజీ గృహాలు స్వాధీనం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్‌లోని హెచ్‌ఐజీ 1, 2 సముదాయాల్లోని రెండు గృహాలను వీఎంఆర్‌డీఏ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు. అప్పట్లో 1992 సంవత్సరానికి ముందు దరఖాస్తు చేసుకున్న పలువురికి ఇక్కడి కాలనీలో వుడా ఇళ్లు కేటాయించింది. ఈ క్రమంలో ఒప్పందం ప్రకారం బకాయిలు చెల్లించకపోవడం, నిబంధనలు పాటించకపోవడం ఇతరత్రా పరిణామాల దృష్ట్యా నిరుపయోగంగా ఉన్న సంబంధిత రెండు గృహాల విషయంలో వీఎంఆర్డీఏ ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. తదుపరి నిబంధనల మేరకు బహిరంగ ప్రకటన ద్వారా వీఎంఆర్డీఏ వీటికి వేలం నిర్వహించనుందని వారు పేర్కొన్నారు.

## ఐదుగురు సి.ఐ.లకు స్థాన చలనం

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : నగర పోలీసు కమిషనరేట్‌ పరిధిలో ఐదుగురు సి.ఐ.లను బదిలీ చేస్తూ నగర పోలీసు కమిషనర్‌ ఆదేశాలు జారీ చేశారు. వి.చంద్రశేఖర్‌(రేంజ్‌)ను కంచరపాలెం శా.భ.కు, ఎస్‌.భాస్కరరావు (కంచరపాలెం శా.భ)ను సిటీ టాస్క్‌ఫోర్స్‌కు, జి.అప్పారావు(రేంజ్‌)ను సోషల్‌ మీడియా సెల్, కోర్టు మానిటరింగ్‌ సిస్టమ్‌కు, బి.లక్ష్మణరావు(సోషల్‌ మీడియా సెల్, సీఎంఎస్‌), వి.అప్పారావు(స్పెషల్‌ బ్రాంచి)లను రేంజ్‌కు సరెండర్‌ చేశారు. వీరిలో ఒక సి.ఐ.కు నగరంలో పోస్టింగ్‌ ఇవ్వటం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. గత వైకాపా పాలనలో నాటి నాయకులతో అంటకాగిన సి.ఐ. తెదేపా నాయకులను ముందస్తు అరెస్టులు చేయటంలోను, తెదేపా నాయకుల ఉద్యమాలను నియంత్రించటంలోను కీలకంగా వ్యవహరించారు. ఆ సి.ఐ.ని రేంజ్‌ నుంచి నగరంలో పోస్టింగ్‌ ఇవ్వటంతో కొంతమంది తెదేపా నాయకులు అధిష్ఠానానికి ఫిర్యాదు చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

EENADU Classifieds

BUSINESS SERVICES

**లోకేష్‌ గోల్డ్‌** లోన్స్‌ బ్యాంక్‌ / ప్రైవేట్‌ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్‌ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

BUSINESS OFFER

Good Running Guest House Business is for Sale or Need Sleeping Partner. Contact: 7382261888.

REAL ESTATE

FLAT FOR SALE

ATCHYUTAPURAM

Ready to occupy 2 BHK E/W Facing 992 Sft., 956 Sft Pudimadaka Road, Very Near by SBI Opp. KITES School, Atchuthapuram. ✆ 9807122999.

MURALINAGAR

Muralinagar 1170 Sft. 2BHK, N/F, 4th Floor with Car Parking. Walkable to Highway, D-Mart, Passport Office. Cont: 9700570451.

TO LET

WANTED

GENERAL

Wanted: 25,000 Sft. Building on Long Lease/ Rent base for Nursing Institution. Immediately in Vizag City Limits. 9618121015, 9121917777.

JOBS

Walk-in-Interview A well Estd. Org. 2 Decades Successfully Completed @ 2 States. Shortly Open Central Office in VSP. Required below Staff. 1.C.E.O: 2 Posts, Only Male, Qlf: Retd. Gaz. Officers & above Caders. Yearly Package: 25 to 35 Lakhs (Nego). 2.Chief Administrative Officers: (M) 10 Posts, Qlf: Retd./ VRS from State/ Central/ Pub. Ltd., Cos. Yearly Package: 15 to 20 Lakhs (Nego), 3.Jr. Managers: M/F, 15 Posts, Yearly Pack: 10 Lacs. Interviews @ Board Room on 26th & 27th. Attend Full Bio-Data. Ph: 9573222999.

Wanted Manpower in State & Central Govt. Outsourcing Departments. ✆ 9032988989.

Walk-in-interview. 18 years experienced high potential Corporate Co. requires following. *Chief Managers: M/F - 2 Posts only. Yearly Package: 12 Lakhs. Qlf: Retd. Gazetteds from State/ Central, VRS/ Retd. from Ranking. *Asst. Managers: Female only: 8 Posts. Yearly Package: 8 Lakhs. Age: 35+, Qlf: Degree with min. job exp. Interviews on: 26th & 27th @ Company H.R. Con: Gowri Nemani. Ph: 9154574627, 9848197936.

Reputed Life Insurance Company. Looking for Full Time Employees. Salary upto 6.5 L PA + Incentive. Contact: 7989494916.

**శివకార్తికేయ హోంకేర్‌** నందు వృద్ధులను/ పేషంట్స్‌ని / పిల్లలను చూసుకొనుటకు ఇంటి పని / వంట పనిచేయుటకు వర్కర్స్‌ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. ✆ 99120 11499, 99120 11899.

**రాయపూర్‌ (ఛత్తీస్‌గఢ్‌)** ఊరులో క్లౌడ్‌ కిచెన్‌లో తెలుగు వెజ్‌ వంటలు చేయడానికి ఒక అనుభవశాలియైన కుక్‌ కావాలి. జీతము వంట నైపుణ్యాన్ని బట్టి. సంప్రదించండి: 9425203443

***లేడీ ఆఫీసు** మేనేజర్‌ - 1 అర్జెంటుగా కావలెను. అర్హత: డిగ్రీ, వయస్సు: 30 సం॥లు పైబడినవారు మాత్రమే నెలలో 5 రోజులు Hyd, రాజమండ్రి క్యాంప్‌ డ్యూటీలు కలవు. జీతం: 20 వేలు. *ఆఫీసుబాయ్‌ - 1, అర్హత: 10th, శాలరీ: 9 వేలు, ఆఫీసు టైమింగ్‌: 10AM - 6PM, ద్వారకానగర్, వైజాగ్‌. సంప్రదించండి. ✆ 9490198686.

SECURITY GUARDS

**వైజాగ్‌ సిటీలో** పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, A.S.O.లు, గార్డ్స్, ఆఫీస్‌ స్టాఫ్, హౌస్‌కీపింగ్‌ స్టాఫ్‌ (M/F) కావలెను. రూమ్, భోజనం కలదు. జీతం 15 వేలు - 36 వేలు. ✆ 7702210648.

గమనిక

క్లాసిఫైడ్‌ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

## హోరాహోరీగా అంతర్‌ రైల్వే బాక్సింగ్‌ పోటీలు


బౌట్‌ను ప్రారంభిస్తున్న ఏడీఆర్‌ఎం మనోజ్‌కుమార్‌ సాహు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: అఖిలభారత అంతర్‌ రైల్వే బాక్సింగ్‌ పోటీలు రైల్వే శ్రీనివాస కల్యాణ మండపంలో రెండో రోజు బుధవారం ఉత్సాహంగా కొనసాగాయి. ఏడీఆర్‌ఎం మనోజ్‌కుమార్‌సాహు వీటిని ప్రారంభించారు. మహిళలు, పురుషుల విభాగంలో పలు రైల్వే డివిజన్ల బాక్సర్లు హోరాహోరీగా తలపడ్డారు. మహిళల విభాగంలో ఈస్టర్న్‌ రైల్వే జట్టు 4-1తో నార్త్‌వెస్టర్న్‌ రైల్వే జట్టుపై, నార్తరన్‌ రైల్వే జట్టు 4-1తో ఈస్ట్‌కోస్ట్‌ రైల్వేపై, సౌత్‌ఈస్ట్‌ సెంట్రల్‌ జట్టు 5-0తో నార్త్‌ వెస్టర్న్‌ జట్టుపై, ఈస్ట్‌కోస్టు రైల్వే జట్టు 5-0తో ఈస్ట్రన్‌ రైల్వేపై విజయాలు సాధించాయి.

## జనావాసాల్లో భారీ కొండచిలువ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్‌ సమీప హర్షా టవర్స్‌ ప్లే గ్రౌండ్‌ నెట్‌లో బుధవారం దాదాపు ఎనిమిది అడుగుల పొడవు గల ఓ కొండ చిలువను చూసి స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అందిన సమాచారం మేరకు స్నేక్‌ సేవర్‌ సొసైటీకి చెందిన రొక్కం కిరణ్‌కుమార్‌ దాన్ని చాకచక్యంగా పట్టుకుని అటవీ ప్రదేశంలో సురక్షితంగా విడిచిపెట్టడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పాములు కనిపిస్తే వాటిని చంపవద్దని 88663 68899 నంబరుకు ఫోను చేసి తనకు సమాచారం అందించాలని కిరణ్‌ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత కొంతకాలంగా సాగర్‌నగర్, రుషికొండ, తాటిచెట్లపాలెం తదితర ప్రాంతాల జనసంచార ప్రదేశాల్లోకి పాములు ఎక్కువగా వస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఆయా పరిసరాల్లోని ఖాళీ భూముల్లో బహుళ అంతస్థు భవన సముదాయాలు ఇతరత్రా భారీ కట్టడాలు నిర్మిస్తున్న తరుణంలో పలు జాతులకు చెందిన సర్పాలు జనావాసాల్లోకి వస్తున్నట్లు కొందరు అభిప్రాయపడుతున్నారు.


పట్టుకున్న కొండ చిలువతో కిరణ్‌కుమార్, స్థానికులు

# రిజిస్టర్డ్‌ ఫార్మాసిస్ట్‌లకు నైపుణ్య శిక్షణ: పీసీఐ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: ఔషధ, ఆరోగ్య రంగంలో తక్షణ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వీలుగా బీ-ఫార్మసీ, ఎం-ఫార్మసీ పూర్తి చేసుకున్న రిజిస్టర్డ్‌ ఫార్మాసిస్ట్‌లకు వచ్చే నెల (అక్టోబరు) నుంచి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఫార్మసీ కౌన్సిల్‌ ఆఫ్‌ ఇండియా (పీసీఐ) ఆంధ్రప్రదేశ్‌ శాఖ రిజిస్ట్రార్‌ డాక్టర్‌ విలియమ్‌ క్యారీ పేర్కొన్నారు. ప్రపంచ ఫార్మసిస్ట్‌ల దినోత్సవం సందర్భంగా గీతం డీమ్డ్‌ వర్సిటీ స్కూల్‌ ఆఫ్‌ ఫార్మసీలో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రధానమంత్రి కుశల్‌ వికాశ్‌ యోజనలో భాగంగా పీసీఐ లైఫ్‌ సైన్సెస్‌ సెక్టార్‌ స్కిల్‌ డెవలప్‌మెంట్‌ సహకారంతో ఈ ఉచిత నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు.. ఈ మేరకు ఎంపిక చేసిన నైపుణ్య అంశాలపై ఆరు వేల మంది రిజిస్టర్డ్‌ ఫార్మాసిస్ట్‌లకు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. రాష్ట్రంలో ఏటా దాదాపు ఎనిమిది వేల మంది బీ-ఫార్మసీ పూర్తి చేసుకున్న విద్యార్థులు కౌన్సిల్‌లో పేర్లు నమోదు చేసుకుంటున్నారన్నారు. ఫార్మసీ విద్యనభ్యసించే యువత శాస్త్రీయ, క్లినికల్‌ పరిజ్ఞానాలతో పాటు అనుబంధ విభాగాలపై నైపుణ్యాలను కలిగి ఉండాలని సూచించారు. గీతం స్కూల్‌ ఆఫ్‌ ఫార్మసీ డీన్‌ ఆచార్య జగత్తరన్‌దాస్‌ మాట్లాడుతూ ప్రపంచ ఔషధ రంగంలో భారతదేశం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రిన్సిపల్‌ ఆచార్య ఎస్‌.రాజా, ఆచార్య రామారావు, డాక్టర్‌ ఎన్‌.శ్రీరామ్, డాక్టర్‌ కె.ప్రకాష్, డాక్టర్‌ ఎల్‌.శ్రీనివాస్‌ కూడా మాట్లాడారు. అనంతరం అతిథిని సత్కరించారు.


డాక్టర్‌ విలియమ్‌ క్యారీని సత్కరిస్తున్న డీన్‌ జగత్తరన్‌దాస్‌ తదితరులు

## చికెన్‌ ధరలు

(కిలోకి - రూ.లలో)

| | వెన్‌కాబ్‌ | బ్యాగ్‌ |
|---|---|---|
| ఫారం గేటు | 107 | 98 |
| లైవ్‌ | 129 | 118 |
| డ్రెస్‌డ్‌ | 187 | 206 |
| స్కిన్‌లెస్‌ | 213 | 216 |

SHRIRAM Finance

శ్రీరామ్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్‌ నెం.14ఎ, సౌత్‌ ఫేజ్, ఇండస్ట్రియల్‌ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
కార్యాలయ చిరునామా:- శ్రీరామ్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్, డి.నెం.14-1-1/2బి, 2వ అంతస్తు, మోర్‌ ఎదురుగా, జోనల్‌ కార్యాలయం, మహారాణిపేట, విశాఖపట్నం-530002.

స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌ (గతంలో "శ్రీరామ్‌ సిటీ యూనియన్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్‌-II చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్‌ ట్రాన్స్‌పోర్ట్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్‌ ట్రాన్స్‌పోర్ట్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్‌ ఫైనాన్స్‌ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్‌ నెం.14ఎ, సౌత్‌ ఫేజ్, ఇండస్ట్రియల్‌ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద మా రిజిస్టర్డు ఆఫీసును కలిగి, నాన్‌-బ్యాంకింగ్‌ ఫైనాన్స్‌ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. సెక్యూరిటైజేషన్‌ అండ్‌ రీకన్‌స్ట్రక్షన్‌ ఆఫ్‌ ఫైనాన్షియల్‌ అసెట్స్‌ అండ్‌ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ ఆఫ్‌ సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ యాక్ట్, 2002 (సదరు చట్టం) లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ (ఎన్‌ఫోర్స్‌మెంట్‌) రూల్స్, 2002 (సదరు రూల్స్‌)లోని రూల్‌ 3తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్‌ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ శ్రీరామ్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌ (ఎస్‌ఎఫ్‌ఎల్‌) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు డిమాండ్‌ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ పట్టికలోని వివరాలు గల రుణగ్రహీతలకు డిమాండ్‌ నోటీసులను జారీ చేశారు.

రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్‌ యొక్క రూల్‌ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్‌ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు క్రింది తెలిపిన ఆస్తిని తేది 23-09-2024 న స్వాధీనపర్చుకున్నారు.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్‌ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| (1). చందు రామ చంద్రరావు, తండ్రి: గోపాలకృష్ణ మూర్తి, డోర్‌ నెం: 24-262/3, వాటర్‌ ట్యాంక్‌ ఎదురుగా, సింహపురి కాలనీ, వేపగుంట, విశాఖపట్నం-530047. (2). చందు మల్లేశ్వరి, భర్త: చందు రామచంద్ర రావు, డోర్‌ నెం: 24-262/3, వాటర్‌ ట్యాంక్‌ ఎదురుగా, సింహపురి కాలనీ, వేపగుంట, విశాఖపట్నం-530047. (3). చందు యశ్వంత, తండ్రి: చందు రామచంద్ర రావు, డోర్‌ నెం: 24-262/3, వాటర్‌ ట్యాంక్‌ ఎదురుగా, సింహపురి కాలనీ, వేపగుంట, విశాఖపట్నం-530047. | రుణ ఖాతా నెం. VIZA2TF2002270001 రిఫరెన్స్‌ క్రింద చెల్లించవలసిన మొత్తం బకాయి రూ. 96,78,488/- (అక్షరాల తొంభై ఆరు లక్షల డెబ్బై ఎనిమిది వేల నాలుగు వందల ఎనభై ఎనిమిది రూపాయలు). డిమాండ్‌ నోటీసు తేది: 18.12.2023 |

గోపాలపట్నం సబ్‌-రిజిస్ట్రార్, డాక్యుమెంట్‌ నెం. 741/2020 ప్రకారం చందు మల్లేశ్వరి పేరున గల స్థిరాస్తి వివరములు: మహా విశాఖ నగర పాలక సంస్థ, గోపాలపట్నం రిజిస్ట్రేషన్‌ సబ్‌-జిల్లా, వేపగుంట గ్రామం, సింహాద్రినగర్, టి డి నెం.3150, సర్వే నెం.197 (LRC ఫైల్‌ చేసిన స్కెచ్‌ ప్రకారం), ప్లాట్‌ నెం.32 పశ్చిమభాగం, 335 చ॥గ॥ లేదా 280.103 చ॥మీ॥ స్థలంలో 126.55 చ॥గ॥ తీసివేయగా మిగిలిన నికర విస్తీర్ణం 208 చ॥గ॥ స్థలంతో అందులోని డోర్‌ నెం.14-669/1, అసెస్‌మెంట్‌ నెం.1086415765 గల ఆర్‌సిసి బిల్డింగ్. కొలతలు మరియు హద్దులు: తూర్పు: చందు చైతన్య కృష్ణకు గిఫ్ట్‌గా ఇచ్చిన ఆస్తి, దక్షిణం: ప్లాట్‌ నెం.37 లోని ఎమ్‌ ఎస్‌ రాజు యొక్క ఆర్‌సిసి స్లాబ్డ్‌ ఇల్లు, పడమర: అడ్డాల చంద్ర శేఖర రాజుకు చెందిన స్థలం, ఉత్తరం: 30 అ॥ రోడ్డు.

సాధారణ ప్రజానీకమంతటికీ ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా ఇందులో పైన తెలిపిన స్థిరాస్తిపై SFL యొక్క అధీకృత అధికారి చట్టబద్ధ స్వాధీనతను కలిగియున్నారు మరియు ఈ నోటీస్‌ అందిన తరువాత రుణగ్రహీతలు లేదా ఎవరేని ఇతరులు SFL యొక్క లిఖితపూర్వక ముందస్తు అనుమతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్‌ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే ఇతర విధంగానూ బదిలీ చేయరాదు, లావాదేవీ జరపరాదు / అన్యాక్రాంతం చేయరాదు.

ప్రదేశం : విశాఖపట్నం, తేది: 23.09.2024 సం/- అధీకృత అధికారి, శ్రీరామ్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌

SHRIRAM Finance

శ్రీరామ్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్‌ నెం.14ఎ, సౌత్‌ ఫేజ్, ఇండస్ట్రియల్‌ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
కార్యాలయ చిరునామా:- శ్రీరామ్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్. డి.నెం.14-1-1/2బి. 2వ అంతస్తు, మోర్‌ ఎదురుగా, జోనల్‌ కార్యాలయం, మహారాణిపేట, విశాఖపట్నం-530002.

స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌ (గతంలో "శ్రీరామ్‌ సిటీ యూనియన్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్‌-II చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్‌ ట్రాన్స్‌పోర్ట్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్‌ ట్రాన్స్‌పోర్ట్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్‌ ఫైనాన్స్‌ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్‌ నెం.14ఎ, సౌత్‌ ఫేజ్, ఇండస్ట్రియల్‌ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద మా రిజిస్టర్డు ఆఫీసును కలిగి, నాన్‌-బ్యాంకింగ్‌ ఫైనాన్స్‌ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. సెక్యూరిటైజేషన్‌ అండ్‌ రీకన్‌స్ట్రక్షన్‌ ఆఫ్‌ ఫైనాన్షియల్‌ అసెట్స్‌ అండ్‌ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ ఆఫ్‌ సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ యాక్ట్, 2002 (సదరు చట్టం) లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ (ఎన్‌ఫోర్స్‌మెంట్‌) రూల్స్, 2002 (సదరు రూల్స్‌)లోని రూల్‌ 3తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్‌ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ శ్రీరామ్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌ (ఎస్‌ఎఫ్‌ఎల్‌) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు డిమాండ్‌ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ పట్టికలోని వివరాలు గల రుణగ్రహీతలకు డిమాండ్‌ నోటీసులను జారీ చేశారు.

రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్‌ యొక్క రూల్‌ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్‌ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు క్రింది తెలిపిన ఆస్తిని తేది 23-09-2024 న స్వాధీనపర్చుకున్నారు.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్‌ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| (1). చందు విజయ, భర్త: ఉదయ భాస్కర్‌ (లేటు), డోర్‌ నెం: 24-194, హెచ్‌ఐజి-11, సింహపురి లేఅవుటు, వేపగుంట, విశాఖపట్నం-530047. (2). చందు చైతన్య కృష్ణ, తండ్రి: ఉదయ భాస్కర్‌ (లేటు), డోర్‌ నెం: 24-194, హెచ్‌ఐజి-11, సింహపురి లేఅవుటు, వేపగుంట, విశాఖపట్నం-530047. (3). చందు సుష్మిత, తండ్రి: చందు రామచంద్ర రావు, డోర్‌ నెం: 24-262/3, సింహపురి లేఅవుటు, వేపగుంట, విశాఖపట్నం-530047. | రుణ ఖాతా నెం. VIZA2TF2002280007 రిఫరెన్స్‌ క్రింద చెల్లించవలసిన మొత్తం బకాయి రూ. 63,78,790/- (అక్షరాల అరవై మూడు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఏడు వందల తొంభై రూపాయలు). డిమాండ్‌ నోటీసు తేది: 18.12.2023 |

గోపాలపట్నం సబ్‌-రిజిస్ట్రార్, డాక్యుమెంట్‌ నెం. 740/2020 ప్రకారం చందు చైతన్య కృష్ణ పేరున గల స్థిరాస్తి వివరములు: మహా విశాఖ నగర పాలక సంస్థ, గోపాలపట్నం రిజిస్ట్రేషన్‌ సబ్‌-జిల్లా, వేపగుంట గ్రామం, సింహాద్రినగర్, టి డి నెం.3150, సర్వే నెం.197 (LRC ఫైల్‌ చేసిన స్కెచ్‌ ప్రకారం), ప్లాట్‌ నెం.32 తూర్పుభాగం 126.55 చ॥గ॥ లేదా 105.812 చ॥మీ॥ స్థలం. హద్దులు మరియు కొలతలు: తూర్పు: ప్లాట్‌ నెం.33 లోని వై సుగుణ యొక్క ఆర్‌సిసి స్లాబ్డ్‌ ఇల్లు - 67.0 అ॥ లేదా 20.42 మీ॥, దక్షిణం: ప్లాట్‌ నెం. 37 లోని ఎమ్‌ ఎస్‌ రాజు యొక్క ఆర్‌సిసి స్లాబ్డ్‌ ఇల్లు - 17.0 అ॥ లేదా 05.18 మీ॥, పడమర: సెల్లర్‌కు చెందిన ప్లాట్‌ నెం. 32 మిగతా భాగం - 67.0 అ॥ లేదా 20.42 మీ॥, ఉత్తరం: 30 అ॥ రోడ్డు - 17.0 అ॥ లేదా 05.18 మీ॥.

సాధారణ ప్రజానీకమంతటికీ ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా ఇందులో పైన తెలిపిన స్థిరాస్తిపై SFL యొక్క అధీకృత అధికారి చట్టబద్ధ స్వాధీనతను కలిగియున్నారు మరియు ఈ నోటీస్‌ అందిన తరువాత రుణగ్రహీతలు లేదా ఎవరేని ఇతరులు SFL యొక్క లిఖితపూర్వక ముందస్తు అనుమతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్‌ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే ఇతర విధంగానూ బదిలీ చేయరాదు, లావాదేవీ జరపరాదు / అన్యాక్రాంతం చేయరాదు.

ప్రదేశం : విశాఖపట్నం, తేది: 23.09.2024 సం/- అధీకృత అధికారి, శ్రీరామ్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌

(c) eenadu

**తెరపై ఈనాడు**
పెందుర్తిలో..
లక్ష్మీకాంత్ స్క్రీన్-1 - మత్తువదలరా-2
స్క్రీన్-2 - గొర్రె పురాణం

## 'నిజ నిర్ధారణ కమిటీ వేయాలి'

ఉక్కునగరం: ఉక్కు కర్మాగారం 'ఎస్ఎంఎస్-1 ఎల్‌పీ బే'లో మంగళవారం జరిగిన ప్రమాద ఘటనపై నిజనిర్ధారణ కమిటీ వేయాలని ఇంటక్ నాయకులు మంత్రి రాజశేఖర్, పి.వి.రమణమూర్తి, సిటూ ఎస్ఎంఎస్ కమిటీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. బుధవారం వారు మాట్లాడుతూ లిక్విడ్ స్టీల్‌లో కలిపే మిశ్రమ పదార్థాలు నాసిరకంగా ఉండడంతోనే ప్రమాదం జరిగిందని ఆరోపించారు. సంబంధిత విభాగం హెచ్ఓడీ బాలకుమార్ స్పందించి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పడంతో కార్మిక నాయకులు శాంతించారు.

# పెందుర్తి

– న్యూస్‌టుడే, పెందుర్తి

**మేమున్నాం.. మీకు తోడుగా** 10 AM - 1 PM
పెందుర్తి : 90598 98721 వేపగుంట: 93472 79909

సమస్య: జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ పీఎఫ్ కాలనీలో 1బి/1/1, పాత గ్రామంలో 1ఎ/బి/1 స్తంభాలకు ఉన్న వీధి దీపాలు గత కొన్ని రోజులుగా వెలగడం లేదు. కాలనీవాసులు చీకట్లో ఇబ్బంది పడుతున్నారు.
– సీహెచ్.అప్పలరాజు, పీఎఫ్ కాలనీ

సమాధానం: మీ ప్రాంతంలో వెలగని వీధి దీపాలకు త్వరలోనే మరమ్మతు చేయించి వెలిగేలా చర్యలు తీసుకుంటాం.
– శివ రామ్‌ప్రసాద్, ఏఈ, 97వ వార్డు

**అ వీ ఇ వీ**

### మంత్రి లోకేశ్‌కు అపూర్వ స్వాగతం

ఎన్ఏడీకూడలి(కాకానినగర్), న్యూస్‌టుడే: విశాఖ పర్యటనలో భాగంగా తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ బుధవారం ఉదయం 8:30 గంటలకు విమానాశ్రయానికి చేరుకున్నారు. విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో వచ్చిన ఆయనకు రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం లోకేశ్ ప్రత్యేక వాహన శ్రేణిలో నగరంలోకి వెళ్లారు.

### పరవాడ ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ ఎంపీడీవోగా ఎస్.డి.శ్యామ్‌సుందర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన చోడవరం ఎంపీడీవోగా పనిచేసి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ప్రజా సమస్యలను పరిష్కరించి మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని వెల్లడించారు. ఇప్పటివరకు ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన వి.హేమసుందరరావు చీడికాడ మండలం ఎంపీడీవోగా బదిలీపై వెళ్లారు.

### నేడు దేవీపురం ఆలయ వ్యవస్థాపకుడి జయంతి వేడుకలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం దేవీపురంలోని శ్రీచక్ర ఆలయ వ్యవస్థాపకులు అమృతానంద స్వామి 90వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద విశేష కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని గురుమాత అన్నపూర్ణమ్మ తెలిపారు. ఉదయం 6 నుంచి 9 గంటల వరకు గణపతి, బాల వారాహి పూజలు జరుపుతామన్నారు. 10 నుంచి ఒంటిగంట వరకు యంత్ర పూజలు, అనంతరం అన్నదానం, సాయంత్రం గురుపాదుకా పల్లకీ సేవ, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

### మహాధర్నా విజయవంతానికి పిలుపు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, కనీస వేతనం 25 వేలు చేయాలని డిమాండ్లతో ఈనెల 30న జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిర్వహించనున్న మహాధర్నా విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి ఆర్కేఎస్వీ కుమార్ డిమాండ్ చేశారు. జూపార్కు గేటు వద్ద బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. కార్మికులంతా ఈ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో నరేంద్రకుమార్, రమణ తదితరులు పాల్గొన్నారు.

### ఇంటర్వ్యూలకు 44 మంది హాజరు


ఉక్కునగరం(స్టీల్‌సెక్టారు-3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారం అధికారులను డిప్యుటేషన్‌పై ఎన్ఎండీసీ అనుబంధ నగర్‌నార్ ఉక్కు కర్మాగారానికి పంపేందుకు మూడు రోజులుగా నిర్వహించిన ఇంటర్వ్యూలకు కేవలం 44 మందే హాజరయ్యారు. ఈ ప్రక్రియకు సంబంధించి జారీ చేసిన ఉత్తర్వుల్లో అనేక అంశాలపై పూర్తిస్థాయి స్పష్టత లేకపోవడంతో ఎక్కువ మంది ఆసక్తి చూపలేదు.

## మేమూ ఎల్‌జీ పాలిమర్స్ బాధితులమే..!

### సహాయం అందించాలని కోరుతున్న నివాసితులు

వేపగుంట, న్యూస్‌టుడే

ఎల్‌జీ పాలిమర్స్ కంపెనీ గ్యాస్ లీకేజీ బాధితుల్లో తాము ఉన్నామని, తగిన న్యాయం చేయాలని జీవీఎంసీ 92వ వార్డు బంటాకాలనీ, 94వ వార్డు వెంకటసాయి నగర్, అప్పలనర్సయ్యకాలనీ, కృష్ణానగర్ పరిసర ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు. కంపెనీకి దగ్గరగా ఉన్న కొండవాలు ప్రాంతాలు ఇవేనని ఎత్తులో ఉండటంతో గాలి ఉత్తరం వైపు వీయడంతో తమ కాలనీల్లో ఉన్న తామంతా ఉక్కిరిబిక్కిరికి గురయ్యామన్నారు. కొంతమంది ఎవరికి వారుగా ఆసుపత్రుల్లో చేరి చికిత్స చేయించుకున్నారని చెబుతున్నారు. మా కాలనీల్లోని ప్రజలు ఎలా ఉన్నారన్న విషయాన్ని అప్పటి అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు రెండో విడత రూ.60 కోట్ల నష్ట పరిహారం కొన్ని కాలనీవాసులకు ప్రభుత్వం అందజేసి సహకరించింది. కొండవాలు ప్రాంతాల కాలనీల్లో ఎంత మంది గ్యాస్ లీకేజీ కారణంగా అనారోగ్య సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నది విచారణ చేసి తగున్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. దుర్ఘటన జరిగిన సమయంలో వెలువడిన విషవాయువును పీల్చి కొంతమంది మంచాన పడ్డారన్నారు. ఈ కాలనీల్లో రాజకీయ నాయకులు, వారి అనుచరులకు నష్ట పరిహారం వచ్చేలా చేసుకున్నారని ఆరోపించారు. ఇటీవల కృష్ణానగర్ పరిసర కాలనీవాసులు సమావేశమై ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. కలెక్టరుతో చర్చిస్తానని ఎమ్మెల్యే కాలనీవాసులకు తెలిపారు. సంఘటన జరిగినప్పుడు కృష్ణానగర్ పరిసర ప్రాంతాల్లో కొందరిని బాధితులుగా గుర్తించినప్పటికీ వారికి ఎటువంటి సహాయం అందలేదని వారు అంటున్నారు. తమకు న్యాయం చేసి ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.


బంటాకాలనీ కొండపై నివాసాలు

## దివ్యాంగ విద్యార్థులకు అన్నదానం

వేపగుంట, న్యూస్‌టుడే: నగరంలోని వైశాఖి దివ్యాంగ విద్యార్థి సేవా ఛారిటబుల్ ట్రస్టు సభ్యులు చీమలాపల్లి హెల్ప్అండ్ హెల్ప్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్ ఆశ్రమ పాఠశాల, ఎంఈఎస్ కాలనీలోని పయనీర్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్ పాఠశాలల్లోని అంధ విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం, నిత్యావసరాలను బుధవారం అందజేశారు. ట్రస్టు 15వ వార్షికోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షుడు శ్రీమన్నారాయణ, కార్యదర్శి సోమేశ్వరరావు, విరాళ దాత ఎన్.లక్ష్మీనారాయణ దంపతులు, పాఠశాలల నిర్వాహకులు పాల్గొన్నారు.


అంధులకు అన్నదానం చేస్తున్న ఛారిటబుల్ ట్రస్టు సభ్యులు

## బస్‌షెల్టర్ నిర్మాణానికి స్థల పరిశీలన

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ సబ్‌స్టేషన్ కూడలిలో బస్‌షెల్టర్ నిర్మాణానికి అధికారులు బుధవారం స్థల పరిశీలన చేశారు. ఇక్కడ షెల్టర్ లేని కారణంగా విద్యార్థులు, కార్మికులు, వ్యాపారులు, ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా ఈనెల 23న స్థానిక యువకులు అనకాపల్లి కలెక్టర్ విజయకృష్ణన్‌ను కలిసి వినతిపత్రం అందజేసి షెల్టర్ లేకపోవడం వల్ల ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజినీర్ హరిణి సబ్‌స్టేషన్ కూడలికి చేరుకుని విద్యార్థులు, ప్రయాణికులతో మాట్లాడారు. అనంతరం బస్‌షెల్టర్ నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. వర్రి చంద్రశేఖర్, పైలా చినఅప్పలనాయుడు, బండారు చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.


సబ్‌స్టేషన్ కూడలిలో విద్యార్థులతో సమావేశమైన పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజినీర్ హరిణి

## చైతన్యంతోనే మత్తు పదార్థాల నియంత్రణ

పెందుర్తి, న్యూస్‌టుడే: యువతలో చైతన్యం నింపడం ద్వారానే మత్తు పదార్థాల వినియోగం, నియంత్రణ సాధ్యమవుతుందని ఉమ్మడి విశాఖ జిల్లా డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ సహాయ సంచాలకుడు ఎస్.విజయ్‌కుమార్ అన్నారు. పెందుర్తి ప్రాంత కెమిస్ట్, డ్రగ్గిస్ట్ సంక్షేమ సొసైటీ సమన్వయంతో స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డ్రగ్స్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి విజయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మత్తు మందులు, మత్తు పదార్థాల వినియోగం, ప్రభావాలు, నివారణ చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు కె.కల్యాణి, వి.అభిప్రియ, ఎం.శ్రీనివాసరావు, ఎస్.కల్యాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న అధికారులు; సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

వాడచీపురుపల్లి(పరవాడ), న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు పేర్కొన్నారు. వాడచీపురుపల్లిలో బుధవారం నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం అందించేదుకు కృషి చేస్తోందన్నారు. గ్రామాల్లో పూర్తి స్థాయిలో వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులతో గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రభుత్వం 100 రోజుల్లో చేసిన, మున్ముందు చేపట్టబోయే కార్యక్రమాలను వివరించారు. మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు, నియోజకవర్గ భాజపా సమన్వయకర్త గొర్లె రామునాయుడు, సర్పంచి శివలంక లక్ష్మి, ఉప సర్పంచి కొండ్రపు శ్రీను, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వేపగుంట, న్యూస్‌టుడే: సాయిమాధవనగర్, లక్ష్మీనరసింహనగర్ కాలనీల్లో కూటమి నేతలు మామిడి దుర్గాప్రసాద్, బంటు సురేశ్, నొల్ల అప్పలరాజు, చొప్పా వెంకటరావు, సచివాలయ కార్యదర్శులు హజరత్ ఇబ్రహీం తదితరులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. ప్రజలకు కరపత్రాలను అందజేశారు.


సాయిమాధవనగర్‌లో కరపత్రాలు అందజేస్తున్న కూటమి నాయకులు, సచివాలయ కార్యదర్శులు

వాడచీపురుపల్లి(పరవాడ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతోందన్నారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


దేశపాత్రునిపాలెంలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు

## మరుగుదొడ్డిలో నాగజెర్రి కలకలం

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి ప్రధాన రహదారిలోని ఓ దుకాణం మరుగుదొడ్డిలో బుధవారం పాము కలకలం రేపింది. యాజమాన్యం సమాచారం మేరకు నగరానికి చెందిన స్నేక్ సేవర్ సొసైటీ ప్రతినిధి రొక్కం కిరణ్‌కుమార్ పామును చాకచక్యంగా పట్టుకున్నారు. నాగజెర్రి జాతికి చెందిన ఈ పాము సుమారు 8 అడుగుల పొడవు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. సురక్షిత ప్రాంతంలో దీన్ని విడిచి పెడతానని ఆయన తెలిపారు.


పామును పట్టుకున్న స్నేక్ సేవర్ సొసైటీ ప్రతినిధి రొక్కం కిరణ్

## ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడి

సబ్బవరం, న్యూస్‌టుడే: ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడులు సాధించవచ్చునని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త దాడి ఉమామహేశ్వరరావు అన్నారు. సబ్బవరం మండలం బంగారమ్మపాలెంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు అవగాహన కల్పించారు. విచక్షణా రహితంగా ఎరువులు వాడటం, కలుపు నివారణ చేపట్టకపోవడం వల్ల పురుగులు వృద్ధి చెంది దిగుబడి తగ్గిపోతుందన్నారు. జిల్లా ఉద్యాన అధికారి ఎం.ప్రభాకరరావు మాట్లాడుతూ రైతులకు మంచి పథకాలతోపాటు రాయితీలు ప్రభుత్వం ఇస్తోందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశు సంవర్థక శాఖ అధికారిణి స్వర్ణలత మాట్లాడుతూ పశువులకు నూతనంగా వచ్చిన టీకాలు అందరూ వేయించాలన్నారు. పశు పోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పోతల సత్యనారాయణ, గ్రామ ఉద్యాన సహాయకులు పి.అపర్ణ, శరగడం రాము, మళ్ల శ్రీను, నేతలు దాడి కన్నంనాయుడు, రాపేటి రాము, పి.రామకోటి తదితరులు పాల్గొన్నారు.


బంగారమ్మపాలెంలో వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శిస్తున్న అధికారులు, రైతులు

## పేరుకుపోయిన మురుగు తొలగింపు

వేపగుంట, న్యూస్‌టుడే

**ఈనాడు కథనానికి స్పందన**

భారీ వర్షాలకు భూగర్భ డ్రైనేజీ సంపులు పొంగి పొర్లడంతో పలు కాలనీవాసులు నానాఅవస్థలు పడుతున్నారు. ఈ సమస్యపై 'మ్యాన్‌హోల్ పొంగి... దారులు మునిగి' శీర్షికతో ఈనెల 25న బుధవారం 'ఈనాడు'లో ప్రచురించిన కథనానికి జోన్-8 జెడ్సీ హేమవతి స్పందించారు. సంబంధిత విభాగం అధికారులతో మాట్లాడి పురుషోత్తపురం కాలనీలో సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. యూజీడీ సిబ్బంది పేరుకుపోయిన మురుగును ట్యాంకర్ల సహాయంతో తొలగించారు.


సంపులోని మురుగును తొలగిస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది

## పౌష్టికాహారంతో రక్తహీనత నివారణ

సబ్బవరం, న్యూస్‌టుడే: గర్భిణులు, బాలింతలు, కౌమార బాలికలు తరచూ రక్తహీనతతో బాధపడుతుంటారని పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను అరికట్టవచ్చునని ఏఎన్ఎం జయ అన్నారు. పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా బుధవారం సబ్బవరం మండలం మొగలిపురం అంగన్వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. సర్పంచి గండి అరుణ, ఎంపీటీసీ సభ్యురాలు టి.సన్యాసమ్మ, బంగారునాయుడు, వార్డు సభ్యులు అంటి నానాజీ, తమరాన సత్యనారాయణ, బైలపూడి రాంబాబు, పలువురు అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది, గ్రామస్థులు

## సచివాలయం చుట్టూ ముళ్లపొదలే..!

వేపగుంట, న్యూస్‌టుడే

జీవీఎంసీ 95వ వార్డు చీమలాపల్లి సచివాలయం చుట్టూ ముళ్ల పొదలు ఉండటంతో సచివాలయానికి వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సచివాలయ భవనం పల్లపు ప్రాంతంలో ఉండటంతో వర్షం పడితే ప్రాంగణమంతా బురదమయమై రాకపోకలకు ఉద్యోగులు, ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అధికారులు ఇక్కడ ముళ్ల పొదలను పూర్తిగా తొలగించి పల్లపు ప్రాంతంలో మట్టి వేయించి రాకపోకలకు అనువుగా మార్చాలని స్థానికులు కోరుతున్నారు.


**ఫోకస్**
చీమలాపల్లి సచివాలయం

## పగటి వెలుగులు ఆగేదెన్నడో..?

వేపగుంట, న్యూస్‌టుడే

జీవీఎంసీ 95వవార్డు వరలక్ష్మీనగర్‌లోని వీధి దీపాలు పగలు, రాత్రి అన్న తేడా లేకుండా వెలుగుతుండటంతో విద్యుత్తు వృథా అవుతోంది. ఇక్కడ హైమాస్ట్ దీపాలతో పాటు వీధి దీపాలు కూడా నిరంతరం వెలుగుతున్నాయి. దీనివల్ల దీపాలు తొందరగా మరమ్మతులకు గురవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదులు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**దర్పణం**


వెలుగుతున్న హైమాస్ట్ దీపం

### నేడు ఎమ్మెల్యే పర్యటన

వేపగుంట, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు వేపగుంటలో గురువారం పర్యటించనున్నారు. వేపగుంట కూడలిలో గల వినాయక గుడి వెనుక గల జీవీఎంసీ సామాజిక భవనంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొంటారని వార్డు జనసేన అధ్యక్షురాలు పిన్నింటి పార్వతి తెలిపారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటారన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## అంతర్రాష్ట్ర నేరస్తుడి అరెస్టు

రాజమహేంద్రవరం నేరవార్తలు: గత నెలలో భారీ చోరీచేసి తిరుగుతున్న అంతర్రాష్ట్ర నేరస్తుడ్ని తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు పోలీసులు అరెస్టు చేశారు. ఎస్పీ డి.నరసింహకిశోర్ రాజమహేంద్రవరంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. కాకినాడ జిల్లా జగన్నాథపురం ఏటిమొగకి చెందిన పి.రవిశంకర్ అలియాస్ వీరబాబు పశ్చిమగోదావరి జిల్లాలో 22, విశాఖలో 16, తూర్పుగోదావరిలో 2, శ్రీకాకుళంలో 2, విజయనగరంలో ఒకటి, అనకాపల్లిలో ఒకటి మొత్తం 44 చోరీ కేసుల్లో నేరస్తుడు. గతనెల 26 రాత్రి కొవ్వూరు పట్టణంలోని ఓ అపార్టుమెంట్‌లోకి చొరబడి సుమారు 400 గ్రాముల బంగారు ఆభరణాలు, ద్విచక్రవాహనం చోరీ చేశాడు. పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి కేసు దర్యాప్తు చేపట్టారు. ఇటీవల కొవ్వూరులోని నిడదవోలు బస్టాపులో నిందితుడు వీరబాబు, అతడికి సహకరించిన లంకలపల్లి నాగరాజును అరెస్టు చేశారు.

## పరవాడలో భారీ వాన | పైడమ్మబంద చెరువుకు గండి


పరవాడలో పైడమ్మబందకు పడిన గండి

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలంలో మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. సుమారు రెండు గంటల పాటు ఏకధాటిగా కురవడంతో పైడమ్మబంద గట్టుకు గండి పడింది. అందులోని నీరంతా పక్కనే ఉన్న పెద్దచెరువులోకి ప్రవహించింది. పైడమ్మబందను బుధవారం ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, సర్పంచి సిరిపురపు అప్పలనాయుడు పరిశీలించారు. గండిని వెంటనే పూడ్చాలని ఇరిగేషన్ ఏఈ రామలక్ష్మణను ఆదేశించారు. పరవాడ ఎస్సీ వీధిలోకి పెద్ద ఎత్తున వర్షపు నీరు చేరడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడ్డారు. నూకాలమ్మ తల్లి ఆలయ సమీపంలో విద్యుత్తు స్తంభం దెబ్బతిని కూలిపోయింది. ఏపీఈపీడీసీఎల్ ఏఈ శేషసాయి ఆధ్వర్యంలో సిబ్బంది కొత్త స్తంభం ఏర్పాటు చేసి సరఫరాను పునరుద్ధరించారు. కొండల నుంచి పెద్దఎత్తున వరద ప్రవహించడంతో పరవాడ జేఎన్ ఫార్మాసిటీలోని మెట్రోకెమ్ యూనిట్-5 ప్రహరీ సుమారు 50 మీటర్ల మేర కూలిపోయింది. పరవాడ మండలంలో 126 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని మండల వ్యవసాయాధికారిణి చంద్రావతి తెలిపారు.


కూలిన మెట్రోకెమ్ ఫార్మా పరిశ్రమ ప్రహరీ


పరవాడ ఎస్సీ వీధిలోకి చేరిన వరద

## ఈ దారిలో ప్రయాణం బిక్కుబిక్కు..


రహదారి వైపు పెరిగిపోతున్న చెట్ల కొమ్మలు

పరవాడ, న్యూస్‌టుడే

మండల కేంద్రం పరవాడ నుంచి భరణికం వెళ్లే ఆర్అండ్‌బీ రహదారిలో ప్రయాణం చేయాలంటే ఇక్కట్లు తప్పడం లేదు. వాహనచోదకులు, పాదచారులు బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నారు. అనకాపల్లి జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి కావడంతో ఇటీవల వాహనాల రద్దీ పెరిగింది. ముఖ్యంగా పరవాడ, భరణికం, వెంకటాపురం, సిరసపల్లి, తోటాడ, అనకాపల్లి తదితర ప్రాంతాలకు వెళ్లే వాహన చోదకులతో పాటు విద్యార్థులు, కార్మికులు, వ్యాపారులతో నిత్యం రద్దీగా ఉంటుంది. వెంకటాపురంలోని క్లాసిల్ కంపెనీకి చెందిన ట్రాలర్, కంటైనర్ లారీలు పెద్దఎత్తున రాకపోకలు సాగిస్తుంటాయి. రహదారి ఇరుగ్గా ఉండటంతో ఎదురుగా వచ్చే వాహనాలు తప్పించుకోవడానికి మార్గం సరిపోక వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు.


### రోడ్డును మూసేస్తున్న చెట్ల కొమ్మలు

ఒకపక్క రహదారి ఇరుకు.. మరోపక్క ఇరువైపులా చెట్ల కొమ్మలు రోడ్డును మూసేస్తున్నాయి. రహదారిలో ప్రమాదకరమైన మలుపులు ఉన్నాయి. ఇవి దగ్గరికి వచ్చేవరకు వాహనదారులకు కానరావడం లేదు. అధికారులు రోడ్డును నిర్మించి బెర్మలు మాత్రం వేయలేదు. దీంతో పలుచోట్ల రోడ్డు అంచులు ప్రమాదకరంగా మారాయి. ఏమాత్రం అజాగ్రత్తగా ప్రయాణించినా, ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించే క్రమంలో రహదారి కిందకు దిగితే భారీ మూల్యం ప్రమాదాల బారిన పడుతున్నామని ద్విచక్ర వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


రక్షణ గోడ లేని కల్వర్టు

### రాత్రయితే అంధకారం..

రహదారిలో రాత్రుళ్లు అంధకారం నెలకొంటోంది. స్తంభాలకు విద్యుత్తు దీపాలు లేని కారణంగా రాకపోకలు సాగించడానికి వాహనచోదకులు, పాదచారులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు ఓయస్టర్ పాఠశాల సమీపంలోని కల్వర్టు రక్షణ గోడ కూలిపోయి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ పునర్నిర్మాణం చేపట్టలేదు. దీంతో అక్కడ ప్రయాణం ప్రమాదకరంగా మారిందని గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పరిసర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


ప్రమాదకరంగా బెర్మలు

(c) eenadu

# ఈ పేద 'పంచ్'కు తిరుగులేదు..!

**అంతర్జాతీయ బాక్సర్ అనంత్ చోప్‌డే విజయగాథ**


అనంత్ చోప్‌డే

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: పేద కుటుంబం.. రెక్కాడితే డొక్కాడని పరిస్థితి. ఆ స్థాయి నుంచి అంతర్జాతీయ బాక్సర్‌గా ఎదిగాడు మహారాష్ట్రకు చెందిన అనంత్ చోప్‌డే. పాల్గొన్న ప్రతి పోటీలో పతకాలు కొల్లగొడుతూ వర్తమాన క్రీడాకారులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. అఖిల భారత అంతర్ రైల్వే బాక్సింగ్ పోటీల్లో పాల్గొనడానికి విశాఖ వచ్చిన అతన్ని 'న్యూస్‌టుడే' కలిసింది. ఈ సందర్భంగా తన కుటుంబం.. బాక్సర్‌గా ఎదిగిన తీరు. .సాధించిన విజయాలను వివరించాడు.

'మాది మహారాష్ట్రలోని అకోలా గ్రామం. అమ్మానాన్న ప్రహ్లద్, కుషివర్త. కొద్దిపాటి పొలంలో వ్యవసాయం చేస్తూ నన్ను పెంచారు. బాగా చదువుకోవాలని చెప్పేవారు. నాకు మాత్రం బాక్సింగ్ అంటే ఇష్టం. మా గ్రామంలో కొందరు బాక్సర్లు ఉండేవారు. వారిని చూసి నేను బాక్సర్ కావాలని కలగన్నా. 2009లో మా ఊరి దగ్గర్లో ఉన్న రింగ్ వద్దకు వెళ్లి సాధన చేసేవాడ్ని. నా పట్టుదల చూసి కోచ్‌లు ముచ్చట పడ్డారు. క్రీడలో నైపుణ్యాలు చెప్పేవారు. పాఠశాలలో కంటే రింగ్‌లోనే ఎక్కువ సమయం గడిపేవాడ్ని. రోజు ఉదయం, సాయంత్రం రెండేసి గంటల చొప్పున సాధన చేసేవాడ్ని. అమ్మానాన్న నా తపన చూసి ప్రోత్సహించారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటా. ప్రస్తుతం 54 కిలోల విభాగంలో అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటున్నా.

★ మొదట్లో ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యా. అమ్మానాన్న తోడ్పాటు ఉండడంతో వాటిని అధిగమించా. ఎట్టకేలకు ప్రభుత్వం బాక్సింగ్‌లో నా ప్రతిభను గుర్తించింది. 2009లో క్రీడా కోటాలో ముంబయి రైల్వేలో ఉద్యోగం వచ్చింది. టికెట్ కలెక్టరుగా విధులు నిర్వహిస్తున్నా. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు నుంచి బయట పడ్డా'నని అనంత్ చోప్‌డే వివరించారు.

### వేగంగా స్పందించడమే విజయ రహస్యం

అనంత్ చోప్‌డే రింగ్‌లోకి దిగాడంటే ప్రత్యర్థులపై విరుచుకుపడతాడు. పదునైన పంచ్‌లు సంధిస్తూ బెంబేలెత్తిస్తాడు. ప్రత్యర్థి ఎదురుదాడి చేస్తే డిఫెన్స్‌లోకి వెళతాడు. అతను పైచేయి సాధించే లోపు వేగంగా తిరిగి అఫెన్స్‌లోకి వచ్చేస్తాడు. ఈ వ్యూహంతోనే పోటీల్లో ప్రత్యర్థులను మట్టికరిపించి పతకాలు గెలుపొందుతున్నాడు.


చోప్‌డే గెలుపొందినట్లు ప్రకటిస్తున్న రిఫరీ

**సాధించిన ఘనతలు ఇలా..:** మొదటి సారి 2022లో జరిగిన ఏసియన్ సీనియర్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్నాడు. అదే ఏడాది థాయ్‌లాండ్‌లో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో స్వర్ణం, కజికిస్థాన్‌లో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో కాంస్యం గెలుపొందాడు. 2019 ఇండోనేసియాలో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో స్వర్ణం సాధించాడు. ఇప్పటి వరకు నాలుగు సార్లు అఖిలభారత అంతర్ రైల్వే బాక్సింగ్ పోటీల్లో పాల్గొని నాలుగు స్వర్ణాలు కైవసం చేసుకున్నాడు. భవిష్యత్‌లో ప్రపంచ ఛాంపియన్‌షిప్, ఒలింపిక్స్ పోటీల్లో పాల్గొని దేశానికి పతకం అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాడు.

## డేటా సెంటరు స్థలాలను పరిశీలించిన మంత్రి లోకేశ్

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: భీమిలి మండలం కాపులుప్పాడలోని అదానీ డేటా సెంటరుకు కేటాయించిన స్థలాలను రాష్ట్ర మానవ వనరులు, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ బుధవారం సాయంత్రం సందర్శించారు. విశాఖ ఎంపీ శ్రీభరత్‌తో కలిసి సాయంత్రం నాలుగు గంటలకు కట్టుదిట్టమైన భద్రత నడుమ ఇక్కడకు వచ్చిన మంత్రి కొండపైనున్న స్థలాలను పరిశీలించారు. గతంలో ఐటీ మంత్రిగా ఉన్న సమయంలో కూడా లోకేశ్ ఇక్కడికి వచ్చి కాపులుప్పాడ డంపింగుయార్డు సమీప కొండపై ఐటీ పరిశ్రమ అభివృద్ధికి 1300 ఎకరాలు కేటాయించారు. ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో అదానీ డేటా సెంటరుకు ఆయా స్థలాలను ఇచ్చారు. ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్లీ ఐటీశాఖ మంత్రిగా రెండోసారి బాధ్యతలు స్వీకరించిన లోకేశ్ దాదాపు ఏడేళ్ల తర్వాత ఈ ప్రాంతాన్ని సందర్శించారు. విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేయాలని, హైదరాబాద్ మాదిరి విశాఖను కూడా ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు నాయుడు భావిస్తున్నందున లోకేశ్ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆయన కొందరు ఐటీ సంబంధిత పారిశ్రామిక వేత్తలతో కలిసి అదానీ డేటా సెంటరుకు కేటాయించిన స్థలాల వద్దకెళ్లి వారితో కొద్దిసేపు ముచ్చటించారు. అనంతరం కొండ కిందికి వచ్చి పరిసరాలను పరిశీలించారు. ఆయన వెంట తెదేపా నాయకులు దాడి రత్నాకర్, బండారు అప్పలనాయుడు, తదితరులు ఉన్నారు. కాపులుప్పాడ ప్రాంతంలో లోకేశ్ పర్యటనతో ఈ ప్రాంతంలో ఐటీ రంగానికి మళ్లీ కొత్త ఊపు రానుందని భావిస్తున్నారు.


కాపులుప్పాడ కొండపై పరిశీలిస్తున్న మంత్రి లోకేశ్. చిత్రంలో ఎంపీ శ్రీభరత్, తదితరులు

## ఉక్కుకు పూర్వవైభవం దిశగా మథనం

**మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో కూటమి నేతల సమాలోచన**

ఈనాడు, విశాఖపట్నం: విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా, ఉత్పత్తికి ఆటంకాలు లేకుండా శాశ్వత పరిష్కారం చూపేలా ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటుందని మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. బుధవారం ఉమ్మడి విశాఖ జిల్లా కూటమి నేతలతో విశాఖ స్టీల్‌ప్లాంట్ అంశంపై నగరంలోని ఓ హోటల్‌లో విస్తృతంగా చర్చించారు. ప్లాంటుకు పూర్వవైభవం దక్కేలా ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశంపై నేతల అభిప్రాయాలను మంత్రి స్వీకరించారు. భవిష్యత్తులో ప్రైవేటీకరణ అనేది లేకుండా ఏం చేస్తే బాగుంటుందో చెప్పాలన్నారు. ప్రస్తుతం వచ్చిన నష్టాలకు బాధ్యులు ఎవరు? ప్లాంటు నిర్వహణ (మేనేజ్‌మెంట్)ను మార్చితే ఎంత వరకు ఫలితం ఉంటుంది, సెయిల్‌లో కలిపితే ప్రయోజనం ఏమిటి...అందుకు సెయిల్ ఎంతవరకు అంగీకరిస్తుంది అనే అంశాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందించి లాభాలు బాట పట్టించడం, కేంద్ర ప్రభుత్వం పేరున ఉన్న ఆస్తులను ప్లాంటు పేరున మార్చి రుణ సాయానికి వెళ్లడం వంటి అంశాలపైనా చర్చించారు. ముఖ్యంగా ప్రైవేటీకరణ లేకుండా చూడాలని నేతలంతా ముక్తకంఠంతో తెలియజేశారు. వీటన్నింటినీ ఒకటి, రెండు రోజుల్లో సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తానని లోకేశ్ తెలియజేశారు. ఉక్కుపై ఏకాభిప్రాయానికి వచ్చాక కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి చంద్రబాబు నిర్ణయం వెల్లడిస్తారన్నారు. సమావేశంలో ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.


సమావేశంలో చర్చిస్తున్న లోకేశ్, ఎంపీ, ఎమ్మెల్యేలు

### విశాఖ వాసికి అరుదైన గౌరవం


డాక్టరేట్‌తో శ్రీధర్

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : నగరానికి చెందిన బెవర శ్రీధర్‌కు ప్యారిస్‌లోని యూరోపియన్ ఇంటర్నేషనల్ వర్సిటీ గౌరవ డాక్టరేట్‌తో సత్కరించింది. దుబాయ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన డాక్టరేట్‌ను స్వీకరించారు. పరిశ్రమల సాధికారత, ఆవిష్కరణలు, నాయకత్వం కోసం కృషి చేస్తున్న అంతర్జాతీయ రచయిత శ్రీధర్ దుబాయ్‌లో బీఎంఆర్ సంస్థను నిర్వహిస్తున్నారు.

### గిన్నిస్‌లో చిన్నారులకు చోటు


శరణ్య, సుమిహాస్

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : మహిళా మనోవికాస్ వ్యవస్థాపకురాలు మాధవి సూరిభట్ల నేతృత్వంలో 450 మందితో 58112 క్రోచెట్ స్క్వేర్‌లను తయారుచేసి గిన్నిస్ బుక్ రికార్డును సాధించగా.. ఇందులో అతి పిన్న వయస్కురాలైన శరణ్యకు, ఆమె సోదరుడు సుమిహాస్‌కు కూడా చోటు లభించింది. ఈ చిన్నారులు తల్లి ఆంచల్‌తో కలిసి క్రోచెట్ స్క్వేర్‌లను తయారు చేశారు.

### డీఎస్ఎన్ఎల్‌యూ విద్యార్థుల సత్తా


వినీల, అంకితలను అభినందిస్తున్న డీఎస్ఎన్ఎల్‌యూ ఉపకులపతి ఆచార్య సూర్యప్రకాశరావు

సబ్బవరం, న్యూస్‌టుడే: ఏసియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్(ఏఐఏడీఆర్) నిర్వహించిన 2వ అంతర్జాతీయ మీడియేషన్ కాంపిటీషన్-2024 పోటీల్లో దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం(డీఎస్ఎన్ఎల్‌యూ) విద్యార్థులు సత్తాచాటారు. ఇటీవల మలేసియాలోని కౌలాలంపూర్‌లో జరిగిన పోటీల్లో డీఎస్ఎన్ఎల్‌యూ నాలుగో సంవత్సరం విద్యార్థులు కొత్తపల్లి వినీల, వర్థిక అంకిత విజేతలుగా నిలిచినట్లు ఉపకులపతి ఆచార్య డి.సూర్యప్రకాశరావు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వీరిని ఉపకులపతి అభినందించి మాట్లాడారు. ఓపీ జిందాల్ గ్లోబల్ లా స్కూల్, నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ మలేసియా వంటి అగ్రశ్రేణి జట్లతో పోటీ పడి డీఎస్ఎన్ఎల్‌యూ జట్టు అసాధారణమైన నైపుణ్యాన్ని ప్రదర్శించి విజేతగా నిలిచిందన్నారు. పెట్టుబడిదారులు, దేశాల వివాదాల్లో మధ్యవర్తిత్వం అంశాలపై ఈ పోటీలు జరిగాయన్నారు. చైనా, సింగపూర్, మలేసియా, ఇండోనేసియా, థాయ్‌లాండ్‌తో సహ 7 దేశాల నుంచి 27 జట్లు పాల్గొన్నాయన్నారు.


**నచ్చిన భోజనం.. మెచ్చిన జనం..**

పేద వర్గాలు, దినసరి కూలీలు, కార్మికుల కడుపు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5లకే రుచికరమైన భోజనం పెడుతోంది. బుధవారం ఎక్కడెక్కడి నుంచో వచ్చిన వారు తమ క్షుద్బాధ తీర్చుకోవడానికి వర్షాన్ని సైతం లెక్క చేయకుండా గాజువాక అన్నక్యాంటీన్ వద్ద ఇలా క్యూ కట్టారు. -న్యూస్‌టుడే, గాజువాక

### వరద బాధితులకు విరాళాలు అందజేత

పెదవాల్తేరు, న్యూస్‌టుడే : వరద బాధితులకు ఆదుకునేందుకు పలువురు దాతలు ముందుకొస్తున్నారు. విశాఖకు చెందిన పి.ఎస్.మస్తాన్‌రావు (హిందుస్తాన్ ఎంటర్‌ప్రైజెస్) రూ.10 లక్షలు, హైదరాబాద్‌కు చెందిన సురేష్ (శ్రీనివాస ఫామ్స్ ప్రైవేటు లిమిటెడ్) రూ.10 లక్షలు, విశాఖకు చెందిన ఎన్.రవికిషోర్ (ఆమ్‌జూర్ ఇన్ఫోటెక్) రూ.3 లక్షలు, విశాఖకు చెందిన శ్రీహరిరావు (క్వాంట్ సిస్టమ్స్) రూ.2 లక్షలు, విశాఖకు చెందిన వెంచర్ ఆఫ్ షోర్ ఇన్ఫోటెక్ సంస్థ తరఫున రూ. లక్ష విరాళాన్ని విశాఖ నగర పర్యటనలో ఉన్న మంత్రి లోకేశ్‌కు అందజేశారు. బీచ్‌రోడ్డు నోవాటెల్ హోటల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్‌ను కలిసి విరాళాలు అందజేశారు.

### ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి ప్రాధాన్యం


ప్రతిజ్ఞ చేస్తున్న విజయకుమార్, శ్రీనివాసరావు, తదితరులు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ఫార్మసిస్టుల పాత్ర కీలకమని విశాఖపట్నం డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, సేల్స్ లైసెన్సింగ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అథారిటీ అసిస్టెంట్ డైరెక్టర్ సావరపు విజయకుమార్ అన్నారు. ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం సందర్భంగా విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో రెండు రోజుల పాటు 'ఫార్మసిస్టులు, గ్లోబల్ హెల్త్ నీడ్స్' అనే అంశంపై కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో విజయ్‌కుమార్ మాట్లాడారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ సేవల్లో నాణ్యత పెంచాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలపై పోటీలు నిర్వహించి, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఎం.శ్రీనివాసరావు, ఫార్మా కళాశాల ప్రిన్సిపల్ వై.శ్రీనివాసరావు, కన్వీనర్ పీవీ.కమలకుమారి, కో-కన్వీనర్ ఎస్.సత్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీగా ఏయూ ఇంజినీరింగ్ కళాశాల?

**కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల పరిశీలన**

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలను ఐఐటీగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు. ఈ మేరకు గతవారం ఏయూను సందర్శించిన భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ(మైటీ) డిప్యూటీ కార్యదర్శి రాజేష్‌సింగ్ సూచన ప్రాయంగా ఏయూ వీసీ ఆచార్య జి.శశిభూషణరావుకు తెలియజేశారు. వందేళ్ల చరిత్ర గల ఏయూలో గతంలో పనిచేసి ప్రపంచ ప్రసిద్ధి పొందిన ఆచార్యుల జాబితాను ఇప్పటికే వారు సేకరించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగీకరిస్తే అడుగులు ముందుకు వేసే అవకాశం ఉంది.


ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయం

**ఏయూనే ఎందుకంటే...**

ఆంధ్రవిశ్వవిద్యాలయం వందేళ్ల పండగకు చేరువవుతోంది. ర్యాంకింగ్ పరంగా కొన్ని కేంద్ర ప్రభుత్వ ఉన్నత విద్యాసంస్థలను వెనక్కు నెట్టి ముందువరుసలో ఉంది. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, నోబెల్ బహుమతి గ్రహీత సర్ సీవీ రామన్, మోక్షగుండం విశ్వేశ్వరయ్య వంటివారు ఈ వర్సిటీలోనే పనిచేశారు. శాంతిస్వరూప్ భట్నాగర్ అవార్డులు పొందిన ఎంతో మంది ఆచార్యులు ఉన్నారు. ఇంత ఘనచరిత్ర కలిగిన ఏయూలో ఒక భాగమైన ఇంజినీరింగ్ కళాశాలను ఎందుకు ఐఐటీగా మార్చకూడదంటూ కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల మధ్య చర్చ జరుగుతుందని రాజేష్‌సింగ్ వీసీ దృష్టికి తెచ్చినట్లు సమాచారం.

**ఉన్న అవకాశాలు ఇవి...**

ఏయూ ఇంజినీరింగ్ కళాశాలలో 14 విభాగాలు, సుమారు ఐదువేల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇది దేశంలోనే అతి పెద్ద ఇంజినీరింగ్ కళాశాల. సువిశాలమైన క్రీడా మైదానాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు దీనిని ఐఐటీగా మార్చే ప్రతిపాదన ముందుకు తెచ్చినట్లు తెలిసింది. ఈ ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరిస్తే ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ఐఐటీగా మారనుంది.

### పచ్చదనం, పరిశుభ్రతతో మెరుగైన ఫలితాలు

గోపాలపట్నం(కొత్తపాలెం), న్యూస్‌టుడే : పచ్చదనం, పరిశుభ్రతతో ఆరోగ్య సమాజం నిర్మితమై, తద్వారా మెరుగైన ఫలితాలు సాధించొచ్చని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అన్నారు. బుధవారం 89వ వార్డు చంద్రనగర్‌లో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సమ ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఎల్జీ పాలిమర్స్ బాధిత కుటుంబాలకు రూ.60 కోట్ల ఆర్థికసాయం పంపిణీ చేశామన్నారు. కొందరికి బ్యాంకు ఖాతాల్లో సాంకేతిక సమస్యలతో ఆలస్యమైందన్నారు. ఆయా సమస్యలు పరిష్కరించుకుంటే, నగదు జమ అవుతుందన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు మాట్లాడుతూ పార్టీలకు, వర్గాలకు అతీతంగా పారదర్శక పాలన అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. అనంతరం విజయవాడ వరదల్లో సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికుల్ని సన్మానించి, 'పొలం పిలుస్తోంది' ప్రచార పత్రికలు ఆవిష్కరించారు. వ్యవసాయ శాఖ జేడీ కె.అప్పలస్వామి, గోపాలపట్నం తహసీల్దార్ రమేశ్, వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు ప్రశాంతి, బి.విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.


పారిశుద్ధ్య కార్మికుల్ని సన్మానించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఎమ్మెల్యే గణబాబు

### 14 అంశాలపై చర్చ... 11 ఆమోదం

**నేడూ కొనసాగనున్న కౌన్సిల్ సమావేశం**

కార్పొరేషన్, న్యూస్‌టుడే: జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో బుధవారం రాత్రి 8.30 నుంచి 10.30 గంటల వరకు వాడీవేడి చర్చ జరిగింది. అజెండాలోని ప్రతి అంశంపైనా సభ్యులు చర్చించడంతోపాటు అధికారుల నుంచి పూర్తిస్థాయి వివరణ తీసుకోవడం కనిపించింది. సమాధానం ఇవ్వడంలో కొంత మంది అధికారులు తడబడ్డారు. ఉద్యాన విభాగానికి సంబంధించి కార్మికులకు వేతనాలు, సిబ్బంది కొనసాగింపు అంశంపై వైకాపా, కూటమి కార్పొరేటర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. కార్మికులు ఎక్కడ పనిచేస్తున్నారో తెలియకుండా వేతనాలిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యాన విభాగం ద్వారా ఎంత బడ్జెట్ వ్యయం చేస్తున్నారు, ఎంత మంది అధికారులు క్షేత్రసాయిలో పనిచేస్తున్నారో ఆరా తీశారు. మొత్తం 14 అంశాలపై చర్చించి..పదకొండింటికి ఆమోదం తెలిపారు.

**గత కమిషనర్‌పై ఆరోపణలు**

★ జి-20 సన్నాహక సదస్సుల సందర్భంగా చేసిన పనులకు బిల్లులు ఇచ్చే సమయంలో ఎందుకు సెలవు పెట్టారని ఉద్యాన విభాగాధికారి దామోదర్‌ను సభ్యులు ప్రశ్నించారు. గత కమిషనర్ తనతో సెలవు పెట్టించి రూ.9 కోట్లు ఏపీ గ్రీన్ కార్పొరేషన్‌కు బదలాయించేలా చర్యలు తీసుకున్నారని ఆయన తెలిపారు. జి-20 పనులు ఏపీ గ్రీన్ కార్పొరేషన్ చేసిందని, జీవీఎంసీ ఉద్యాన విభాగ కార్మికులు ఎక్కడెక్కడ పనిచేశారో చెప్పినా సంతృప్తి చెందని కార్పొరేటర్లు అంశాన్ని వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.

★ సీపీఎం కార్పొరేటర్ గంగారావు మాట్లాడుతూ కార్మికుల వేతనాలు నిలపడం సరికాదని నచ్చచెప్పడంతో కార్పొరేటర్లు ఆ అంశాన్ని ఆమోదిస్తున్నట్లు ప్రకటించారు. ఉద్యోగుల సర్వీసుకు సంబంధించి మిగతా అంశాలను అనుమతించారు. ఊర్వశి కూడలి నుంచి జాతీయ రహదారి పక్కన కాలువలపై వేసిన స్లాబుల పనులకు మేయరు ముందస్తు ఆమోదం తెలపడంతో వాటిని వాయిదా వేయించారు. రాత్రి 10.30 గంటలు కావడంతో సభ వాయిదా వేయాలని మహిళా కార్పొరేటర్లు కోరగా మేయర్ అంగీకరించారు. గురువారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సభ కొనసాగిస్తామని ప్రకటించి వాయిదా వేశారు.


సభను వాయిదా వేయాలని కోరుతున్న మహిళా కార్పొరేటర్లు

### 'ఫ్రీహోల్డ్' అవకతవకలపై ఆరా..

ఆనందపురం, న్యూస్‌టుడే: డి-పట్టా భూములను ఫ్రీహోల్డ్ పేరిట గత ప్రభుత్వ కాలంలో జరిగిన అవకతవకలపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టేందుకు బుధవారం గ్రామాల్లో విచారణ బృందాలు పర్యటించాయి. ఆనందపురం మండలం గండిగుండం, శొంఠ్యాం గ్రామాల్లో వేర్వేరుగా రెండు ప్రత్యేక బృందాలు డి-పట్టా భూములు పరిశీలించాయి. గండిగుండంలో విశాఖ ఆర్డీవో హుస్సేన్ ఆధ్వర్యంలో బృంద సభ్యులు శొంఠ్యాంలోనూ, వీఎంఆర్డీఏ డిప్యూటీ కలెక్టర్ డి.కీర్తి గండిగుండంలోనూ పరిశీలించారు. క్షేత్రస్థాయి విచారణలో ప్రత్యేక బృందాల పరిశీలన అంశాలను జేసీ మయూర్‌అశోక్ పరిశీలించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ డీఆర్ జాబితా ఆధారంగా ఫ్రీహోల్డ్ చేశారా? లేక అడంగల్ ఆధారంగా చేపట్టారా..? అనే కోణంలో పరిశీలిస్తామన్నారు. ఈ ప్రక్రియలో రెవెన్యూ గ్రామాల వారీగా పరిశీలించి జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆనందపురం జూనియర్ కళాశాల భూముల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ ఉన్న ఆక్రమణలపై అందిన ఫిర్యాదుల మేరకు జేసీ పరిశీలించారు. వెంటనే వాటిని తొలగించాలని తహసీల్దార్ పి.శ్యామ్‌ప్రసాద్‌ను ఆదేశించారు.


భూముల వద్ద వివరాలు తెలుసుకుంటున్న జేసీ మయూర్ అశోక్

### 'భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వైకాపా'

కార్పొరేషన్, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం కల్తీ నెయ్యితో తిరుమల లడ్డూ ప్రసాదం తయారు చూసి భక్తుల మనోభావాలను దెబ్బతీసిందని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ధ్వజమెత్తారు. తిరుమల శ్రీనివాసుడి సన్నిధిలో అపచారం జరిగిన నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత దీక్షకు మద్దతుగా జనసేన నాయకులు బుధవారం ఎల్ఐసీ కూడలి అంబేడ్కర్ విగ్రహం సమీపంలో మహాయాగం చేపట్టారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ తిరుమల ప్రసాదాన్ని భక్తులు పరమపవిత్రంగా భావిస్తారని, అందులో కల్తీని కలలో కూడా ఊహించలేమన్నారు. ఈ ఘటనపై ప్రతి ఒక్కరిలో వేదన ఉందని, దైవానికి ఎవరి వల్ల అపచారం జరిగినా, లోక క్షేమం కోసం ప్రాయశ్చిత దీక్ష చేయాలని పవన్ కల్యాణ్ భావించారని పేర్కొన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు, ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్తలు, కార్పొరేటర్లు, వీర మహిళలు, తెదేపా, భాజపా నాయకులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జనసేన నాయకులు

### గృహ నిర్మాణాల్లో మందగమనంపై అసంతృప్తి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పేదల సొంతింటి కలను నిజం చేయడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ కోరారు. నిర్లిప్త ధోరణి కనబరిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. జిల్లాలో గృహ నిర్మాణ పనులకు లక్ష్యాలను నిర్దేశించినప్పటికీ ప్రగతి సాధించకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గృహ నిర్మాశాఖ అధికారులు, గుత్తేదారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఎమినిటిస్ కార్యదర్శులతో కలెక్టర్ సమీక్షించారు. మండలాల వారీ గృహాల నిర్మాణం గురించి తెలుసుకున్నారు. సోమవారం నుంచి అన్ని లేఅవుట్లలో నిర్మాణాలు వేగవంతం కావాలన్నారు. లబ్ధిదారులు ముందుకు వచ్చేలా చైతన్యం తీసుకురావాలని కోరారు. గృహ నిర్మాణశాఖ పీడీ డి.అఖిల తదితరులు పాల్గొన్నారు.

## కాలిన గాయాలకు ఆధునిక చికిత్స

- నవీకరణ దిశగా కేజీహెచ్ బర్న్స్ వార్డు
- రూ.1.20 కోట్లతో వసతుల కల్పన

వన్‌టౌన్, న్యూస్‌టుడే

కేజీహెచ్‌లో కాలిన గాయాల వార్డు(బర్న్స్) నవీకరణకు రంగం సిద్ధమైంది. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) సంస్థ రూ.1.20కోట్లు ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. విశాఖ నగరంలో ప్రభుత్వ రంగంలో ఉన్న ఏకైక బర్న్స్ వార్డు కేజీహెచ్‌లో ఉంది. గతంలో దీన్ని పూర్తి స్థాయిలో ఆధునికీకరించేందుకు కేంద్ర ఆరోగ్య శాఖ ముందుకు వచ్చి రూ.2.50 కోట్లు ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. అనువైన స్థలం అందుబాటులో లేకపోవడంతో పనులు చేపట్టలేకపోయారు. అప్పటి నుంచి అరకొర వసతులతో ఈ వార్డును నిర్వహిస్తూ వస్తున్నారు.

**బాధితుల తాకిడి ఎక్కువ..**

ఆసుపత్రి ప్లాస్టిక్ సర్జరీ విభాగం ఆధ్వర్యంలో బర్న్స్ వార్డు కొనసాగుతోంది. కాలిన గాయాల బాధితులు అధికంగా ఇక్కడికి వస్తున్నారు. 30 నుంచి 40శాతం మేర కాలిన గాయాల బాధితుల ప్రాణాలను రక్షించడం క్లిష్టంగా మారుతోంది. ప్రత్యేకంగా ఐసీయూ లేకపోవడం, నర్సులు, ఇతరత్రా సదుపాయాలు లేకపోవడంతో బాధితులకు మెరుగైన సేవలు అందించలేకపోతున్నారు. విశాఖ జిల్లాతో పాటు పొరుగున ఉన్న అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో ఎక్కడ అగ్నిప్రమాదాలు జరిగినా బాధితులను చికిత్స కోసం ఇక్కడే తీసుకొస్తున్నారు. ఇటీవల అచ్యుతాపురం ఫార్మా పరిశ్రమలో జరిగిన అగ్నిప్రమాదంలో క్షతగాత్రులను ఇక్కడికి తీసుకు రావాలని భావించినప్పటికీ సరైన సౌకర్యాలు లేనందున కొందరిని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో హెచ్‌పీసీఎల్ సంస్థ సీఎస్ఆర్ నిధులు ఇవ్వడానికి ముందుకు రావడంతో ఇక్కడ వసతుల మెరుగుకు మార్గం సుగమమైంది.


ప్లాస్టిక్ సర్జరీ వైద్య బృందంతో ఆసుపత్రి పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ శివానంద

**సమకూరే సౌకర్యాలిలా..**

సీఎస్ఆర్ కింద సమకూరే నిధులతో వార్డులో ఐసీయూను అభివృద్ధి చేస్తారు. బాధితులకు చికిత్స అందించడానికి ప్రత్యేక పడకలు, కేంద్రీకృత శీతలీకరణ వ్యవస్థ, ఆక్సిజన్ యూనిట్‌తో పాటు వెంటిలేటర్లు వంటి వైద్య పరికరాలను సమకూర్చనున్నారు. బాధితులకు సత్వరం చికిత్స అందించడానికి వీలుగా ఆపరేషన్ థియేటర్‌ను నవీకరించనున్నారు. అత్యాధునిక టేబుళ్లు, లైటింగ్ వ్యవస్థతో పాటు కీలక పరికరాలను కొనుగోలు చేయనున్నారు. 20 పడకలతో అభివృద్ధి కానున్న ఐసీయూలో అత్యవసర, ప్రాథమిక వైద్య సేవలు అందనున్నాయి. నవీకరణ పనులు సత్వరమే ప్రారంభమవుతాయని, సాధ్యమైనంత తొందరలో సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని ఆసుపత్రి పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ వి.శివానంద తెలిపారు.



కాలిన గాయాల(బర్న్స్) చికిత్స విభాగం

**ప్రస్తుతం అందుతున్న సేవలిలా..**

★ వార్డులో ప్రొఫెసరు డాక్టర్ మోహన్‌రావు ఆధ్వర్యంలో సహ ప్రొఫెసర్, ఇద్దరు సహాయ ప్రొఫెసర్లు, ఆరుగురు పీజీలు సేవలందిస్తున్నారు. 40 పడకలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. వీటిలో 22 పడకలను కాలిన గాయాలకు కేటాయించారు. మిగిలిన 18 పడకలను ప్లాస్టిక్ సర్జరీ బాధితులకు వినియోగిస్తున్నారు.

★ ఓపీ విభాగానికి ఏడాదికి 4వేల మంది వరకు రోగులు వస్తున్నారు. కాలిన గాయాలతో ఏడాదికి 450 నుంచి 500 మంది వరకు వస్తున్నారు. ఇక్కడ ఏటా 1335 మందికి పైగా శస్త్రచికిత్సలు చేస్తున్నారు.

(c) eenadu

# భీమిలి

### సినిమాలు

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్ – మత్తు వదలరా-2
రాములమ్మ– మన్యంధీరుడు, తాతా– సరిపోదా శనివారం, సప్తగిరి– ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైం, చిటు మహరాజ్ (ఆనందపురం) – ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైం

## మౌలిక వసతులు కల్పించరూ..

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ జోన్-2 పరిధి 5వవార్డులో మౌలిక వసతులు కల్పించాలని, ప్రధానంగా చెరువులు ఆక్రమణకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని ఆ వార్డు తెదేపా కార్పొరేటర్ మొల్లి హేమలత కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు బుధవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్‌లో జీవీఎంసీ మేయర్ గొలగాని హరివెంకటకుమారి, కమిషనర్ పి.సంపత్‌కుమార్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.

## వైభవంగా అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి నిత్య కల్యాణోత్సవం బుధవారం సింహగిరిపై కనులపండువగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేద మంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయోత్సవాన్ని కమనీయంగా జరిపించారు. భక్తులు పాల్గొని స్వామిని సేవించారు. అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి కల్యాణ తలంబ్రాలు అందజేశారు.



ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు

## మేమున్నాం.. మీకు తోడుగా

**80086 11711, 99122 22247**

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే

సమస్య: ఎంకె గోల్డ్ వెనుక(ఎండాడ) ఉన్న ఎస్ ఎస్ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ పరిసరాల్లో కాలువల నిర్మాణం చేపట్టక మురుగంతా రోడ్డుపైకి వస్తోంది. –అపార్ట్‌మెంట్ వాసులు, ఎండాడ

సమాధానం: త్వరలో కాలువల నిర్మాణానికి చర్యలు చేపడతాం. –సింహాచలం, జోన్–2 కమిషనర్

సమస్య: ఎండాడ చెరువు(ట్యాంక్‌బండ్) చుట్టూ ఉన్న నడక దారిపై పలకలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. –స్థానికులు, ఎండాడ

సమాధానం: క్షేత్ర స్థాయిలో దృష్టి సారించి చర్యలు తీసుకుంటాం. –సింహాచలం, జోన్–2 కమిషనర్

సమస్య: శిరుగుడినగర్ నుంచి వివేకానంద్‌నగర్ వరకు గోతుల మయంగా ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. –శ్రీరామమూర్తి, ఎండాడ

సమాధానం: రహదారి అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయి. త్వరలో పనులు ప్రారంభిస్తాం. –సురేష్, ఏఈ

## ఉద్యానవనం.. కళావిహీనం



భీమిలి జమ్మి చెరువు(జేసీ) పబ్లిక్ పార్కు ముఖద్వారం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలిలో ఆహ్లాదాన్ని ఇచ్చే జమ్మిచెరువు పబ్లిక్ పార్కు రానురాను ఆకతాయిల చేష్టలతో అధ్వానంగా తయారవుతోంది. సరైన పర్యవేక్షణ లేక పార్కు అందాలు కనుమరుగు అవుతుండడంతో వ్యాహ్యాళికి వచ్చే సందర్శకులు ఆవేదన చెందుతున్నారు. భీమిలి చిన్నబజారులో నాలుగెకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ పార్కును ఏడాది క్రితం జీవీఎంసీ రూ.85 లక్షలతో అభివృద్ధి చేసింది. భీమిలికే తలమానికంగా రూపొందించిన ఈ పార్కుకు వచ్చే ఆకతాయిలు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తుండడంతో క్రమేపీ కళావిహీనంగా తయారవుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఆట పరికరాల దుస్థితి

### పాడవుతున్న పరికరాలు

★ పార్కులో సందర్శకులు ఆశీనులయ్యేందుకు జీవీఎంసీతోపాటు స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసిన 40 బల్లల్లో కొన్నింటిని విరిచివేశారు. ★ రాత్రివేళ పార్కులో ప్రవేశించి అసాంఘిక కార్యక్రమాల కోసం పడమర వైపునున్న గోడను కూల్చివేశారు. ★ పార్కులోని తూగుటుయ్యాల వంటి ఆటపరికరాలపై ఇష్టారాజ్యంగా విన్యాసాలు చేసి విరిచేశారు. ★ చెట్ల నుంచి రాలిన ఆకులతో ఎరువు తయారు చేసేందుకు ఏర్పాటు చేసిన పెద్ద కుండీకి అమర్చిన ఇనుప వస్తువులను ఎత్తుకు పోయారు. ★ పార్కులో పుట్టినరోజు వేడుకలు చేసుకోటానికి తరచూ వచ్చే వ్యక్తుల్లో కొందరు ఆహార పదార్థాలు తిన్న తర్వాత పేట్లు, గ్లాసులు, ఖాళీ సీసాలను చెత్తకుండీలో వేయకుండా అక్కడే వదలేసి పోతున్నారు. ★ కళాశాలలకు వెళ్లాల్సిన విద్యార్థుల్లో కొందరు పార్కుల్లో తిష్ట వేసి అసభ్యచేష్టలకు పాల్పడుతున్నారు.



పార్కులోని కుర్చీ ఇలా..



### ఇలా చేస్తే శ్రేయస్కరం

పార్కు నిర్వహణ కోసం ఉదయం, సాయంత్రం వేళల్లో పర్యవేక్షించేందుకు పూర్తిస్థాయి కాపలాదారు(వాచ్‌మెన్)లను నియమించాలి. పోలీసులు సైతం తరచూ పార్కును పరిశీలించి ఆకతాయిల బెడద లేకుండా నిఘా ఏర్పాటు చేయాలి. అలాగే జమ్మిచెరువులో గతంలో ప్రతిపాదించిన బోటు షికారు ఏర్పాటు చేసినట్లయితే సందర్శకుల తాకిడి పెరుగుతుంది. సందర్శకుల కోసం శౌచాలయం, తాగునీటి సౌకర్యం కల్పించాలి. జీవీఎంసీ అధికారులు ఈ పార్కు పట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి మరిన్ని అభివృద్ధి చర్యలు చేపట్టినట్లయితే సందర్శకుల తాకిడి పెరిగి మంచి విహార కేంద్రంగా రూపుదిద్దుకుంటుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## ఘనంగా దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి



భీమిలి అన్నక్యాంటీన్‌లో పేదలకు భోజనం వడ్డిస్తున్న భాజపా నాయకులు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలిలో భాజపా ఆధ్వర్యంలో బుధవారం పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి నిర్వహించారు. భీమిలి డివిజన్ భాజపా అధ్యక్షురాలు కంటుభుక్త సునీత ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా భీమిలి అన్న క్యాంటీన్‌లో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ పేరిట పార్టీ తరపున మధ్యాహ్న భోజనాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కె.రామానాయుడు, నాయకులు పోతిన జీవన్‌సంతోష్, అప్పికొండ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలోనూ ఈ కార్యక్రమం నిర్వహించారు. భాజపా జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు పి.ప్రసాదరావు పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ముందుగా పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఉప్పాడ అప్పారావు, బోర శ్రీను, మల్లారపు కృష్ణ, ఉప్పాడ శివ, నిమ్మకాయల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



ఆనందపురం భాజపా కార్యాలయంలో..

### అ వీ ఇ వీ

● **టీడీఆర్‌ల జారీకి వినతి**

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: సింహాచలం బీఆర్‌టీఎస్ కారిడార్ నిర్మాణంలో ఇళ్లు, స్థలాలు కోల్పోయిన 65 మంది బాధితులకు టీడీఆర్‌లు జారీ చేయాలని 98వ వార్డు కార్పొరేటర్, స్థాయి సంఘ సభ్యుడు పి.వి.నరసింహం జీవీఎంసీ కమిషనర్ సంపత్‌కుమార్‌ను కోరారు. అలాగే గత ఏడాది నవంబరులో జారీ చేసిన టీడీఆర్‌లు విక్రయించుకునే ఐచ్ఛికాన్ని ఆన్‌లైన్‌లో ఇంకా అందుబాటులోకి తీసుకురాకపోవడం వల్ల బాధితులు ఇబ్బంది పడుతున్నారని కమిషనర్‌కు వివరించారు.

ఎండాడ, న్యూస్‌టుడే: రుషికొండ బీచ్‌లో సందర్శకుల ప్రాణాలు కాపాడుతున్న బీచ్ లైఫ్ గార్డులు, పారిశుద్ధ్య సిబ్బంది సమస్యలు తక్షణమే పరిష్కరించాలని 8వ వార్డు కార్పొరేటర్ లొడగల అప్పారావు కోరారు. ఈ మేరకు బుధవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్‌కు విన్నవించారు.

● **పాలకవర్గ తీర్మానాలు అమలు చేయాలి**

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం దేవస్థానం పాలకమండలి గతంలో ఆమోదించిన పలు తీర్మానాలను అమలు చేయాలని మాజీ ట్రస్టీ గంట్ల శ్రీనుబాబు ఈవో వి.త్రినాథరావును కోరారు. ఈ మేరకు బుధవారం సింహగిరిపై ఈవోకు వినతిపత్రం అందజేశారు. సింహగిరిపై తిరుమాడవీధులు, వరాహ పుష్కరిణి మెట్ల నిర్మాణం, పైడితల్లి అమ్మవారి ఆలయం అభివృద్ధి, శ్రీనివాసనగర్‌లో కల్యాణ మండపాలు, తదితర పనులు వేగంగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

● **27న ఉచిత మెగా వైద్య శిబిరం**

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి కీలిన్‌పేట సెయింట్ పీటర్ చర్చి ప్రాంగణం వద్ద ఈనెల 27వ తేదీన అనిల్ నీరుకొండ ఆసుపత్రి వైద్యులతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఆ రోజు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట మధ్య శిబిరం జరుగుతుంది. రోగులకు బీపీ, సుగర్, ఈసీజీ వంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా అందిస్తారు. భీమిలి పరిసర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యశిబిరం నిర్వాహకుడు కె.సురేష్‌బాబు కోరారు.

● **భీమిలి ఏసీపీకి ఏలూరు బదిలీ**

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి జోన్ టౌన్‌ప్లానింగ్ విభాగంలోని సహాయ సిటీ ప్లానర్(ఏసీపీ) డి.శ్రీనివాసరావుకు ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు బదిలీ అయింది. ఈయన ఇక్కడ ఏడాదిన్నరగా పనిచేస్తున్నారు. ఈమేరకు రాష్ట్ర టౌన్, కంట్రీప్లానింగ్ డైరెక్టర్ ఆర్.జె.విద్యుల్లత ఆదేశాలు జారీ చేశారు. కాగా భీమిలి జోన్‌కు జోన్-2 (మధురవాడ) ఏసీపీ శాస్త్రిసబ్బాన్‌ను ఇన్‌ఛార్జిగా నియమించారు.

## అభివృద్ధి, సంక్షేమానికి కూటమి పెద్దపీట

మధురవాడ, న్యూస్‌టుడే: ప్రజలకు అన్ని విధాలా మేలు చేసేందుకు కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని ఏడో వార్డు జనసేన అధ్యక్షుడు నాగోతి నర్సింహనాయుడు అన్నారు. 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా బుధవారం స్వతంత్రనగర్, శ్రీనివాసనగర్ కాలనీల్లో ఇంటింటికీ తిరిగి ప్రజలకు కరపత్రాలు అందించారు. సమస్యలు పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వంలోని నాయకులంతా ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటామని నివాసితులకు వివరించారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పనులు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇల్లపు వెంకటేష్, సంకత్తుల సతీష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మధురవాడ, న్యూస్‌టుడే: వంద రోజుల మెరుగైన పాలనతో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎంతో దగ్గరైందని తెదేపా రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పిళ్లా వెంకట్రావు అన్నారు. వార్డు కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ సూచన మేరకు బుధవారం తెదేపా నాయకులు ఏడోవార్డు స్వతంత్రనగర్‌లో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు వివరించి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వ కరపత్రాలను వారికి అందించారు. వార్డు కార్యదర్శి కానూరి అచ్యుతరావు, తెలుగుయువత అధ్యక్షుడు మామిడి దుర్గారావు, ఎం.కుమార్, వి.బండయ్య, శ్రీను, రాజు, గణపతి, ఈరోతి అప్పారావు, పోతిన తదితరులు పాల్గొన్నారు.

కె.నగరపాలెం (గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: జీవీఎంసీ నాల్గోవార్డు కె.నగరపాలెం సచివాలయం-2 ఆవరణలోనూ ఈ కార్యక్రమం బుధవారం జరిగింది. భీమిలి జోనల్ కమిషనర్ పి.ప్రేమ ప్రసన్నవాణి హాజరై వంద రోజుల కూటమి ప్రభుత్వ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. యూనిట్ ఏడీఈ సంతోష్, ఏఈ సుమన్, ఏసీపీ శ్రీనివాస్, తెదేపా నాయకులు పోతిన అప్పలరాజు, పోతిన సాంబ, తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాసనగర్ కాలనీలో..



మధురవాడ స్వతంత్రనగర్‌లో..

## జీవవైవిధ్య కేంద్రంలో స్వచ్ఛభారత్

పీఎంపాలెం, న్యూస్‌టుడే: మానవాళితో పాటు వన్యప్రాణుల మనుగడ కోసం అటవీప్రాంతాల్లో సైతం పరిశుభ్రతా కార్యక్రమాలు విరివిగా నిర్వహించాలని జిల్లా అటవీశాఖాధికారి ధర్మరక్షిత్ అన్నారు. పీఎంపాలెం జీవ వైవిధ్య కేంద్రం(బయోడైవర్సిటీ సెంటర్)లో బుధవారం అటవీశాఖ అధికారులు 'స్వచ్ఛభారత్' కార్యక్రమంలో పాల్గొన్నారు. విశాలాక్షి నగర్, కంబాలకొండ అటవీ ప్రదేశాల్లో సైతం వ్యర్థాలు తొలగించి శుభ్రత చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వచ్ఛత ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందని, పరిశుభ్రమైన భారతావని ఆవిష్కరణకు కృషి చేయాలన్నారు. అటవీ పర్యాటక ప్రాంతాల్లో వ్యర్థాలను, ముఖ్యంగా ప్లాస్టిక్‌ని ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రేంజ్ అధికారి రామ్‌నరేష్, డిప్యూటీ రేంజ్ అధికారి కోటేశ్వరరావు, రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న డీఎఫ్‌వో ధర్మరక్షిత్ తదితరులు

## మొక్కలు పెంచితేనే మానవాళికి మనుగడ

కొమ్మాది, న్యూస్‌టుడే: మానవాళి మనుగడ మొక్కల పెంపకంపైనే ఆధారపడి ఉందని భారతీయ మత్స్య పరిశోధనా సంస్థ కార్యాలయ ముఖ్య అధ్యక్షులు డి.బామిరెడ్డి తెలిపారు. చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో ఫిషరీ సర్వే ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఐ) సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల ప్రాంగణంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 'అమ్మ పేరుతో ఒక్క మొక్క' అనే నినాదంతో మొక్కలు నాటి విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. విజేతలకు అక్టోబరు 1వ తేదీన స్వచ్ఛతా హి సేవా ముగింపులో బహుమతులు ప్రదానం చేయనున్నామని తెలిపారు. అనంతరం సంస్థ తరపున చెత్త నిర్వహణ నిమిత్తం చెత్త డబ్బాలు అందించారు. ఈ కార్యక్రమంలో భారతీయ మత్స్య పరిశోధన సంస్థ అధికారులు, సిబ్బందితో పాటు ప్రధానోపాధ్యాయులు ఎన్.ఎస్.వి.ఎస్.సోమయాజులు తదితరులు పాల్గొన్నారు.



చంద్రంపాలెం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటుతున్న అధికారులు, విద్యార్థులు

## ముగిసిన ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: విశాఖ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చిట్టివలస జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం వేదికగా నిర్వహిస్తున్న మండల స్థాయి పాఠశాల క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. ఈ పోటీలు అండర్-17, అండర్-14 విభాగాల్లో బాలురు, బాలికలకు వేర్వేరుగా జరిగాయి. బాలికల విభాగంలో భీమిలి గురుకుల పాఠశాల, కొత్త మూలకుద్దు కేథరిన్ పాఠశాల (వాలీబాల్), చిట్టివలస జడ్పీ ఉన్నత పాఠశాల, మంగమారిపేట జడ్పీ ఉన్నత పాఠశాల (కబడ్డీ), భీమిలి గురుకుల పాఠశాల జట్లు (ఖోఖో), భీమిలి జ్యోతిబాపులే పాఠశాల, భీమిలి గురుకుల పాఠశాల (బ్యాడ్మింటన్), చెస్‌లో ఎస్.పావని, ఎ.దేవయాని, యోగాలో సీహెచ్.నిహారిక, డి.జాహ్నవిలు విజయం సాధించారు. బాలుర విభాగంలో చిట్టివలస జడ్పీ ఉన్నత పాఠశాల, కేథరిన్ పాఠశాల (వాలీబాల్), మజ్జివలస జడ్పీ ఉన్నత పాఠశాల(కబడ్డీ), భీమిలి ఎన్ఎస్ఈబీపీ పాఠశాల జట్లు (ఖోఖో), చెస్‌లో విజయ్, బి.సత్యానంద్, యోగాలో కె.రోహిత్, పి.హర్షలు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఎంఈవో శివరాణి, ఎంఈవో-2 జయప్రద, పాఠశాల కాంప్లెక్స్ ఛైర్మన్ పి.మురళీమోహనరావు, ఎస్‌జీఎఫ్ కన్వీనరు చిల్ల వెంకటరెడ్డి పాల్గొన్నారు.



వాలీబాల్ ఫైనల్ పోటీలో తలపడుతున్న జట్లు

## ఫార్మాసిస్టుల దినోత్సవం

తగరపువలస, న్యూస్‌టుడే: తగరపువలస అవంతి ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ ఫార్మాసిస్టుల దినోత్సవం నిర్వహించారు. అవంతి విద్యాసంస్థల ఛైర్మన్, మాజీమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజ స్థాపనకు ఫార్మాసిస్టులు నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ ఎంపీఎస్ నందీశ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

మధురవాడ, న్యూస్‌టుడే: మధురవాడ ఉప విద్యుత్తు కేంద్రం పరిధిలో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు చంద్రంపాలెం, మధురవాడ ప్రధాన రోడ్డు, దుర్గానగర్-1, 2, కృష్ణానగర్, పోర్టుకాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ పి.శ్రీనివాసరావు, ఏఈ అల్లు శైలజ తెలిపారు.

## న్యాయం కోసం వివాహిత నిరసన

తాటితూరు(తగరపువలస), న్యూస్‌టుడే: తనకు న్యాయం చేయాలని కోరుతూ కాపరపు స్వాతి (24) అనే వివాహిత భీమిలి మండలం తగరపువలస సమీప తాటితూరు గ్రామంలోని మెట్టినింటి ముందు బైఠాయించి బుధవారం నిరసన చేపట్టింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా.. తాటితూరు ఉండభట్లవారి కళ్లాలకు చెందిన మోహనరావు, గిరిజాదేవిల కుమారుడు భాస్కరరావు(సాఫ్ట్‌వేర్ ఉద్యోగి)తో స్వాతికి నాలుగేళ్ల కిందట వివాహమైంది. ఆ తర్వాత మనస్పర్థల కారణంగా ఇరువర్గాల మధ్య గొడవలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో స్వాతి తాటితూరులో నివాసం ఉండగా; అత్త, మామ, భర్త భీమిలిలోని ఓ అద్దె ఇంట్లో ఉంటున్నారు. ఇటీవల స్వాతి విజయనగరంలోని పుట్టింటికి వెళ్లింది. విషయం తెలుసుకున్న అత్తమామలు తాటితూరులో ఆమె ఉండే ఇంటి తాళం విరగ్గొట్టి ఇక్కడికి వచ్చేశారు. కోడలు తిరిగి ఇంటికి చేరుకోగా ఆమెను లోపలికి రానివ్వలేదు. ఈ నేపథ్యంలో తనకు న్యాయం చేయాలంటూ ఆమె బుధవారం ఉదయం పది గంటల నుంచి ఆ ఇంటి ముందు బైఠాయించింది. సమాచారం అందుకున్న భీమిలి పోలీసులు ఇరువర్గాలకు సర్దిచెప్పడంతో మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఆమె నిరసన విరమించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు సీఐ పేర్కొన్నారు.

## 27 నుంచి రాష్ట్ర స్థాయి టీటీ పోటీలు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: ఈనెల 27 నుంచి గీతం డీమ్డ్ వర్సిటీలో రాష్ట్ర స్థాయి టేబుల్‌టెన్నిస్ ర్యాంకింగ్ పోటీలను నిర్వహించనున్నారు. ఈ మేరకు పోటీల గోడపత్రికలను బుధవారం ఎల్ఐసీ సీనియర్ డివిజనల్ మేనేజరు శారదాప్రసాద్ ఆవిష్కరించారు.

### ఏపీఈపీడీసీఎల్ ఏఈ బాధ్యతల స్వీకరణ

మధురవాడ, న్యూస్‌టుడే: మధురవాడ ఉప విద్యుత్తు కేంద్రం సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా అల్లు శైలజ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నగరంలోని సూపరింటెండెంట్ ప్రధాన కార్యాలయం నుంచి ఆమె ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇంత వరకు పని చేసిన ఏఈ ఎస్.వి.ఎస్.రామమూర్తి సిరిపురం బదిలీపై వెళ్లారు.

### అమ్మవారికి ప్రత్యేక అలంకరణ

చిప్పాడ(తగరపువలస), న్యూస్‌టుడే: భీమిలి మండలం చిప్పాడ సుత్తమ్మతల్లిని తులసీ దళాలతో బుధవారం అలంకరించారు. కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా ప్రసిద్ధి పొందిన అమ్మవారిని పలువురు దర్శించుకుని పూజలు చేశారు.

తులసీ దళాలతో సుత్తమ్మతల్లి →



### విద్యార్థులకు చెకుముకి పరీక్ష


పద్మనాభం, న్యూస్‌టుడే: రేవిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి విజ్ఞాన పరీక్ష బుధవారం నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న 102 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి ఇలాంటి పరీక్షలు దోహదపడతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.శంకరరావు పేర్కొన్నారు.



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

### ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన ర్యాలీ

పద్మనాభం, న్యూస్‌టుడే: జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు ఛైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో పద్మనాభం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం హెచ్.ఐ.వి, ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సి.ఎల్.డబ్ల్యూ. ఎం.జ్యోతి.. హెచ్.ఐ.వి, ఎయిడ్స్‌పై, అంటువ్యాధుల గురించి 'మీకు తెలుసా' కార్యక్రమం పేరిట ఈ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎ.బాలామణి, ఎ.ఎన్.ఎం భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్లు లక్ష్మి, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, సిబ్బంది

## ప్రకృతి వ్యవసాయంతో సత్ఫలితాలు



రైతులతో కలిసి వరి పొలం పరిశీలిస్తున్న దృశ్యం

ఆనందపురం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలని జిల్లా ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆశాదేవి రైతులను కోరారు. బుధవారం బోని, చందక గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు వరిపొలాలను పరిశీలించారు. సుడిదోమ, పొడ తెగుల నివారణకు రైతుల సమక్షంలో తూటికాడ, శొంఠి కషాయాల తయారీ విధానాన్ని రైతు భరోసా కేంద్రం వద్ద చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో భీమిలి సహాయ సంచాలకులు బి.విజయప్రసాద్, జిల్లా ఉద్యానాధికారి కె.సత్యనారాయణ రెడ్డి, ఏవో సంధ్యారత్నప్రభ పాల్గొన్నారు.

### రెడ్డిపల్లి, పొట్నూరు గ్రామాల్లో..

పద్మనాభం, న్యూస్‌టుడే: మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రెడ్డిపల్లి, పొట్నూరు గ్రామాల్లోనూ ఈ కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి ఎం.వి.ఎస్.చలం మాట్లాడుతూ కలుపు నివారణ, ఎరువుల వినియోగం, పురుగు మందుల వాడకం, ఈ పంట నమోదు, పంటల బీమా తదితర అంశాలపై రైతులకు వివరించారు. వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు మాట్లాడుతూ ఆయా శాఖల ద్వారా రైతులకు అందిస్తున్న సబ్సిడీ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప ఎంపీపీ ఈర్ల రాజేశ్వరి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు, స్థానిక నాయకులు ఎస్.ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయాధికారి చలం



మాట్లాడుతున్న వ్యవసాయశాఖ ఏడీ విజయప్రసాద్

తగరపువలస, గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: భీమిలి మండలం తాటితూరు, మజ్జివలస గ్రామాల్లోనూ ఈ కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయశాఖ భీమిలి డివిజన్ సహాయ సంచాలకులు బి.విజయప్రసాద్, పరిశోధనా కేంద్రం ఏడీ చదువుల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వరిలో అధిక దిగుబడులు ఎలా సాధించాలో వివరించారు. పశు సంవర్ధకశాఖ భీమిలి డివిజన్ సహాయ సంచాలకులు వెంకటరమణ మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులకు వివరించారు. మండల వ్యవసాయశాఖాధికారిణి శివకోమలి, మండల పశువైద్యాధికారి డాక్టర్ క్రాంతికిరణ్, ఉద్యానవనశాఖాధికారిణి స్వాతి, తదితరులు పాల్గొన్నారు.


## ఫ్రీహోల్డ్ భూములపై విచారణ

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: భీమిలి మండలంలో ఫ్రీహోల్డు (అసైన్డ్ భూముల విక్రయ హక్కు) భూములకు సంబంధించిన వ్యవహారంపై నియమించిన బృందాలు ఆయా రెవెన్యూ గ్రామాల్లో రెండ్రోజులుగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా అన్నవరం చిప్పాడ, తాళ్లవలస, నిడిగట్టు, జెవీఅగ్రహారం, తదితర గ్రామాల్లో బుధవారం పర్యటించాయి. ఫ్రీహోల్డ్, ల్యాండ్ పూలింగు భూములను పరిశీలించి ఆయా వివరాలను నివేదికల్లో పొందుపరుస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో జారీ చేసిన నిరభ్యంతర పత్రాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. 52.51 ఎకరాల మేర ఫ్రీహోల్డు భూములు, 146.54 ఎకరాల ల్యాండ్ పూలింగు భూములకు సంబంధించి మండలంలో విచారణ జరుగుతోంది.

## యువకుడి అదృశ్యం

పీఎంపాలెం, న్యూస్‌టుడే: యువకుడి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు సీఐ జి.బాలకృష్ణ తెలిపారు. ఆ వివరాలిలా..మారికవలస రాజీవ్‌గృహకల్ప కాలనీకి చెందిన ఎ.పృధ్వీరాజ్(19) కూలి పనులు చేస్తున్నాడు. ఈనెల 24వ తేదీన బయటకు వెళ్తున్నానని తల్లికి చెప్పి తిరిగి ఇంటికి చేరుకోలేదు. పలుచోట్ల గాలించినా అతని ఆచూకీ లభించలేదు. తల్లి శాంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

## వృద్ధుడి ఆత్మహత్య



అప్పారావు (పాతచిత్రం)

పీఎంపాలెం, న్యూస్‌టుడే: మధురవాడలో చెట్టుకు ఉరేసుకుని వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు సీఐ జి.బాలకృష్ణ తెలిపారు. ఆ వివరాలిలా...మధురవాడ వాంబే కాలనీలో కొట్యాడ అప్పారావు(62).. భార్య ఈశ్వరమ్మతో కలిసి నివసిస్తున్నాడు. అతను సెలూన్‌లో పని చేస్తుండగా, భార్య ప్రైవేటు పాఠశాలలో ఆయాగా విధులు నిర్వహిస్తోంది. ఈనెల 24వ తేదీ రాత్రి అప్పారావు మద్యం తాగి ఇంటికి రావడంతో భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. దీంతో మనస్తాపానికి గురై అతడు ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు. కాసేపటి తర్వాత అతడే ఇంటికి వస్తాడని భార్య నిద్రలోకి జారుకుంది. బుధవారం ఉదయం నిద్ర లేచి కుళాయి నీరు పట్టుకునేందుకు బయటకు రాగా..తమ బ్లాక్ సమీప చెట్టుకు ఉరేసుకుని అప్పారావు విగతజీవిగా కనిపించాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

(c) eenadu

# విశాఖ తూర్పు

## ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి శత జయంతి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి శత జయంతి కార్యక్రమం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో తత్వశాస్త్ర విభాగంలో జరిగింది. కార్యక్రమంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య పి.జార్జివిక్టర్ పాల్గొని ప్రసంగించారు. ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ.నరసింహారావు మాట్లాడుతూ.. ఆంధ్రవిశ్వవిద్యాలయానికి వన్నె తెచ్చిన కొద్దిమందిలో ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి ఒకరన్నారు. తత్వశాస్త్ర విభాగాధిపతి ఆచార్య వానపల్లి వెంకటరావు, వై.వి.సత్యనారాయణ, ఎం.వి.కృష్ణయ్య, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, ఎంవీపీకాలనీ

సమస్య: ఎంవీపీకాలనీ సెక్టారు-9 ప్రధాన రహదారిలో తాగునీరు లీకేజీ అవుతోంది.

– స్థానికులు

సమాధానం: సిబ్బందిని నియమించి, పైపు లైన్ మరమ్మతులు చేపడతాం.

– శంకర్, వర్క్ ఇన్‌స్పెక్టర్

సమస్య: ఎంవీపీకాలనీ సెక్టారు-6 రిలయన్స్ ఫ్రెష్ వెనుక వీధిలో 61 పోల్ వద్ద వీధి దీపం వెలగడం లేదు.

– కామేశ్వరరావు

సమాధానం: పరిశీలించి పాడైన దీపాలను మారుస్తాం.

– విక్రాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్

మేమున్నాం.. మీకు తోడుగా 10 AM - 1 PM
ఎంవీపీకాలనీ 80085 74768 మద్దిలపాలెం 99121 20229

## కొండవాలుకు మంచి రోజులు


కొండవాలులో ప్రమాదకరంగా మారిన ఇళ్లు

న్యూస్‌టుడే, ఎంవీపీకాలనీ

గత ఐదేళ్ల పాలనలో నిర్లక్ష్యానికి గురైన కొండవాలు ప్రాంతానికి మంచి రోజులు రానున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తూర్పు నియోజకవర్గంలోని ఉన్న కొండవాలు ప్రాంతాల్లో నివాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొండచరియలు విరిగిపడటంతో పాటు రహదారులు ఛిద్రంగా మారటం, రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడటం, రక్షణ గోడలు శిథిలావస్థకు చేరుకోవటం వంటివి చోటు చేసుకోవటంతో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రత్యేక శ్రద్ధతో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.25 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేయించారు.

### ఐదువార్డుల్లో విస్తరించిన కొండవాలు...

తూర్పు నియోజకవర్గ పరిధిలో సింహాచలం దేవస్థానానికి చెందిన కొండ ప్రాంతం 13, 12, 11, 9, 15 వార్డుల్లో లక్ష్మీనరసింహనగర్, కొత్త వెంకోజీపాలెం, దుర్గానగర్, ఆదర్శనగర్, బిలాల్‌కాలనీ, హిల్‌వ్యూ ఏరియాలు కొత్త వెంకోజీపాలెం నుంచి హెచ్‌బీకాలనీ వరకు విస్తరించాయి. ఇక హనుమంతువాక నుంచి దయాల్‌నగర్ వరకు విజయదుర్గకాలనీ, క్రాంతినగర్, సంజయ్‌గాంధీకాలనీ, వినాయకనగర్, సింహగిరికాలనీ, ప్రశాంతినగర్, పెదగదిలి, చినగదిలి ప్రాంతాల్లో 35 నుంచి 40వేల కుటుంబాలు నివాసముంటున్నాయి.

★ నివాసాలు పెరగటంతో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం సంతరించుకుంది. కొండవాలులో పైపైన ఇళ్లను నిర్మించుకోవటంతో మెట్లు, రోడ్డు మార్గాలను సైతం నిర్మించి, మట్టిచెరియలు విరిగి పడకుండా రక్షణ గోడలు, తాగునీటి సదుపాయం వంటివి కల్పించారు. ఒకటి కంటే ఎక్కువ రోజులు పాటు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిస్తే చాలు అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. గత వైకాపా పాలనలో కొండవాలులో అభివృద్ధికి ఎలాంటి నిధులు ఖర్చు చేయకపోవటంతో మట్టిచెరియలు వర్షానికి బాగా నానిపోయి జారిపోవటంతో కొండ చెరియలు, బండరాళ్లు విరిగిపడుతున్నాయి. మెట్ల మార్గాలు పాడైపోవటం ఇళ్లకు రక్షణగా కట్టిన గోడలు సైతం విరిగిపడుతున్నాయి.

★ ఇటీవల కురిసిన భారీ వర్షాలతో స్థానికుల సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఇంజినీరింగ్ అధికారులతో అంచనాలను రూపొందించి, నివేదికను సిద్ధం చేశారు.

### ఎమ్మెల్యే చొరవతో సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు

★ 9, 10, 12, 13 వార్డుల్లో డ్రైనేజీలు, రహదారులు, మెట్ల మార్గం వంటి వాటి కోసం 34 పనుల పేరిట రూ.12 కోట్లతో ప్రతిపాదించారు. ఇలా అన్ని వార్డుల్లోను మొత్తం రూ.25 కోట్లతో ఇంజినీరింగ్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయగా, వాటిని ఎమ్మెల్యే వెలగపూడి ప్రత్యేక శ్రద్ధతో జీవీఎంసీ కమిషనర్ ముందు ఉంచారు. స్థాయి సంఘం సమావేశంలో స్థాయి టీని, కమిషనర్ కొన్ని అంశాలను ఆమోదించనున్నారు.


వర్షాలకు పాడైన మెట్ల మార్గం

★ జోన్-3 పరిధిలోని 15వ వార్డులో వెంకోజీపాలెం కొండవాలు ప్రాంతాల్లో రూ.6 కోట్లతో సీసీ రహదారులు, రూ.4 కోట్లతో రక్షణ గోడలకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. జోన్-2 పరిధిలో 9, 10, 12 వార్డుల్లో దీనదయాల్ పురం, టీటీఆర్.నగర్, బీఎస్ఆర్ నగర్ వంటి కొండవాలులో ఇటీ తరహాలో మౌలిక సదుపాయాలకు మొత్తం 16 పనులకు రూ.6 కోట్ల మేర ప్రతిపాదనలు చేశారు.

### జీవీఎంసీ కమిషనర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు



కొండవాలు ప్రాంతాల్లో సమస్యలను జీవీఎంసీ కమిషనర్ దృష్టికి తీసుకురాగా, ఆయన స్పందించిన తీరుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నిధుల లేమితో సదుపాయాలు లేక కొండవాలు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు స్వయంగా పరిశీలించిన తర్వాత అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికను సిద్ధం చేయటం జరిగింది. రూ.25 కోట్లతో ప్రతిపాదనలు చేయగా, నిధులు మంజూరుకాగానే పనులు ప్రారంభిస్తాం.

– వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్యే

## స్వచ్ఛ ప్రాంగణాలుగా తీర్చిదిద్దండి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ప్రతి విద్యాలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలను అమలు చేసి వాటిని స్వచ్ఛ క్యాంపస్‌లుగా తీర్చిదిద్దడానికి జాతీయ సేవా పథకం యూనిట్లు కృషి చేయాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు అన్నారు. ఏయూ జాతీయ సేవా పథకం సెమినార్ హాల్లో గత రెండు రోజులుగా జరుగుతున్న 'జాతీయ సేవా పథకం - స్వచ్ఛ భారత్ - గాంధీజీ' శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతీ కళాశాల ప్లాస్టిక్ రహిత కళాశాలగా మార్చాలన్నారు. జాతీయ సేవా పథకం ప్రోగ్రాం సమన్వయకర్త డాక్టర్ ఎస్.హరనాథ్, మిజోరాం యూనివర్సిటీ ప్రొఫెసర్ కొట్టు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు

## వైభవంగా అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి నిత్య కల్యాణోత్సవం బుధవారం సింహగిరిపై కనులపండువగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదిపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళ వాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయోత్సవాన్ని కమనీయంగా జరిపించారు. భక్తులు పాల్గొని స్వామిని సేవించారు. అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి కల్యాణ తలంబ్రాలు అందజేశారు.


ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు

### ■ రేపటి నుంచి ఆటల పోటీలు

ఆరిలోవ, న్యూస్‌టుడే: పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) వారి ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గ పరిధి అండర్ 14, అండర్ 17 బాల బాలికలకు సెప్టెంబరు 27 నుంచి తొటగరువు ఉన్నత పాఠశాల మైదానంలో ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు పాఠశాల వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. నియోజకవర్గ పరిధిలోని వ్యాయామ ఉపాధ్యాయులందరూ క్రీడాకారులైన విద్యార్థులను శుక్రవారం ఉదయం 8.30 గంటలకు క్రీడా మైదానానికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

### ■ మహాధర్నా విజయవంతానికి పిలుపు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, కనీస వేతనం 25 వేలు చేయాలని డిమాండ్లతో ఈనెల 30న జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిర్వహించనున్న మహాధర్నా విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి ఆర్కేఎస్‌వీ కుమార్ డిమాండ్ చేశారు. జూపార్కు, గేటు వద్ద బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. కార్మికులంతా ఈ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో నరేంద్రకుమార్, రమణ తదితరులు పాల్గొన్నారు.

### ■ రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఆరిలోవ, న్యూస్‌టుడే: మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు జోన్ 3 ఇ.ఇ. ఆపరేషన్స్, పోలాకి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ముడసర్లోవ, గోల్ఫ్‌కోర్ట్, శ్రీకృష్ణాపురం, రామకృష్ణాపురం, ఎస్‌ఎస్‌ఎన్.నగర్, కామాక్షినగర్, సీఐటీ ఆఫీస్, జీఎస్ఎస్‌‌ఆర్‌ఎం బ్లాక్స్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు.

### ■ పైపులైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే: 18వ వార్డు పరిధిలో ఎంవీపీకాలనీ సెక్టారు-6లో అంజయ్యనగర్ వద్ద తాగునీటి పైపులైన్ పనులకు తెదేపా కార్పొరేటర్ మంగేపల్లి శంకుస్థాపన చేశారు. బుధవారం ఉదయం అంజయ్యనగర్ గెడ్డ వద్ద జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ పైపులైన్లను అనుసంధానం చేయటం వల్ల స్థానికుల తాగునీటి ఇబ్బందులు ఉండవన్నారు. నాయకులు పోలారావు, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

### ■ 27 నుంచి రాష్ట్ర స్థాయి టీటీ పోటీలు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: ఈనెల 27 నుంచి గీతం డీమ్డ్ వర్సిటీలో రాష్ట్ర స్థాయి టేబుల్‌టెన్నిస్ ర్యాంకింగ్ పోటీలను నిర్వహించనున్నారు. ఈ మేరకు పోటీల గోడపత్రికలను బుధవారం ఎల్ఐసీ సీనియర్ డివిజనల్ మేనేజరు శారదాప్రసాద్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంస్థ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి జి.వరప్రసాద్, సేల్స్ మేనేజరు ఎన్.జి.రవికిరణ్, స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డు సభ్యులు డాక్టర్ డి.వి.ఎస్.వి.శర్మ తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతో మానసిక ఆరోగ్యం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: పోషకాహారంతో మానసికంగా ఆరోగ్యంగా ఉండగలమని ఆంధ్ర విశ్వవిద్యాలయ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వి.ఆర్.రాజు తెలిపారు. ఏయూ ఫుడ్ న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్ విభాగంలో బుధవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గోవిందు విటమిన్ లోపాల వల్ల వచ్చే వ్యాధుల గురించి వివరించారు. శిబిరాల డైరెక్టర్ లీలా రాణి, విభాగాధిపతి డాక్టర్ వి.లక్ష్మి, ఆచార్య పద్మశ్య, డాక్టర్ ఎం.రాజేశ్వరి, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వి.ఆర్.రాజును సత్కరిస్తున్న దృశ్యం

## అంతర్రాష్ట్ర నేరస్తుడి అరెస్టు

400 గ్రాముల బంగారు ఆభరణాలు రికవరీ

రాజమహేంద్రవరం నేరవార్తలు: ఒకటి కాదు.. రెండుకాదు.. ఏకంగా 44 కేసుల్లో నిందితుడు.. 14 కేసుల్లో జైలుకు వెళ్లాడు. ఈ ఏడాది ఏప్రిల్‌లో జైలు నుంచి విడుదలయ్యాడు. గత నెలలో భారీ చోరీకి తిరిగి పోలీసులకు చిక్కిన అంతర్రాష్ట్ర నేరస్తుడ్ని తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు పోలీసులు అరెస్టు చేశారు. ఎస్పీ డి.నరసింహకిశోర్ రాజమహేంద్రవరం మహిళా పోలీస్‌స్టేషన్‌లో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. కాకినాడ జిల్లా జగన్నాథపురం ఏటిమొగ్గ చెందిన పాలెపు రవికిశోర్ అలియాస్ వీరబాబు రాజమహేంద్రవరం ఏవీఏ రోడ్డులోని కోటిబాస్కర్ల మ్మనగర్‌లో నివాసముంటున్నాడు. పశ్చిమగోదావరి జిల్లా పరిధిలో 22, విశాఖ పరిధిలో 16, తూర్పుగోదావరిలో 2, శ్రీకాకుళంలో 2, విజయనగరంలో ఒకటి, అనకాపల్లిలో ఒకటి మొత్తం 44 చోరీ కేసుల్లో నేరస్థుడు. గతనెల 26 రాత్రి కొవ్వూరు పట్టణంలోని ఐసీఐసీఐ బ్యాంకు వీధిలో మహమ్మద్ మహారాజ్ అపార్టుమెంట్‌లోని కట్టా ఉషశ్రీ ఫ్లాటులోకి చొరబడి సుమారు 400 గ్రాముల బంగారు ఆభరణాలు, ద్విచక్రవాహనం చోరీ చేశాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన సీఐలు పి.విశ్వం, కె.విజయ్‌బాబు, ఎస్సైలు పి.రవీంద్రబాబు, కె.జగన్మోహనరావు రెండు బృందాలుగా కేసు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఇటీవల కొవ్వూరు పట్టణంలోని నిడదవోలు బస్టాపులో నిందితుడు వీరబాబు, అతడికి సహకరించిన లంకలపల్లి నాగరాజును అరెస్టు చేశారు. చోరీ సొత్తును భీమవరంలోని ఓ ప్రైవేటు ఫైనాన్స్ సంస నుంచి రికవరీ చేశారు. వీరబాబు చోరీ చేసిన రూ.15.30 లక్షల విలువజేసే 400 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు ద్విచక్రవాహనాన్ని రికవరీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. రెండో నిందితుడైన నాగరాజు భీమవరం పట్టణంలోని పాలువాదాల వీధిలో నివాసముంటూ భీమవరం స్టేషన్ పరిధిలో క్రికెట్ బెట్టింగ్, పాలకోడేరు స్టేషన్ పరిధిలో హత్యాయత్నం కేసుల్లో జైలుశిక్ష అనుభవించి గత ఏప్రిల్ నెలలో విడుదలయ్యాడన్నారు. కేసుల్లో ప్రతిభ చూపిన పలువురు సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.

## సిద్ధాంత కర్త దీన్‌దయాళ్‌కు నివాళులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: బాసన్నిపేకాలనీ భాజపా కార్యాలయంలో బుధవారం ఉదయం పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీన్‌దయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భాజపా సీనియర్ నాయకులు టి.సుబ్బరామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు ధనేశ్వరరావు, దిలీప్‌వర్మ, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమ్మడి సుజాత రాజ్, జగదీశ్వర్, షేక్ బాషా, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


దీన్‌దయాళ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భాజపా నాయకులు

## ముఖ్యప్రణాళిక అధికారిగా శిల్పా బాధ్యతల స్వీకరణ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఇటీవల సాధారణ బదిలీల్లో వి.ఎం.ఆర్.డి.ఎ ముఖ్యప్రణాళిక అధికారి (సి.పి.యు)గా వి.శిల్పా నియమితులు కాగా.. బుధవారం ఉదయం ఆమె బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆమె వీకేపీసీపీఐఆర్ సంస్థలో జేడీగా విధులు నిర్వహించారు. ఆమెను వి.ఎం.ఆర్.డి.ఎ లో ముఖ్యప్రణాళిక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీచేసింది.



ఆటోమోటివ్, (మద్దిలపాలెం), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం వందరోజుల్లో చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా బుధవారం 22వ వార్డులో కూటమి నాయకులు ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. నాయకులు పెసల శ్రీను, మళ్ల రవి, కనకమహాలక్ష్మి, కొండమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పెదవాల్తేరు

## వందరోజుల పాలనపై ప్రచారం

గాంధీ సెంటర్ వద్ద జోన్-1 కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన్నరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. తెదేపా నాయకులు రాజ్యలక్ష్మి, గోవిందరెడ్డి, కంబాపు శివారెడ్డి, సి.హెచ్.జ్యోతి, కాకి శివారెడ్డి అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: తొమ్మిదోవార్డు పరిధిలోని ప్రశాంతినగర్, సింహగిరి కాలనీల్లో వార్డు ఇన్‌ఛార్జి బుమూరి గోవింద్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం వచ్చిన తరువాత చేసిన మంచి కార్యక్రమాలను వివరించారు. గెద్దవలస వెంకటరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలు పంచిపెడుతున్న తెదేపా నాయకులు


12వ వార్డు పరిధి పెదగదిలి ప్రాంతంలో ప్రచారం చేస్తున్న కూటమి పార్టీల నాయకులు

ఆరిలోవ, న్యూస్‌టుడే: 12వ వార్డు పరిధి సింహగిరికాలనీ, వినాయకనగర్, పెదగదిలి శివాలయం వీధి ఎన్నీకాలనీ, 13వ వార్డు పరిధి కామాక్షినగర్, పైనాపిల్‌కాలనీ, హుడ్‌హుడ్ కాలనీ తదితర ప్రాంతాల్లో కూటమి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.

## అవగాహన ఒప్పందం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో డీన్ వాన్ లీవన్ సెంటర్ ఫర్ పీస్ స్టడీస్ ఏర్పాటు కానుంది. అమెరికాకు చెందిన ఈ సంస్థతో ఏయూలో బుధవారం అవగాహన ఒప్పందం జరిగింది. ఒప్పంద పత్రాలపై ఏయూ వీసీ ఆచార్య జి.శశిభూషణరావు సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు, ఈక్వ్యాపీస్ సంస్థ డైరెక్టర్ మాట్ ఫిరెల్‌స్టీన్ సంతకాలు చేశారు. ఈ కేంద్రంలో ఎమోషనల్ ఇంటిలిజెన్స్, యాంగర్ మేనేజ్‌మెంట్, పీస్ కమ్యూనికేషన్ అంశాలపై నూతన కోర్సులు నేర్పిస్తారు.


ఏయూ వీసీ ఆచార్య జి.శశిభూషణరావు సమక్షంలో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటున్న ఆచార్య ధనుంజయరావు, మాట్ ఫిరెల్‌స్టీన్

## 'చంద్రబాబుకు కృష్ణయ్య అమ్ముడుపోయారు'

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: బీసీల ఉన్నతికి జగన్‌మోహన్‌రెడ్డి ఆర్.కృష్ణయ్యకు రాజ్యసభ సీటు ఇస్తే ఆయన చంద్రబాబునాయుడికి అమ్ముడుపోయారని మాజీమంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఆరోపించారు. బీచ్‌రోడ్డు లాసన్స్‌బే కాలనీలో గల వైకాపా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణయ్యను ప్రజలు క్షమించరన్నారు. తిరుపతి లడ్డూ వ్యవహారంలో టీటీడీ ఈవో ఒకమాట చెబితే చంద్రబాబు మరోమాట చెబుతున్నారన్నారు. సూపర్ సిక్స్ నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే లడ్డూ వ్యవహారం తీసుకువచ్చారన్నారు. ఈ కేసును సీబీఐకి అప్పగించడానికి ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. ఆ సంస్థకు అప్పగించాలన్నారు.

## ఏయూ ఫార్మసీ విద్యార్థుల అవగాహన నడక

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం సందర్భంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫార్మసీ విభాగం, ఫార్మసీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంయుక్త ఆధ్వర్యంలో విశాఖపట్నం రామకృష్ణ బీచ్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సమారు రెండు కిలో మీటర్ల నడకలో పాల్గొన్నారు. ఈ నడకలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి.గిరిజా శంకర్, ప్రసాద్, పద్మావతి, డాడి మోహనరావు, అన్నగణేష్, సూర్య సునీల్ పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదలకు బియ్యం దుప్పట్లు పంపిణీ

ఆరిలోవ, న్యూస్‌టుడే: ఆరిలోవ సెక్టార్-5 సమీపంలో ఉన్న జైభీమ్‌నగర్‌లో నివాసం ఉంటున్న 20 పేద కుటుంబాలకు బుధవారం ఆనంద్ మార్గ యూనివర్సల్ రిలీఫ్ టీం సభ్యులు ఉచితంగా బియ్యం, దుప్పట్లు, తువ్వాళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆనంద్ మార్గ విశాఖ జిల్లా యూనిట్ ఆచార్య సోమ్యానంద అవధూత, ఆర్ట్రేలియా ఆనంద మార్గ విభాగం ఇన్‌ఛార్జి సుధాన్ష ఆనంద్ అవధూత, ఆచార్య త్రిలోకానంద అవధూత, సంస్థ సభ్యులు ఆర్‌పి పాత్రో పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని కాపాడండి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడారన్న వార్త సర్వత్రా నడుస్తున్న నేపథ్యంలో ఏయూలోనూ పలువురు స్పందించారు. ఆచారాలు, సంప్రదాయాలు పాటించాలి, సనాతన ధర్మం కాపాడాలంటూ ఏయూలోని పలువురు ఉద్యోగులు, విద్యార్థులు, పరిశోధకులు బుధవారం ఏయూ ప్రధాన ద్వారం వద్ద నిరసన తెలియజేసి నినాదాలు చేశారు. కార్యక్రమంలో పైడి శ్రీనివాస్, అమరేందర్, బలరాం, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.


ఏయూ ప్రధాన ద్వారం వద్ద నిరసన తెలియజేస్తున్న ఏయూ ఉద్యోగులు, విద్యార్థులు, పరిశోధకులు

## వార్డులో యూజీడీ సమస్యను పరిష్కరించాలి

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే: 15వ వార్డు పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని వార్డు కార్పొరేటర్ శ్రీవిద్య కౌన్సిల్ సమావేశంలో కోరారు. బుధవారం జరిగిన కౌన్సిల్ జీరో అవర్‌లో ఆమె మాట్లాడుతూ.. వార్డులో చాలా భాగం కొండవాలు ప్రాంతమని, రక్షణగోడలు కట్టించమని మహిళ్లుగా అడుగుతున్నా, పనులు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రక్షణ గోడలు నిర్మించాలని కోరారు. కొండవాలులో యూజీడీ సమస్య తీవ్రంగా ఉందన్నారు. స్థానికుల అవసరాల మేరకు మెట్ల మార్గం ఏర్పాటుచేయాలని కోరారు. అనంతరం కమిషనర్ దృష్టికి పలు సమస్యలను తీసుకువెళ్లారు.

## హుండీ నుంచి నగదు చోరీ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: చినవాల్తేరు కనకమహాలక్ష్మి (దుర్గ) అమ్మవారి ఆలయం ఆవరణలోని శివాలయంలో హుండీ చోరీ జరిగింది. బుధవారం ఉదయం ఆలయానికి వచ్చిన స్థానికులు పరిశీలించగా హుండీ పగలగొట్టి ఉంది. దీంతో ఆలయ అధికారులు మూడో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి నిందితులకోసం గాలిస్తున్నారు.

## పాత పింఛను అమలు చేయాలని డిమాండ్

కార్పొరేషన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారులకు పాత పింఛను ఎంచిన నుంచి పథకాన్ని వెంటనే అమలు చేయాలని వారు పోగా, ఉన్న వాటిని తగ్గిస్తున్నారని సీఐటీయూ నాయకులు అజశర్మ అన్నారు. బుధవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఆల్ సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశం జరిగింది. అజశర్మ మాట్లాడుతూ ఉద్యోగులకు పాత పింఛను విధానాన్ని అమలు చేయాలన్నారు. తక్షణమే 8వ వేతన సంఘం సిపారసులు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ వీసీ ఆచార్య బాలమోహన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు అజశర్మ

## 3 నుంచి దుర్గామల్లేశ్వరి శరన్నవరాత్రి ఉత్సవాలు

పూర్ణమార్కెట్ (అల్లిపురం), న్యూస్‌టుడే: రామనగర్ దుర్గామల్లేశ్వరి ఆలయంలో అక్టోబరు 3 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికను బుధవారం నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ఆవిష్కరించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు మల్లాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉత్సవాలు 12వ తేదీ వరకు జరుగుతాయన్నారు. 9 రోజులపాటు అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాజుగౌడ్, నెక్కల శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.


గోడపత్రిక విడుదల చేస్తున్న నగర పోలీసు కమిషనర్

## టైలరింగ్ కోర్సు ప్రారంభం

ఆరిలోవ, న్యూస్‌టుడే: పైనాపిల్‌కాలనీలో ఉన్న ఎన్టీఆర్ వైద్యశాల బిల్డింగ్, మహిళా సాధికార కేంద్రంలో 2 నెలల టైలరింగ్ కోర్సు బుధవారం ప్రారంభమైంది. టైలరింగ్‌లో ప్రాథమిక అవగాహన, కుట్లు, అల్లికలు నేర్పిస్తారు. మొదటి బ్యాచ్‌గా 30 మంది తీసుకున్నామని కేంద్ర జిల్లా మేనేజర్ పి.విమల తెలిపారు. శుక్రవారం నుంచి బ్యూటీషియన్ కోర్సు ప్రారంభం అవుతుందన్నారు. ఈ కోర్సుల్లో చేరేందుకు చాలామంది మహిళలు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు.


టైలరింగ్‌లో శిక్షణ తీసుకుంటున్న మహిళలు

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే: విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పెదవాల్తేరు శాఖ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం.మోహనరావు అన్నారు. ఎంవీపీకాలనీ ఎ.ఎస్.రాజా మహిళా జూనియర్ కళాశాలలో బుధవారం యువజనుల సర్వీసులశాఖ/సెట్విస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం, సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అద్భుతాలకు కుడా విద్యార్థుల మానసిక స్థితి, వారిలో కలిగిన మార్పులను గమనిస్తూ ఉండాలన్నారు. ప్రిన్సిపల్ ఎం.కాను, సెట్విస్ మేనేజర్ వెంకటేష్, సిబ్బంది వివేక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్.ఐ. మోహనరావు

(c) eenadu



## మర్యాదపూర్వక కలయిక

గురుద్వారా, న్యూస్‌టుడే: నగరానికి విచ్చేసిన రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌ను ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు.

← మంత్రి లోకేశ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న విష్ణుకుమార్‌రాజు

# విశాఖ ఉత్తరం

• విశాఖ ఉత్తరం • విశాఖ దక్షిణం

మేమున్నాం.. మీకు తోడుగా 10 AM - 1 PM
విశాఖ ఉత్తరం: 80747 24699
విశాఖ దక్షిణం: 80085 66543

జ్ఞానాపురం, న్యూస్‌టుడే

**సమస్య:** 41వ వార్డు రావులపల్లి వీధిలో యూజీడీ పైపులైన్ ఏర్పాటుకు రహదారిని తవ్వి వదిలేసి సంవత్సరాలైంది. సీసీ రహదారి వేయకపోవడంతో రాకపోకలు సాగించలేకపోతున్నాం. – పిల్లి గోవిందరావు, జ్ఞానాపురం

**సమాధానం:** మీ ప్రాంతంలో సీసీ రహదారి నిర్మాణానికి ప్రతిపాదన రూపొందించాం. త్వరలో నిర్మాణం చేపడతాం. – మత్స్యరాజు, జోన్-5 ఈఈ

**సమస్య:** 34వ వార్డు పరిధి 75వ అడుగుల రహదారికి ఇరువైపులా ఉన్న ఫుట్‌పాత్‌లను వ్యాపారులు ఆక్రమించారు. పాదచారులు నడిచేందుకు వీలుగా లేకుండా పోయింది. - నాగేశ్వరరావు, కొబ్బరితోట

**సమాధానం:** ఫుట్‌పాత్‌లను ఖాళీ చేయించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తాం.- మల్లయ్యనాయుడు, జోన్-4 జెడ్సీ

## 6న జిల్లా స్థాయి బాడీబిల్డింగ్ పోటీలు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: కిలాని అప్పలనారాయణ రెడ్డి స్మారక జిల్లా స్థాయి బాడీబిల్డింగ్ పోటీలు అక్టోబరు 6న విశాఖ సెంట్రల్‌పార్కులో నిర్వహిస్తున్నట్లు జిల్లా బాడీ బిల్డింగ్ సంఘం అధ్యక్షుడు సిహెచ్.మధు తెలిపారు. 50-80 కిలోల విభాగంలో క్రీడాకారులకు ఎనిమిది గ్రూపుల్లో పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు 88852 03519 ఫోన్ నెంబరును సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

## కల్తీ నెయ్యిపై విచారణ జరిపించాలి: వైకాపా

కార్పొరేషన్, న్యూస్‌టుడే: తిరుమలలో నెయ్యి కల్తీపై సీబీఐ చేత విచారణ జరిపించాలని వైకాపా కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం నుంచి ప్రధాన కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. వైకాపా ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. తప్పు చేయలేదు కాబట్టే తాము సీబీఐ విచారణ కోరుతున్నట్లు పేర్కొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

కంచరపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 48వ వార్డు ఇందిరానగర్-3 నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. గ్రామాధ్యక్షుడిగా సత్తార్ల అప్పారావు, కార్యదర్శిగా రౌంగలి మహేష్, కోశాధికారిగా చిన్నబాబుతో పాటు ప్రతినిధులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని జిల్లా భాజపా ఉపాధ్యక్షుడు గంకల అప్పారావు సత్కరించారు.

## 'నిజ నిర్ధారణ కమిటీ వేయాలి'

ఉక్కునగరం, న్యూస్‌టుడే: ఉక్కు కర్మాగారం 'ఎస్ఎంఎస్-1 ఎల్‌డీ' ప్లాంట్‌లో మంగళవారం జరిగిన ప్రమాద ఘటనపై నిజనిర్ధారణ కమిటీ వేయాలని ఐఎన్‌టీయూసీ నాయకులు మంత్రి రాజశేఖర్, పి.వి.రమణమూర్తి, సీఐటీయూ ఎస్ఎంఎస్ కమిటీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. బుధవారం వారు మాట్లాడుతూ... లిక్విడ్ స్టీల్‌లో కలిపే మిశ్రమ పదార్థాలు నాసిరకంగా ఉండడంతోనే ప్రమాదం జరిగిందని ఆరోపించారు. ఇదే అంశంపై సంబంధిత విభాగం హెచ్ఓడీ బాలకుమార్‌తో వాదనకు దిగారు. దీంతో బాలకుమార్ స్పందించి... సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పడంతో కార్మిక నాయకులు శాంతించారు.

## 10 కేజీల గంజాయి పట్టివేత

గురుద్వారా, న్యూస్‌టుడే: గంజాయిని తరలిస్తున్న ఇద్దరు యువకులను ద్వారకా పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన సద్దాం అహ్మద్ (24), కె.పం. ప్రజ్వల్ (24)లు ఒడిశా నుంచి 10కేజీల గంజాయిని కొనుగోలు చేశారు. దాన్ని ఐదు కేజీల చొప్పున రెండు సంచుల్లో పెట్టి తమ రాష్ట్రానికి తరలించేందుకు విశాఖ వచ్చారు. పోలీసులకు సమాచారం అందడంతో వారిని రామాటాకీస్ వద్ద పట్టుకొన్నారు. వారి నుంచి 10కేజీల గంజాయి, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

## 27 నుంచి రాష్ట్ర స్థాయి టీటీ పోటీలు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: ఈనెల 27 నుంచి గీతం డీమ్డ్ వర్సిటీలో రాష్ట్ర స్థాయి టేబుల్‌టెన్నిస్ ర్యాంకింగ్ పోటీలను నిర్వహించనున్నారు. ఈ మేరకు పోటీల గోడపత్రికను బుధవారం ఎల్ఐసీ సీనియర్ డివిజనల్ మేనేజరు శారదాప్రసాద్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంస్థ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి జి.వరప్రసాద్, సేల్స్ మేనేజరు ఎన్.జి.రవికిరణ్, స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డు సభ్యులు డాక్టర్ డి.వి.ఎస్.వై.శర్మ తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న శారదాప్రసాద్ తదితరులు

## ప్రమాదభరితంగా కల్వర్టులు

అల్లిపురం, న్యూస్‌టుడే: దక్షిణ నియోజకవర్గంలోని పాత నగరంలో కల్వర్టులు ప్రమాద భరితంగా దర్శనమిస్తున్నాయి. రాకపోకలు సాగించే సమయంలో వాహనచోదకులు, పాదచారులు ఆదమరిస్తే కిందపడిపోయి గాయపడుతున్నారు. మురికివాడలు ఎక్కువగా ఉండే 34, 35వ వార్డుల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. జీవీఎంసీ అధికారులు ఆయా వార్డుల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేయకపోవడంతో కల్వర్టుల సమస్య ఏళ్ల తరబడి పరిష్కారం కావడం లేదు. కొన్ని కల్వర్టులు శిథిలావస్థకు చేరుకోగా, కొన్ని సిమెంటు పలుకలు లేకుండా దర్శనమిస్తున్నాయి. వీటి నుంచి వచ్చే దుర్గంధంతో స్థానికులు ఇళ్లల్లో ఉండలేని దుస్థితి నెలకొంది. వార్డుకు చెందిన పారిశుద్ధ్య అధికారులను అడిగితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని చెబుతున్నారే తప్ప సమస్య పరిష్కారం కావడం లేదని స్థానికులు చెబుతున్నారు. 34వ వార్డులో మసీదు రహదారి వైపు నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. చుట్టుపక్కల వందలాది కుటుంబాలు నివసిస్తుంటాయి. ఈ ప్రాంతంలో కల్వర్టులపై సిమెంట్ పలకలు ఏర్పాటు చేయకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. 35వ వార్డులో 75 అడుగుల రహదారి, వెలంపేట, ఇందిరా ప్రియదర్శిని స్టేడియం తదితర ప్రాంతాల్లో కాలువలు, కల్వర్టులపై సిమెంటు పలకలు ఏర్పాటుచేయాలని వినతిపత్రాలను సమర్పించినా ప్రభుత్వ అధికారులు, సిబ్బందిలో చలనం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి శిథిల కల్వర్టులకు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.



కెప్టెన్ రామారావు కూడలిలోని కల్వర్టు ఇలా..



అల్లిపురం మసీదు వద్ద కల్వర్టు దుస్థితి

## 3 నుంచి దుర్గామల్లేశ్వరి శరన్నవరాత్రి ఉత్సవాలు

పూర్ణామార్కెట్ (అల్లిపురం), న్యూస్‌టుడే: రామనగర్ దుర్గామల్లేశ్వరి ఆలయంలో అక్టోబరు 3 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రికలను బుధవారం నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆవిష్కరించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు మార్గాని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉత్సవాలు 12వ తేదీ వరకు జరుగుతాయన్నారు. 9 రోజులపాటు అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాజుగౌడ్, నెక్కళ్ల శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రిక విడుదల చేస్తున్న నగర పోలీసు కమిషనర్

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

మురళీనగర్, న్యూస్‌టుడే: జీవీఎంసీ 49వ వార్డు పరిధిలో పనిచేస్తున్న జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం న్యూ ఇండియా ఎష్యూరెన్స్ సంస్థ ప్రతినిధులు దుస్తులు అందజేశారు. స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ఈ వితరణ చేసినట్టు సంస్థ డిప్యూటీ జనరల్, ప్రాంతీయ మేనేజరు తెలిపారు. కార్పొరేటర్ అల్లు శంకరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల విధులపై అవగాహన కల్పించారు.



కార్మికులకు దుస్తుల పంపిణీ చేస్తున్న కార్పొరేటర్, న్యూ ఇండియా ఎష్యూరెన్స్ సంస్థ ప్రతినిధులు

## మందుబాబుకు వారం రోజుల జైలు

అల్లిపురం, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి న్యాయమూర్తి వారం రోజుల జైలు శిక్ష విధించారని రెండో పట్టణ ట్రాఫిక్ పోలీసుస్టేషన్ ఎస్ఐ కె.లక్ష్మి తెలిపారు. బుధవారం మద్యం తాగి వాహనాలను నడుపుతున్న ఆరుగురు వాహనచోదకులను పట్టుకుని న్యాయస్థానంలో హాజరుపరిచామన్నారు. న్యాయమూర్తి ఐదుగురికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధించారన్నారు. ఓ వ్యక్తికి వారం రోజుల జైలు శిక్ష విధించారన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే భారీ జరిమానాతో పాటుగా జైలుకు వెళ్లాల్సి వస్తుందని ట్రాఫిక్ ఎస్ఐ హెచ్చరించారు.



చోదకులకు శ్వాస విశ్లేషణ పరీక్షలు చేస్తున్న పోలీసులు

## కనులపండువగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 26వ వార్డు లలితానగర్‌లోని లలితాపీఠంలో వేంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను ప్రతిష్ఠించి నేటికి 41వ రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని కన్నుల పండువగా జరిపించారు. పరిసర ప్రాంతాల్లోని భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించి ముగ్ధులయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ దగ్గరుండి పర్యవేక్షించారు.



దర్బార్ హాలులో వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకులు

## తెన్నేటిపార్కులో యువత శ్రమదానం

మురళీనగర్, న్యూస్‌టుడే: మురళీనగర్ సెక్టార్-9 తెన్నేటి పార్కులో బుధవారం తెన్నేటి విశ్వనాథం సంక్షేమ సేవాసంఘం సభ్యులు శుభ్రత-పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా పార్కులో ఉన్న పిచ్చిమొక్కలు, చెత్తను తొలగించారు. గత రెండు రోజులుగా జోన్-5 ఆరోగ్య అధికారి ఎ.సునీల్‌కుమార్ పర్యవేక్షణలో నిర్వహించినట్లు సంఘం సభ్యులు పేర్కొన్నారు. సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచేలా పరిసరాలను పరిశుభ్రం చేసి దోమలు రాకుండా ఫాగింగ్ చేశామన్నారు. కార్యక్రమంలో తెదేపా వార్డు అధ్యక్షుడు సనపల వరప్రసాద్, సంఘాల్ నాగరాజు, సీపాన రాము, ఎన్.ఈశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, స్థానిక యువత పాల్గొన్నారు.



శ్రమదానంలో పాల్గొన్న సభ్యులు

## ఏఐఎస్ఎఫ్ మహాసభల జయప్రదానికి పిలుపు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: నవంబరు 27 నుంచి 30వ తేదీ వరకు విజయనగరంలో జరగనున్న ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.జాన్సన్‌బాబు కోరారు. బుధవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. మొదటి రోజు 10 వేల మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహిస్తామని పేర్కొన్నారు. సంఘం నాయకులు ఎన్.శ్రీను, నాగరాజు, లవకుమార్, గణేష్, మధు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

## హామీలను నెరవేర్చాలని ఆందోళన

కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని నగర కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. పార్టీ ఆధ్వర్యంలో బుధవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ప్లేట్లపై గరిటెలతో కొడుతూ నిరసన తెలిపారు. పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడు అడ్డాల వెంకట వర్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కర్తవ్యాన్ని గుర్తు చేసేలా థాలీ బచావో పేరా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నగర అధ్యక్షుడు భగత్, పీసీసీ కార్యదర్శి చినబాబు, నాయకులు రామకృష్ణ, వాసుపల్లి సంతోష్, గౌతమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆందోళనలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

## కౌన్సిల్ దృష్టికి వార్డు సమస్యలు

సీతంపేట, న్యూస్‌టుడే: 25వ వార్డులో నెలకొన్న ముఖ్యమైన సమస్యలను కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ ప్రస్తావించారు. వార్డులో డ్రైనేజీ వ్యవస్థ బాగా లేనందున వర్షం పడితే నీరు వీధుల్లో ప్రవహిస్తోందని, వీధి దీపాలు వెలగడం లేదని తదితర సమస్యల పరిష్కారానికి అధికారులు శ్రద్ధ చూపాలని ఆయన కోరారు.

## ఈపీడీసీఎల్ పునర్ వ్యవస్థీకరణ

### కొత్తగా ఆరు సర్కిల్ కార్యాలయాల ఏర్పాటు

ఈనాడు, అనకాపల్లి: జిల్లాల విభజన జరిగిన రెండేళ్ల తర్వాత తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ (ఈపీడీసీఎల్)ను పునర్ వ్యవస్థీకరించారు. విశాఖ కేంద్రంగా ఉన్న ఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం పరిధిలో ఇప్పటి వరకు అయిదు ఉమ్మడి జిల్లాల్లో ఒక్కో సర్కిల్ కార్యాలయాలున్నాయి. తాజాగా ప్రతీ జిల్లాకు ఒక సర్కిల్ ఉండేలా మరో ఆరు కార్యాలయాలను కొత్తగా ఏర్పాటు చేశారు. అనకాపల్లి, పాడేరు, పార్వతీపురం మన్యం, అమలాపురం, కాకినాడ, భీమవరం కేంద్రాలుగా ఇవి పనిచేయనున్నాయి. ఈ మేరకు ఒక్కో సర్కిల్‌కు 43 నుంచి 56 మంది వరకు అధికారులు, సిబ్బందిని సర్దుబాటు చేశారు. ప్రస్తుత బదిలీల్లోనే కొత్త జిల్లాలకు సూపరింటెండెంట్ ఇంజినీర్ (ఎస్ఈ) పోస్టులను కూడా భర్తీచేశారు. ఇటీవల కార్యనిర్వాహక ఇంజినీరు (ఈఈ) పోస్టు నుంచి పదోన్నతులు పొందిన గొప్పు ప్రసాద్, జీవన్ ప్రసాద్‌లను అనకాపల్లి, అల్లూరి జిల్లాలకు ఎస్ఈలుగా నియమించారు. అదే విధంగా కార్పొరేట్ కార్యాలయ పరిధిలో 80 మంది డీఈఈలు, 30 మంది ఈఈలకు స్థానచలనం కల్పించారు. కొత్త జిల్లాల్లో పరిపాలన, పర్యవేక్షణ సంబంధిత సమస్యలు లేకుండా ఉంటాయనే ఉద్దేశంతో నూతన సర్కిళ్లను ఏర్పాటు చేసినట్లు ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ తెలిపారు.

## ఘనంగా ఫార్మాసిస్ట్ దినోత్సవం

కంచరపాలెం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఫార్మాసిస్ట్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫార్మసీ కౌన్సెల్ రిజిస్ట్రార్ విలియం క్యారీను ప్రిన్సిపల్ డాక్టర్ కె.నారాయణ సత్కరించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల స్టూడెంట్ అడ్వయిజర్ ఎస్.వి.రమణ, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



రాష్ట్ర ఫార్మసీ కౌన్సెల్ రిజిస్ట్రార్ విలియం క్యారీను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణ తదితరులు

మహారాజశ్రీ 11వ అదనపు జిల్లా జడ్జి కమ్ స్పెషల్ జడ్జి ఫర్ ఎస్సీ & ఎస్టీ కేసెస్ విశాఖపట్నం వారి కోర్టులో
ఇ.పి.94/2023 ఇన్ ఒ.ఎస్ 469/2015
పిటీషన్
తేలు శివ సత్య ప్రసాద్ .... డిక్రీ హోల్డర్
మరియు
బోయ మంగమ్మ ... జడ్జిమెంటు డెటార్

**వేలం ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు తే.14-10-2024దీన 10.30ని॥లకు వేలం వేయుటకు ఉత్తర్వులు జారీ అయినందున సదరు వేలంలో పాల్గొనదల్చినవారు పై కోర్టులో తే.14-10-2024దీన 10.30గం॥లకు మొదలుకొని సాయంత్రం 5గం॥ల మధ్యకాలంలో బహిరంగంగా వేలం జరుగును. కావున ఆసక్తి కలవారు వేలం పాటలో పాల్గొనవచ్చునని విన్నపము.

**E.P SCHEDULE:** Visakhapatnam District, Dwarakanagar Sub Registry in Greater Visakhapatnam Municipal Corporation Limited Marripalem Area and Marripalem village, Enam Patta Number 3, Survey Number 83/2 part. undivided unspecified in location measuring 25 Sq. yards equal to 20.903 Sq. mtrs out of 100 Sq. yards equal to 83.613 Sq. mtrs in area with D.No.38-3-17, Old Assessment No.7100044 corresponding to New Assessment No. 2801707 124009 with electrical connection number 11113-1707 181209 900 Sq. feet RCC slab building with ground floor and first floor bounded by.

**East:** House of Boya Gurumurthi Reddy, **South:** House of others, **West:**Gedda, **North:** Road

East to West: 30 Feet or 9.14 meters
North to South: 30 Feet or 9.14 meters

కోర్టు అమీను గారి ఉజ్జాయింపు విలువ: రూ.13,05,000/-
డిక్రీ హోల్డరు గారి ఉజ్జాయింపు విలువ: రూ.36,61,751/-
మార్కెట్ విలువ: చ॥గ॥ 1కి రూ.44,000/-
చ॥అ॥ 1కి రూ.3,600/-
గ్రౌండు ఫ్లోరు, 1వ ఫ్లోరు చ॥అ॥ 1కి రూ.1400/-
తదుపరి వాయిదా: 28-10-2024
వేలం:14-10-2024, టైము:14-10-2024దీన 10.30ని॥లకు
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
**లంక వెంకటేశ్వర్లు**, న్యాయవాది
ఫోన్ నెం.9701892893

## మల్లెలు, మందారాలు పుస్తకాల ఆవిష్కరణ

సీతంపేట, న్యూస్‌టుడే: సహృదయ సాహితి ఆధ్వర్యంలో విశాఖ పౌరగ్రంథాలయంలో భాగవతుల కృష్ణారావు రచించిన కథాసంపుటి మందారాలు, భాగవతుల సత్యనారాయణమూర్తి రచించిన కథా సంపుటి మల్లెలు పుస్తకాలను ఆచార్య వి.బాలమోహన్‌దాస్ బుధవారం విశాఖ పౌరగ్రంథాలయంలో ఆవిష్కరించారు. శేఖరమంత్రి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తండ్రీ కొడుకులిద్దరూ రచయితలు కావడం, వారిద్దరు సహృదయ సాహితి సభ్యులు కావడం విశేషమన్నారు. డాక్టర్ డి.వి.సూర్యారావు మందారాలు పుస్తక సమీక్ష చేయగా డాక్టర్ కె.జి.వేణు మల్లెలు పుస్తక సమీక్ష చేశారు. అనంతరం సహృదయ సాహితి తరపున రచయితలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిన సూర్యనారాయణ, కుప్పిలి భీమేశ్వరరావు, సూరపనేని విజయకుమార్, జి.కె.సుబ్రహ్మణ్యం, సుబ్బారావు, గౌరీపతి శాస్త్రి, కొత్తూరు రమణ, బి.రాధారాణి తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న ఆచార్య వి.బాలమోహన్‌దాస్ తదితరులు

## కంచరపాలెం స్టేషన్‌లో సీపీ ఆకస్మిక తనిఖీలు

మాధవధార, న్యూస్‌టుడే: నేరస్థులపై కదలికలపై ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, సాంకేతిక పరిజ్ఞానంతో త్వరితగతిన నిందితులను గుర్తించి శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని సీపీ శంఖబ్రత బాగ్చీ పేర్కొన్నారు. బుధవారం రాత్రి కంచరపాలెం పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. వెస్ట్ క్రైం సబ్ డివిజన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాల్లో నిరంతరం నిఘా ఏర్పాటు చేయాలని, రాత్రి గస్తీ ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా రికవరీలు, పెండింగ్ కేసుల గురించి ఆరా తీశారు. కార్యక్రమంలో క్రైం డీసీపీ లతా మాధురి, సీఐ ఎన్.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.



సిబ్బందికి సూచనలిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చీ

## నియోజకవర్గంలో 'ఈనాడు'

✦ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దీక్షకు మద్దతుగా ఉదయం 9.30గంటలకు అల్లిపురం వెంకటేశ్వరమెట్ట వద్ద గల బలిగిరి వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రత్యేక పూజలు. – అల్లిపురం, న్యూస్‌టుడే

✦ ఉదయం 6గంటలకు ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో చారిత్రక ప్రదేశాల ప్రాముఖ్యత, విశిష్టతను తెలిపేందుకు జిల్లా అధికారుల ఆధ్వర్యంలో టౌన్‌హాల్ నుంచి హెరిటేజ్ నడక.

✦ ఉదయం 7.30గంటలకు పోర్టు గోల్డెన్ జూబ్లీ ఆసుపత్రి వద్ద యునైటెడ్ పోర్టు, డాక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పోర్టు ఆసుపత్రి పీపీపీ టెండర్ల పత్రాలను దగ్ధం చేసే కార్యక్రమం.

– జ్ఞానాపురం, న్యూస్‌టుడే

## పాత పింఛను అమలు చేయాలని డిమాండ్

కార్పొరేషన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారులకు సౌకర్యాలు పెంచకపోగా, ఉన్న వాటిని తగ్గిస్తున్నారని సీఐటీయూ నాయకుడు అజశర్మ అన్నారు. బుధవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఆల్ సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. అజశర్మ మాట్లాడుతూ ఉద్యోగులకు పాత పింఛను విధానాన్ని అమలు చేయాలన్నారు. తక్షణమే 8వ వేతన సంఘం సిఫారసులు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ వీసీ ఆచార్య బాలమోహన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు అజశర్మ

## పండిట్ దీన్‌దయాల్‌కు నివాళి

గురుద్వారా, న్యూస్‌టుడే: జన్‌సంఘ్ వ్యవస్థాపకులు పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతిని బుధవారం ఉదయం ఉత్తర నియోజకవర్గం భాజపా కార్యాలయంలో నిర్వహించారు. ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దీన్‌దయాల్ అందించిన సేవలను కొనియాడారు. పార్టీ నాయకులు సురేశ్‌బాబు, పృథ్వీరాజ్, శంకర్రావ్, పోతురాజు, ఆశీర్వాదం, రాకేశ్, జామి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మురళీనగర్, న్యూస్‌టుడే: భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతిని జీవీఎంసీ 49వ వార్డు భాజపా కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో భాజపా నాయకులు ఒమ్మి నారాయణరావు, కె.జగదీష్, ఒ.ప్రవీణ్‌కుమార్, కె.ప్రసాద్, పి.కృష్ణవేణి, జి.పద్మ, సునీత, నిర్మల, వరలక్ష్మి పాల్గొన్నారు.



దీన్‌దయాళ్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న భాజపా నాయకులు

## ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావం


అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా బుధవారం సాయంత్రం దొండపర్తిలో వేంచేసివున్న ఎరుకుమాంబ అమ్మవారికి జనసేన పార్టీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త పసుపులేటి ఉషాకిరణ్ ఆధ్వర్యంలో వీర మహిళలు జలాభిషేకం చేశారు. తిరుమల తిరుపతి లడ్డూ అపవిత్రం చేసిన వారిపై సిట్ విచారణ జరపాలని అందరూ కోరుకుంటున్నారని ఉషాకిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మహిళా కోఆర్డినేటర్ దుర్గ, త్రివేణి, సుధా, నాగలక్ష్మీ, వీర మహిళలు నాగమణి, పార్వతి, శ్యామల, కళ, రేఖ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



కలశాలతో పసుపులేటి ఉషాకిరణ్, వీర మహిళలు

## 53వ వార్డులో 'ఇది మంచి ప్రభుత్వం'

మాధవధార, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని 53వ వార్డు జనసేన వార్డు అధ్యక్షుడు నీరుకొండ దివాకర్ అన్నారు. బుధవారం 53వ వార్డులో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఇంటింటికి వెళ్లి 100 రోజుల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఇళ్ల గోడలకు స్టిక్కర్లను అంటించడంతోపాటు కరపత్రాలు పంపిణీ చేశారు.



# గాజువాక

•గాజువాక •విశాఖ పశ్చిమం

## క్రీడాకారులకు అభినందనలు

అక్కిరెడ్డిపాలెం(బీహెచ్‌పీవీ), న్యూస్‌టుడే: అక్కిరెడ్డిపాలెం జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఖోఖో పోటీల్లో ప్రతిభ చూపారని పాఠశాల పీఈటీ ఇస్మాయిల్‌ తెలిపారు. బుధవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో క్రీడాకారులను అభినందిచారు. ఇస్మాయిల్‌ మాట్లాడుతూ.. స్కూల్‌ గేమ్స్‌ ఫెడరేషన్‌ ఆధ్వర్యంలో గాజువాక నియోజకవర్గం స్థాయి పోటీలను గాజువాక హైస్కూల్‌లో నిర్వహించగా, అక్కిరెడ్డిపాలెం పాఠశాల బాల, బాలికలు విజేతలుగా నిలిచారన్నారు. క్రీడాకారులను హెచ్‌ఎం కాంతం, ఇతర ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ ప్రతినిధులు అభినందించారు.



విజయ సంకేతం చూపుతున్న విద్యార్థులు

## ప్రతిభకు ప్రశంసలు

ఉక్కునగరం (స్టీల్‌సెక్టారు-3), న్యూస్‌టుడే : నగరానికి చెందిన మహిళా మనోవికాస్‌ వ్యవస్థాపకురాలు మాధవి సూరిభట్ల నేతృత్వంలో ఇటీవల 450 మంది మహిళలు 58.112 క్రోచెట్‌ స్క్వేర్స్‌ తయారు చేసి గిన్నిస్‌ బుక్‌ రికార్డు సాధించారు. ఆ ఘనతలో ఉక్కు కర్మాగారం భద్రతా విభాగం అధికారి ఎం.వరప్రసాద్‌ భార్య సునీత, కుమార్తె జాస్‌లీన్‌ భాగస్వాములయ్యారు. సంస్థ వ్యవస్థాపకురాలు మాధవి చేతుల మీదుగా జ్ఞాపికలు అందుకున్నారు. బుధవారం వారిని ఉక్కునగరంలో పలువురు అభినందించారు.


మాధవి చేతుల మీదుగా జ్ఞాపికలు అందుకుంటున్న సునీత, జాస్‌లీన్‌

## రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం



గోపాలపట్నం, అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : విశాఖ పశ్చిమం, గాజువాక నియోజకవర్గాల్లోని పలు విద్యుత్తు ఉప కేంద్రాల పరిధిలో శుక్రవారం చేపట్టే మరమ్మతు పనుల కారణంగా విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని సంబంధిత అధికారులు బుధవారం ప్రకటనలు విడుదల చేశారు.

**సమయం :** ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు

**ప్రాంతాలు :** కొత్తపాలెం, నాగేంద్రకాలనీ, డీఏఆర్‌నగర్‌, సంతోష్‌నగర్‌, భగత్‌సింగ్‌నగర్‌, ఎల్లపువానిపాలెం, చంద్రనగర్‌, పాత గోపాలపట్నం, నేతాజీవీధి, రైల్వేస్టేషన్‌ రోడ్డు, గోపాలపట్నం

**సమయం :** ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు

**ప్రాంతాలు :** నాతయ్యపాలెం, కిమ్స్‌ ఆసుపత్రి రోడ్డు, ఐయాన్‌ డిజిటల్‌ ఆన్‌లైన్‌ కేంద్రం పరిసరాలు

## పట్టుబడ్డాయ్‌...
# తుప్పట్టిపోతున్నాయ్‌..!

న్యూస్‌టుడే, గాజువాక



స్టేషన్‌ ఆవరణలో పరదాల చాటున వాహనాలు

**అక్కడన్నీ కాలం చెల్లిన ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు, టిప్పర్లు, ట్రాక్టర్లు, లారీలే కనిపిస్తున్నాయి. గుట్టలుగా పడి ఉన్న వాహనాలను చూస్తే ఇనుప సామగ్రి దుకాణాన్ని తలపిస్తోంది. ఇదీ గాజువాక పోలీసుస్టేషన్‌(పీఎస్‌) కాంప్లెక్స్‌ ఆవరణలో పరిస్థితి.**

మూడు దశాబ్దాల క్రితం గాజువాక మెయిన్‌రోడ్డులో అద్దె భవనంలో ఉన్న పోలీసు స్టేషన్ను జాతీయ రహదారి చినగంట్యాడ వద్ద రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో ఆధునిక భవనంలోకి మార్చారు. గాజువాక శాంతిభద్రతలు, నేర విభాగం, ట్రాఫిక్‌, సౌత్‌ ఏసీపీ, ఎస్సీ-ఎస్టీ సెల్‌, విశాఖ జోన్‌-2 డీసీపీ ఛాంబర్లు ఇక్కడి కాంప్లెక్స్‌లోనే ఏర్పాటు చేశారు.

**అన్నీ అక్కడే..!:** ఆయా పోలీసు విభాగాలకు సంబంధించి వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలన్నీ ఆవరణలోనే మగ్గుతున్నాయి. ఎండకు ఎండి, వానకు తడిసి తుప్పు

**గాజువాక పీఎస్‌లో గుట్టలుగా వాహనాలు**

పట్టిపోతున్నాయి. కొన్ని వాహనాల విడిభాగాలు ఊడిపోయి, గుర్తుపట్టని విధంగా ఉన్నాయి. ● కొన్ని కేసులు పరిష్కారమై... వాహనాలను తీసుకెళ్లాల్సి ఉన్నా.. యజమానులు అయిష్టత చూపుతున్నారు. స్టేషన్‌ గేటు నుంచి లోపలికి వెళ్లే మార్గానికి ఇరువైపులా వాహనాలను పార్కింగ్‌ చేయడంతో... ఇరుకుగా ఉంటోంది.

● పోలీసు సిబ్బంది, వివిధ అవసరాల నిమిత్తం స్టేషన్‌కు వచ్చే వారంతా తమ వాహనాలను సెల్లార్‌లో, బయట రోడ్డు పక్కన నిలిపాల్సి వస్తోంది. ఇటీవల నగర పోలీసు కమిషనర్‌ శంకబ్రత బాగ్చి గాజువాక పోలీస్‌స్టేషన్‌ కాంప్లెక్స్‌ను సందర్శించి వాహనాల గుట్టల్ని పరిశీలించారు.

● ఆయా వాహనాలను వెంటనే నగర శివారులోని పోతినమల్లయ్యపాలెం స్టాక్‌ యార్డుకు తరలించాలని ఆదేశించారు. అయితే అక్కడా వాహనాలు పెట్టేందుకు సరిపడా చోటు లేకపోవడంతో ఆ ప్రయత్నం విరమించుకున్నారు. ప్రస్తుతం తుప్పట్టిపోతున్న వాహనాలు బయటకు కనిపించకుండా పోలీసులు పరదాలు కట్టారు.

**ఇదీ లెక్క(సుమారుగా..)**

| | |
|---|---|
| బైకులు | 500 |
| కార్లు | 12 |
| ఆటోలు | 20 |
| ట్రాక్టర్లు | 03 |
| లారీలు | 05 |


ఎక్కడ ఖాళీ ఉంటే అక్కడే నిలిపేస్తూ....

## నేడు కంప్యూటర్‌ ల్యాబ్‌ ప్రారంభం



**ఏమేమి ఉన్నాయంటే..!**

డెల్‌ ఐ5, 12వ జనరేషన్‌ కంప్యూటర్లు: 25
కంప్యూటర్‌ టేబుల్స్‌: 25
10 కేవీఏ ఆన్‌లైన్‌ యూపీఎస్‌: 1
ఎయిర్‌ కండిషన్స్‌: 5
వాల్‌ మౌంటెడ్‌ ఫ్యాన్లు: 5

గాజువాక: గాజువాక ప్రభుత్వ స్టీల్‌సిటీ ఐటీఐలో కోరమాండల్‌ సంస్థ సీఎస్‌ఆర్‌లో భాగంగా ఆధునిక కంప్యూటర్‌ ల్యాబ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. సుమారు రూ.34 లక్షలతో పాత భవనాన్ని ఆధునీకరించి, అవసరమైన కంప్యూటర్లు, ఏసీ యూనిట్లు ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం 9.30 గంటలకు జిల్లా కలెక్టర్‌ హరేందిర ప్రసాద్‌, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా ల్యాబ్‌ను ప్రారంభించనున్నట్లు స్టీల్‌సిటీ ఐటీఐ ప్రిన్సిపల్‌ కేఎస్‌ శ్రీనివాసరావు బుధవారం తెలిపారు.

## ఎట్టకేలకు సమస్య పరిష్కారం

ఉక్కునగరం(స్టీల్‌సెక్టారు-3): విశాఖ ఉక్కు కర్మాగారం ఆర్‌ఏసీ విభాగంలో పని చేస్తున్న ఒప్పంద కార్మికుల 'పీఎఫ్‌ సమస్య' ఎట్టకేలకు పరిష్కారమైందని ఏఐటీయూసీ అనుబంధ రాష్ట్ర కాంట్రాక్ట్‌ కార్మికుల సంఘ ప్రతినిధి డి.వెంకటరావు తెలిపారు. ఆ వివరాలు... ఉక్కు ఆర్‌ఏసీ విభాగంలో గతంలో గుత్తేదారుగా పని చేసిన హాట్లైన్‌ చెందిన వ్యక్తి, మరో గుత్తేదారుకు పర్యవేక్షణ పని అప్పగించి కాంట్రాక్టు పొందారు. దీంతో ఒప్పంద కార్మికుల పీఎఫ్‌లోని సొమ్ము చెల్లించకపోవడంతో ఖాతాలు స్తంభించాయి. ఈ సమస్య పరిష్కారానికి ఏఐటీయూసీ జాతీయ వర్కింగ్‌ కమిటీ సభ్యులు, కార్మికుల సంఘ రాష్ట్ర నాయకులు ప్రధాన కార్యదర్శి డి.ఎ.విజయభాస్కర్‌ చొరవ చూపడంతో ఫలితం దక్కిందని వెంకటరావు తెలిపారు.

## పోటీ పడి.. విజేతలుగా నిలిచి..


పరుగులో..


యోగాసనాల్లో..


ఎత్తుకు పైఎత్తు వేస్తూ..

గోపాలపట్నం జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్‌) ఆధ్వర్యంలో బుధవారం బాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్‌, బ్యాడ్మింటన్‌, యోగా, అథ్లెటిక్స్‌, చెస్‌, త్రోబాల్‌ పోటీలు నిర్వహించారు. 12 పాఠశాలలకు చెందిన బాలికలు ఆయా విభాగాల్లో పోటీ పడి విజేతలుగా నిలిచారు. ప్రతిభ చూపిన వారిని నియోజకవర్గం స్థాయి పోటీలకు ఎంపిక చేశామని పీడీ సత్యకళ పేర్కొన్నారు. –న్యూస్‌టుడే, గోపాలపట్నం

## అభివృద్ధి పనులకు శ్రీకారం..

“గత వైకాపా హయాంలో అప్పుల పాలు చేసిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గాడిలో పెట్టి, అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా... వంద రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాం.”
– ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు


79వ వార్డులో శంకుస్థాపన చేసిన పల్లా, తదితరులు

“దశల వారీగా వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్నాం. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రజాభివృద్ధి పనుల్లో గుత్తేదారులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి.”
– రమణ, కార్పొరేటర్‌

అగనంపూడి, ఎన్‌ఏడీకూడలి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 79వ వార్డు శనివాడ వేపచెట్టు కూడలి, 85వ వార్డు పినమడక కూడలిలో బుధవారం 'ఇది మంచి ప్రభుత్వం' పేరిట కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. 79వ వార్డు పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గాజువాక జోనల్‌ కమిషనర్‌ శేషాద్రి, ఏపీడీ రాము, కార్పొరేటర్లు రౌతు శ్రీనివాస్‌, ఇల్లపు వరలక్ష్మి, కూటమి నాయకులు దేసర్ల, రామునాయుడు, విజయ్‌, సోమశేఖర్‌, త్రినాథ్‌ పాల్గొన్నారు. ● జీవీఎంసీ 90వ వార్డులో రూ.18.57లక్షలతో చేపట్టే రోడ్డు నిర్మాణానికి బుధవారం కార్పొరేటర్‌ బొమ్మిడి రమణ శంకుస్థాపన చేశారు. ప్రజా పనుల విభాగం ఈఈ రత్నాకర్‌రెడ్డి, ఏఈ వెంకటలక్ష్మి, కూటమి నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.


90వ వార్డులో శిలాఫలకాన్ని ఆవిష్కరించిన కార్పొరేటర్‌ రమణ

## మందుబాబులకు జైలుశిక్ష



గాజువాక, న్యూస్‌టుడే : మద్యం తాగి గాజువాకలో వాహనాలు నడిపిన 18 మందికి 3వ స్పెషల్‌ జ్యుడీషియల్‌ మెజిస్ట్రేట్‌ కోర్టు బుధవారం శిక్షలు విధించింది. ట్రాఫిక్‌ సీఐ కోటేశ్వరరావు వివరాల మేరకు... రెండు రోజుల క్రితం గాజువాకలో ట్రాఫిక్‌ డ్రైవ్‌ నిర్వహించారు. 18 మంది మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వారిని కోర్టులో హాజరుపరచగా... శిక్ష పడింది.

## మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088
పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, సింధియా, గోపాలపట్నం

**సమస్య :** 60వ వార్డు జవహర్‌నగర్‌ ప్రధాన రహదారిలోని కాలువ పక్కన నిలువు దిమ్మెలను వదిలేయడంతో వాహన చోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
-వి.నరేష్‌, ములగాడకాలనీ.

**సమాధానం:** ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం.
- సతీశ్‌, సామాజిక విభాగం అధికారి

?: గోపాలపట్నం శ్మశానవాటిక నుంచి నేతాజీవీధికి వెళ్లే మార్గంలో కల్వర్టు శిథిలమయ్యాయి. -వి.తమ్మ,నేతాజీవీధి
✓: పరిశీలించి.. మరమ్మతులు చేయిస్తాం. -వెంకటలక్ష్మి, ప్రజా పనుల విభాగం, ఏఈ

?: జీవీఎంసీ 89వ వార్డు ఎల్లపువానిపాలెంలో 25/7 స్తంభంపై దీపం వెలగడం లేదు. -సావిత్రి, ఎల్లపువానిపాలెం
✓: సిబ్బందిని పంపి సరి చేయిస్తాం. -గోవిందరావు, వీధి దీపాల నిర్వాహకుడు

## స్వాగతం


మంత్రి లోకేశ్‌ను సత్కరించిన తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా, తదితరులు

విశాఖ పర్యటనలో భాగంగా తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్‌ బుధవారం ఉదయం 8.30 గంటలకు విమానాశ్రయానికి చేరుకున్నారు. విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో వచ్చిన ఆయనకు రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, పశ్చిమ ఎమ్మెల్యే పి. గణబాబు తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం లోకేశ్‌ ప్రత్యేక వాహనశ్రేణిలో నగరంలోకి వెళ్లారు. -న్యూస్‌టుడే, ఎన్‌ఏడీకూడలి (కాకానినగర్‌)

## శ్రమదానం


చీపుర్లతో శుభ్రం చేస్తున్న ఎమ్మెల్యే గణబాబు, ఉపమేయర్‌ శ్రీధర్‌, ఇతరులు

'సుందర విశాఖ'కు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని ఎమ్మెల్యే గణబాబు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే స్వచ్ఛసర్వేక్షణ్‌ పోటీల్లో నగరాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు అందరూ కృషి చేయాలన్నారు. బుధవారం ఆయన ఉపమేయర్‌ జియ్యాని శ్రీధర్‌, జీవీఎంసీ అధికారులు, స్థానికులతో కలిసి 52వ వార్డు మర్రిపాలెం వుడాలేఅవుట్‌లో ఉద్యానవనాలను, రోడ్లను శుభ్రం చేశారు. కాలనీ అధ్యక్షుడు వాసుదేవరావు, కార్యదర్శి సురేష్‌, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, కరాస

## సాయహస్తం


స్టవ్‌ అందిస్తున్న కొండయ్య

జీవీఎంసీ 85వ వార్డు పరిధి గొన్నవానిపాలెం ఏబీఎస్‌ పాఠశాల వ్యవస్థాపకుడు పి.మాలకొండయ్య విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. బాధితులకు గ్యాస్‌ స్టవ్‌లు, కుక్కర్లు పంపిణీ చేశారు. కొంత మొత్తాన్ని చెక్కు రూపంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అందజేసినట్టు బుధవారం తెలిపారు. ఆయన వెంటన మాజీ కార్పొరేటర్‌ కె.మల్లికార్జున తదితరులు ఉన్నారు. –న్యూస్‌టుడే, అగనంపూడి

## సత్కారం


అర్చకులను సత్కరించిన దృశ్యం

అగనంపూడి, న్యూస్‌టుడే : హిందూ సంప్రదాయ సనాతన ధర్మాన్ని కాపాడడంలో అర్చకులు పోషిస్తున్న పాత్ర అభినందనీయమని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం అగనంపూడి దివ్య జ్యోతి భవనంలో ప్రజాపిత బ్రహ్మకుమారీ సంస్థ ఆధ్వర్యంలో జీవీఎంసీ 79, 85 వార్డుల పరిధిలోని ఆలయాల్లో సేవలు అందిస్తున్న అర్చకులను సత్కరించారు. రాష్ట్ర అర్చక సమాఖ్య ఉపాధ్యక్షుడు ఆర్‌.సింగరాచార్యులు, బ్రహ్మకుమారీ సంస్థ ప్రతినిధులు మంజునాథ్‌ భాయిజీ, సోమేశ్వరి, రామకోటి తదితరులు పాల్గొన్నారు.

## ● వక్ఫ్‌ బోర్డు అధికారుల విచారణ

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక దర్గాలో జరుగుతున్న పరిణామాలపై వక్ఫ్‌బోర్డు ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. దర్గాలో అక్రమాలు జరుగుతున్నాయని స్థానికులు అందజేసిన... బుధవారం బోర్డు అధికారులు ఇక్కడ విచారణ జరిపారు. 2017లో వక్ఫ్‌ బోర్డు ఆధీనంలోకి తీసుకున్న దర్గాకు నేటికీ కమిటీ వేయలేదని ఓ.నా.వక్ఫ్‌ కార్యదర్శి బహదూర్‌ బాషా వాదన వినిపించారు.

## ● రాజా మృతి తీరనిలోటు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : గాజువాక మున్సిపల్‌ మాజీ ఛైర్మన్‌ వీవీఎన్‌ఎం.రాజా మృతి తీరనిలోటని మాజీ ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, తిప్పల గురుమూర్తిరెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం బీసీరోడ్డు కల్యాణ మండపంలో వైకాపా ఎస్సీసెల్‌ ఆధ్వర్యంలో రాజా సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. వైకాపా నాయకులు దేవన్‌రెడ్డి, పల్లా చినతల్లి, మహేశ్వరరెడ్డి, పరదేశి, పిట్టా రెడ్డి పాల్గొన్నారు.

## కౌన్సిల్‌లో 'కార్పొరేటర్ల' గళం

మల్కాపురం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు, వార్డుల అభివృద్ధికి కనీస చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్లు కోరారు. బుధవారం జరిగిన కౌన్సిల్‌ సమావేశంలో.. 63వ వార్డులో నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్‌ చిన్నా, 40వ వార్డులో పెండింగ్‌ పనుల్ని పూర్తి చేయాలని, కార్పొరేటర్‌జి.నాగేశ్వరరావు, 62వ వార్డులో వీధి దీపాలు వెలిగేలా చూడాలని కార్పొరేటర్‌ బి.లక్ష్మణరావు కోరారు.

## 'వంద రోజుల పాలన'పై ప్రచారం


నెల్లిముక్కులో..

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం వంద రోజుల పాలనపై బుధవారం 75వ వార్డు దుర్గవానిపాలెం, సీతానగరం, 65వ వార్డు బీసీరోడ్డులో ప్రచారం నిర్వహించారు. 'ఇది మంచి ప్రభుత్వం' పేరిట ముద్రించిన కరపత్రాలు ఇంటింటా పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో కార్పొరేటర్‌ బొడ్డు నర్సింహపాత్రుడు నాయకులు పులి వెంకటరమణారెడ్డి, పెంటయ్య, అప్పారావు, అప్పలరాజు, పెరుమాళ్లు తదితరులు పాల్గొన్నారు.


గాజువాక బీసీరోడ్డులో...

## పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం

గోపాలపట్నం(కొత్తపాలెం), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని 89వ వార్డు కార్పొరేటర్‌ దాడి వెంకటరమేశ్‌ అన్నారు. బుధవారం ఎల్లపువానిపాలెం జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం మొక్కలు నాటించి, ర్యాలీ నిర్వహించారు.

గాజువాక, న్యూస్‌టుడే : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గాజువాక హైస్కూల్‌రోడ్డు జోగవానిపాలెం శ్మశానవాటికలో బుధవారం శ్రమదానం చేశారు. జీవీఎంసీ సిబ్బంది సహాయ, సహకారాలు అందించారు. వేదిక ప్రతినిధులు డాక్టర్‌ రమేష్‌బాబు, లక్ష్మణస్వామి, కిరీటం, సంతోషం పాల్గొన్నారు.

## 'నిజ నిర్ధారణ కమిటీ వేయాలి'

ఉక్కునగరం(స్టీల్‌సెక్టారు-3), న్యూస్‌టుడే : ఉక్కు కర్మాగారం 'ఎస్‌ఎంఎస్‌-1 ఎల్‌పీ బే'లో మంగళవారం జరిగిన ప్రమాద ఘటనపై నిజనిర్ధారణ కమిటీ వేయాలని ఇంటక్‌ నాయకులు మంత్రి రాజశేఖర్‌, పి.వి.రమణమూర్తి, సిటూ ఎస్‌ఎంఎస్‌ కమిటీ ప్రతినిధులు డిమాండ్‌ చేశారు. బుధవారం వారు మాట్లాడుతూ... లిక్విడ్‌ స్టీల్‌లో కలిపే మిశ్రమ పదార్థాలు నాసిరకంగా ఉండడంతోనే ప్రమాదం జరిగిందని ఆరోపించారు. ఇదే అంశంపై సంబంధిత విభాగం హెచ్‌ఓడీ బాలకుమార్‌తో వాదనకు దిగారు. దీంతో బాలకుమార్‌ స్పందించి... సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పడంతో కార్మిక నాయకులు శాంతించారు.

## ● పవిత్రోత్సవాలు ప్రారంభం

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి పరిధి శాంతినగర్‌కాలనీ శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం పవిత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. తెల్లవారు జాము నుంచే స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## ● ఇంటర్వ్యూలకు 44 మంది హాజరు

ఉక్కునగరం(స్టీల్‌సెక్టారు-3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారం అధికారులను డిప్యుటేషన్‌పై ఎన్‌ఎండీసీ అనుబంధ నగర్‌నార్‌ ఉక్కు కర్మాగారానికి పంపేందుకు మూడు రోజులుగా నిర్వహించిన ఇంటర్వ్యూలకు కేవలం 44 మందే హాజరయ్యారు. ఈ ప్రక్రియకు సంబంధించి జారీ చేసిన ఉత్తర్వుల్లో అనేక అంశాలపై పూర్తిస్థాయి స్పష్టత లేకపోవడంతో ఎక్కువ మంది ఆసక్తి చూపలేదు.

## ● బాధితుడికి పరామర్శ

ఉక్కునగరం (స్టీల్‌సెక్టారు-3), న్యూస్‌టుడే: ఉక్కు ఎస్‌ఎంఎస్‌-1లో మంగళవారం జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నగరంలోని ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉక్కు అధికారి సీహెచ్‌.మల్లేశ్వరరావు ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగానే ఉందని సహచర ఉద్యోగులు తెలిపారు. బాధితుడికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ముంబయి తరలించాలని వారు డిమాండ్‌ చేశారు. మల్లేశ్వరరావును జనసేన నాయకుడు పల్లా కార్తీక్‌ బుధవారం పరామర్శించారు.

## వేతనాలు చెల్లించాలని డిమాండ్‌

ఉక్కునగరం(స్టీల్‌సెక్టారు-3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారంలో 'రా మెటీరియల్‌ హ్యాండ్లింగ్‌ ప్లాంట్‌ (ఆర్‌ఎంహెచ్‌పీ)' విభాగంలో పని చేస్తున్న ఒప్పంద కార్మికులకు ఆగస్టు నెల వేతనం చెల్లించాలని డిమాండ్‌ చేశారు. బుధవారం సిటూ ఆధ్వర్యంలో విభాగం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కార్మిక నాయకులు మాట్లాడుతూ... విభాగంలోని గుత్తేదారుల వద్ద సుమారు 500 మంది పని చేస్తున్నారని, వారికి సకాలంలో జీతాలు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే యాజమాన్యం స్పందించి.. వేతనాలు చెల్లించేలా చూడాలన్నారు. కార్మిక నాయకులు జి.శ్రీనివాస్‌, సోము నాయుడు తదితరులు పాల్గొన్నారు.


ధర్నాలో పాల్గొన్న ఒప్పంద కార్మికులు

## సమస్యలు పరిష్కరించాలని..



నిరసనలో పాల్గొన్న పారిశుద్ధ్య కార్మికులు

అక్కిరెడ్డిపాలెం(షీలానగర్‌), న్యూస్‌టుడే: జీవీఎంసీ 68, 69వ వార్డుల పారిశుద్ధ్య కార్మికులు బుధవారం నిరసన గళం వినిపించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని నినదించారు. జీవీఎంసీ ఒప్పంద కార్మిక సంఘం నాయకుడు గొలగాని అప్పారావు మాట్లాడుతూ రెండు వార్డుల పరిధిలో సుమారు 40 మంది కార్మికులకు సకాలంలో వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి.. బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. ఈనెల 30న నగరంలో చేపట్టే మహాధర్నాలో కార్మికులంతా పాల్గొనాలని కోరారు. నాయకులు లక్ష్మణరావు, అప్పన్న, రామలక్ష్మి పాల్గొన్నారు.

## 'దీన్‌ దయాల్‌ జీవితం ఆదర్శనీయం'


గాజువాకలో...

గాజువాక, సింధియా, ఎన్‌ఏడీకూడలి, న్యూస్‌టుడే: దీన్‌ దయాల్‌ ఉపాధ్యాయ జీవితం నేటి తరాలకు ఆదర్శనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. బుధవారం ఆయన జయంతి సందర్భంగా గాజువాక, విశాఖ పశ్చిమం పరిధిలో కార్యక్రమాలు నిర్వహించి, నివాళులు అర్పించారు.

● గాజువాక భాజపా కార్యాలయంలో పార్టీ కరణంరెడ్డి నర్సింగరావు, శంకరరావు, రామస్వామి, మనోహర్‌, రామునాయుడు పాల్గొన్నారు.

● హిమాచల్‌నగర్‌లో భాజపా నాయకులు కొవ్వులూరి గురుమూర్తి, పి.శ్రీనివాస్‌, జి.సతీష్‌, ములగాడ కాలనీలో భాజపా సభ్యులు ఎల్‌.రామకృష్ణ, కె.విజయబాబు ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. ● బుచ్చిరాజుపాలెంలోని పశ్చిమ భాజపా కార్యాలయంలో పార్టీ పశ్చిమ కన్వీనర్‌ దాడి పురుషోత్తమరమేశ్‌, సీహెచ్‌.మంజుల, అప్పలరాజు, చంద్రశేఖర్‌రాజు, జి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


హిమాచల్‌నగర్‌లో...


బుచ్చిరాజుపాలెంలో..


**PUBLIC NOTICE**

It is to inform one and all that my clients viz., Smt. T. Sudha Rani, Sri T. Kalyan Kumar, Sri T. Pavan Kumar and Ms.T. Sushmita Wife and children of Prof. T. Ramakrishna Reddy (late) R/o. D.No. 8-1-63/20/1, Plot No.18, Nouka Nagar, Near Peda Waltair, Visakhapatnam-17; Dr. Chilukuri Jayasri, W/o. Dr. Venkata Rao and D/o. Professor Sri Ch.V. Raghavayya, R/o D.No.9-29-1, Balaji Nagar, Siripuram, Visakhapatnam-03 and Smt. Chilukuri Satyavani, W/o. Sri Chilukuri Nageswara Rao, Reptd by her GPA Holder Prof. C.V. Raghavaiah filed Civil Suits in the Hon'ble Court of the Principal Senior Civil Judge, Gajuwaka, Visakhapatnam against one Tippala Srinivasa Reddy @ Nitish, S/o. Late Chinna Appa Rao @ Chinna Appa Rao Reddy for declaration of their ownership over the properties more clearly mentioned in the schedule which were purchased through registered Sale Deeds, for recovery of possession and permanent injunction from meddling with the schedule mentioned properties. My clients have reliably learnt that Sri T. Srinivasa Reddy personally or engaging contractor/developer is meddling with the schedule mentioned properties among other properties by desecrating the lay-out approved by the Panchayat and is offering to sell the following plots of our clients.

**Plot Nos. 192 & 193 measuring an extent of 800 Sq. yards or 668.800 Sq. Mts and bounded by:** **East:** Plot No.191, **West:** Plot No.194, **South:** 30'-0" Road, **North:** 188 & 189 Plots.

**Plot No. 187 measuring an extent of 400 Sq. yards or 334.40 Sq. Mts bounded by: East:** Plot No. 188, **West:** Plot No. 186, **South:** Plot No. 194, **North:** 30'-0" Road.

**Plot No. 188 measuring an extent of 400 Sq. yards or 334.40 Sq. Mts bounded by: East:** Plot No.189, **West:** Plot No.187, **South:** Plot No. 193, **North:** 30'-0" Road.

Located in Survey No.210 of Pedagantyada Village in Peda Gantyada Mandal Visakhapatnam Dist.(Now within the limits of G.V.M.C). Therefore the Public are hereby cautioned not to purchase the plots viz., 192, 193 & 187 and 188 covered by the above referred Schedules or the land covered by Survey No.210 of Peda Gantyada and if anybody, despite this notice and ignoring the notice purchases they would be doing so at their own risk and peril and further they would be liable for the action that would be taken by my clients both in Civil & Criminal Courts.

**S. NARAYANA & I.V. MADHUSUDHANA RAO**, Advocates
Visakhapatnam-530 003, **Cell: 98480 79684, 9505984590**


(c) eenadu